www.ninadam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం 1 - 5 - 2025 | సంపుటి : 21 | సంచిక : 224 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## అందాల పోటీలను వ్యతిరేకించాలి



స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దన్న సీపీఐ కార్యదర్శి నారాయణ


2వ పేజీలో..

TV3 CHANNEL

చున్నీ మెడకు చుట్టుకుని యువతి దుర్మరణం 2లో.

## జాతీయ భద్రతా సలహా బోర్డు ఏర్పాటు

### చైర్మన్‌గా అలోక్ జోషి నియామకం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 :** కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతా సలహా బోర్డును ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బోర్డు దేశ భద్రతా వ్యవహారాలపై సలహాలు, సిఫార్సులు అందించే ఉన్నత స్థాయి సంస్థగా పనిచేయనుంది. ఈ బోర్డుకు మాజీ రా చీఫ్ అలోక్ జోషిని ఛైర్మన్‌గా నియమించారు. జాతీయ భద్రతా విషయాల్లో అనుభవం ఉన్న అలోక్ జోషి నాయకత్వంలో ఈ బోర్డు దేశ భద్రతా వ్యూహాలను మరింత బలోపేతం చేయనుంది. ఈ బోర్డులో

➤ మిగతా 2వ పేజీలో..

## మోహన్‌బాబుకు సుప్రీం షాక్

### ఉల్లంఘన కేసులో స్టేకు నిరాకరణ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 :** సినీనటుడు మంచు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో షాక్ తగిలింది.. 2019 ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కేసులో స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. అయితే, ఈ కేసు విచారణకు హాజరుకాకుండా స్టే ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో

➤ మిగతా 2వ పేజీలో..



## సింహాద్రి అప్పన్న సన్నిధిలో
# అపశ్రుతి

- భారీ వర్షంతో తడిసిన గోడ.. కూలడంతో ప్రమాదం
- నిజరూప దర్శనం కోసం వచ్చిన భక్తుల మృత్యువాత
- ఏడుగురు మృతి.. 10 మందికి తీవ్ర గాయాలు
- మృతుల్లో ముగ్గురు మహిళలు.. శిథిలాల కింద మరికొందరు
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది
- సహాయక చర్యలను పర్యవేక్షించిన మంత్రులు
- మృతదేహాలు విశాఖ కేజీహెచ్‌కు తరలింపు

**విశాఖపట్నం (నినాదం) :** సింహాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. చందనోత్సవం వేళ అప్పన్న సన్నిధిలో అపశృతి చోటుచేసుకుంది. రూ.300 టికెట్ కౌంటర్ దగ్గర గాలి, వానకు గోడ కూలిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు భక్తులు మృతి చెందారు. మరో 10 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. శిథిలాల కింద మరికొందరు ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. సంఘటన ప్రదేశానికి చేరుకున్న సహాయకసిబ్బంది ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సహాయక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న హోంమంత్రి అనిత, జిల్లా కలెక్టర్ పరిస్థితిని సమీక్షించారు. వెంటనే మృతదేహాలను కేజీహెచ్ ఆస్పత్రికి తరలిస్తున్నారు. సింహాచలం చందనోత్సవం వేళ భారీ వర్షం కురియడంతో గోడ కూలింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందారు. ప్రసాదం స్కీం కింద అక్కడ గోడ

➤ మిగతా 2వ పేజీలో..

## సింహాచలం ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి




- ఘటనపై మంత్రులు, అధికారులతో టెలికాన్ఫరెన్స్
- సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశం
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ప్రకటన
- ప్రమాదంపై విచారణకు ముగ్గురు సభ్యులతో కమిటీ
- 78 గంటల్లో నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశం

**అమరావతి, ఏప్రిల్ 30 :** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలచివేసిందన్నారు. భారీ వర్షాలతో గోడ కూలడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అక్కడి పరిస్థితిపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో మాట్లాడినట్లు చెప్పారు. గాయపడిన వారికి చికిత్స అందించాలని ఆదేశించామన్నారు. సహాయకచర్యలపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి కేజీహెచ్‌కు వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు పోలీసులు భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. మరోవైపు సింహాచలం ఘటన పై మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు, గాయపడిన వారికి రూ.3లక్షల చొప్పున పరిహారం అందజేయాలని సీఎం ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో మంత్రులు అనిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవస్థాన అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రమాదం జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయంపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో

➤ మిగతా 2వ పేజీలో..

## ... ప్రధాని మోడీ రూ.2లక్షల పరిహారం



సింహాచలం ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి 2లో

ఘటన విచారకరమన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, తెలంగాణ సీఎం రేవంత్

మృతులు కుటుంబాలకు సానుభూతి

## అప్పన్న ఆలయ ఘటనపై.. డిప్యూటీ సీఎం విచారం





ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్న మంత్రి నారా లోకేశ్

దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బీజేపీ రాష్ట్రాధ్యక్షురాలు పురందేశ్వరి 2లో

## తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు!

- విభజన చట్టం ప్రకారం పెంచాలన్న పిటిషనర్
- విచారణ చేసి తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 :** తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అసెంబ్లీ నియోజక వర్గాల సంఖ్య పెంపు విషయంలో సుప్రీంకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ విషయంపై దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టి, తీర్పును రిజర్వు చేసింది. ఈ కేసు రాజకీయ, రాజ్యాంగ దృష్ట్యా రెండు రాష్ట్రాలకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్, 2014లోని సెక్షన్ 26 ప్రకా రం, ఏపీ, తెలంగాణలో అసెంబ్లీ సీట్ల సంఖ్యను

➤ మిగతా 2వ పేజీలో..




## ఎల్‌వోసీ వద్ద పాక్ కవ్వింపులు

### దీటుగా జవాబు ఇస్తున్న భారత సైన్యం

**శ్రీనగర్, ఏప్రిల్ 30 :** జమ్మూకశ్మీర్‌లో పాకిస్తాన్ కవ్వింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎల్‌వోసీ వెంబడి పాక్ సైన్యం కాల్పులకు తెగబడుతున్నది. దీంతో అప్రమత్తమైన భారత సైన్యం పాక్‌కు ధీటుగా బదులిస్తున్నారు. ఈ నెల మంగళ-బుధ వారాల్లో నౌషేరా, సుందర్‌బానీ, అఖ్నూర్ సెక్టార్లలో నియంత్రణ రేఖ వెంబడి పాకిస్తాన్ ఆర్మీ రెచ్చగొట్టేలా కాల్పులు జరిపాయి. భారత ఆర్మీ సైనికులు వేగంగా స్పందించి ధీటుగా బదులిచ్చిందని సైన్యం పేర్కొంది. భారత్ - పాకిస్తాన్ మధ్య జమ్మూకశ్మీర్ ప్రాంతంలోని సరిహద్దును వేరు చేసే సైనిక నియంత్రణ రేఖ లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద పాక్ వరుసగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడం ఇది ఆరోసారి. ఈ నెల ఏప్రిల్ 22న పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు 26మంది పర్యాటకులపై కాల్పులు జరిపి అత్యంత కిరాతకంగా చంపారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఎల్‌వోసీ వెంబడి పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే

➤ మిగతా 2వ పేజీలో..

# దేశం గర్వించేలా అమరావతి నిర్మాణం

- అత్యుత్తమ రాజధానిగా నిలిచేలా అమరావతి
- మోడీ కార్యక్రమానికి భారీగా తరలిరావాలి
- పార్టీ శ్రేణులతో టెలి కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

**అమరావతి, ఏప్రిల్ 30 :** రాష్ట్ర ప్రజలు గర్వంగా చెప్పుకొనేలా, దేశం గర్వించేలా రాజధాని అమరావతిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా అమరావతి నిర్మాణం కానుందని అన్నారు. ప్రధాని మోడీ సమక్షంలో 2న జరిగే అమరావతి పనుల పునఃప్రారంభానికి పెద్ద సంఖ్యలో తరలిరావాని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బూత్‌స్థాయి నేతలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలతో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మే 2న అమరావతి పనుల పునః ప్రారంభానికి ప్రధాని మోదీ వస్తున్నారు. రూ.49,040 కోట్ల పనులకు ఆయన శంకుస్థాపనలు చేస్తారు. వీటితో పాటు వర్చువల్ విధానం ద్వారా రాష్ట్రంలో డీఆర్‌డీవో, డీపీఐపీ, నాయ్, రైల్వే ప్రాజెక్టులకు మరో రూ.57,962 కోట్ల మేర శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుగుతాయి. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల ప్రజలు, యువత ఆకాంక్షలు నెరవేర్చేలా రాజధాని నిర్మాణం ఉంటుందని అన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధే

➤ మిగతా 2వ పేజీలో..



## అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన

- మే 2న మోడీ పర్యటకు భారీగా ఏర్పాట్లు
- మరోమారు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నారాయణ

**అమరావతి, ఏప్రిల్ 30 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2న అమరావతి పునర్నిర్మాణ పనులకు పీఎం శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు భారీగా ఏర్పట్లు చేశారు. రోడ్ షోతో పాటు- బహిరంగ సభలో మోదీ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా సచివాలయం వెనుక ఏర్పాటు చేసిన ప్రధాని బహిరంగ సభ వేదిక వద్ద ఏర్పాట్లను బుధవారం పురపాలక శాఖ మంత్రి నారాయణ, అధికారులు పరిశీలించారు. అనంతరం మంత్రి

➤ మిగతా 2వ పేజీలో..

# జనాభా లెక్కలతోనే కులగణన

- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం
- సరిహద్దు ఉద్రిక్తతతో పాటు పలు అంశాలపై చర్చ
- వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్
- పలు రాష్ట్రాల్లో సర్వే అస్పష్టతగా ఉందని వ్యాఖ్య



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 :** దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించింది. జనాభా లెక్కల్లోనే కులగణను చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించిందని, ఆయా రాష్ట్రాల్లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్వీనీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీనిసూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. బుధవారం జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించాయన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. ఇందులో పారదర్శకత లేదన్నారు. కేవలం రాజకీయకారణాలతో చేసినందున స్పష్టత లేదన్నారు. అందుకే తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల పక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. దేశ రక్షణకు సంబంధించి ముఖ్యంగా దృష్టిపెట్టిన కేంద్ర మంత్రివర్గం ఈ అంశంతో పాటు, దేశ వ్యాప్తంగా, వివిధ రాష్ట్రాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి కూడా నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేస్తామని కేంద్రం పేర్కొంది. పారదర్శకంగా కులగణన జరగాలని కేంద్రం భావిస్తోంది. ఇందు కోసం సర్వేలపై ఆధారపడకుండా జనాభాలెక్కలలోనే ఈ విషయం నిరారణ చేసుకుంటే సామాజిక సమతుల్యతకు ఆస్కారం లభిస్తుందని కేంద్రం నిర్ణయానికి వచ్చింది. వివిధ రాష్ట్రాల్లోని కాంగ్రెస్ సర్కార్లు తీసుకొచ్చే సర్వేలు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయని, దీని వల్ల సమాజ శ్రేయస్సు దెబ్బతినే అవకాశం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. అందుకే తదుపరి జనాభా లెక్కల్లో కుల సర్వేను కూడా చేర్చాలని కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడిన విషయం తెలిసింది. భారత్-పాకిస్తాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. గత రెండు రోజులుగా ఢిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులతో సమావేశం జరిగింది. ఇదే క్రమంలో బుధవారం భద్రతపై కేబినెట్ కమిటీ, అనంతరం రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ జరిగింది.



## తెలంగాణ సీఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

### అభినందనలు తెలిపిన మాజీ సీఎస్ శాంతికుమారి

**హైదరాబాద్, ఏప్రిల్ 30 :** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి పదవీవిరమణ చేయడంతో.. రామకృష్ణారావును ప్రభుత్వం నూతన సిఎస్‌గా నియమించింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఆయన తన సర్వీసులో నల్లగొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్‌గా,

➤ మిగతా 2వ పేజీలో..

## వైభవంగా దేవినేని కుమారుడి వివాహం

### వధూవరులను ఆశీర్వదించిన సీఎం రేవంత్

**విజయవాడ, ఏప్రిల్ 30 :** తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి వివాహ వేడుక ఘనంగా జరిగింది. నగర శివారు కంకిపాడులో జరిగిన ఈ వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్‌తో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ముఖ్యనేతలు హాజరయ్యారు. నూతన వధూవరులు నిహార్, సాయి నర్మదలను వారు ఆశీర్వదించారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి విజయవాడ చేరుకున్న రేవంత్‌రెడ్డికి హెలిప్యాడ్ వద్ద ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్‌రెడ్డి స్వాగతం పలికారు. రేవంత్, మంత్రి నారా లోకేశ్ కలిసి వివాహ వేడుక వద్దకు వచ్చారు.



# సింహాద్రి అప్పన్న సన్నిధిలో అపశృతి



నిర్మించారు. అక్కడ అభివృద్ధి పనులు చేస్తున్నారు. అందులో భాగంగా గోడ కట్టారు. ఆ గోడ పక్కనుంచే రూ.300 టిక్కెట్ లైన్ ఉంది. బుధవారం తెల్లవారుజాము 2:30 గంటల సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో గోడ కూలింది. ఆ ప్రక్క నుంచి క్యూ లైన్ నుంచి వెళుతున్న భక్తులపై గోడ పడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఏడుగురు మృతి చెందినట్లు సమాచారం. క్షతగాత్రులను తరలించేందుకు 17 అంబులెన్సులు ఏర్పాటు చేశారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వరాహ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనమిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఇప్పటికే భారీ ఎత్తున సింహగిరికి పోటెత్తారు. వేకువజామున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం స్వామివారి దేహంపై ఉన్న చందనాన్ని వెండి బొరిగెలతో అత్యంత సున్నితంగా వేరుచేశారు. నిజరూపంలోకి వచ్చిన స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించారు. వైదిక కార్యక్రమాల అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులకు నిజరూప దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి తొలి చందనాన్ని సమర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరఫున రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, తితిదే పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం 3 గంటల నుంచి 6 గంటల వరకు ప్రొటోకాల్, అంతరాలయ దర్శనాలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో ఏడుగురు మృతి చెందారు. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సింహాచలంలో భారీ వర్షం కురిసింది. దీంతో సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కూలింది. వెంటనే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హోంమంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారు. మృతదేహాలను విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరిలో సాఫ్ట్‌వేర్ దంపతులు పిల్లా ఉమామహేశ్వరరావు, శైలజ, ఆమె తల్లి వెంకటరత్నం, మేనత్త గుజ్జరి మహాలక్ష్మి ఉన్నట్లు నిర్ధరించారు. వీరంతా విశాఖపట్నం నగరానికి చెందిన వారు. మృతుల వివరాలు ఇలాఉన్నాయి. పత్తి దుర్గాస్వామి నాయుడు (32), మాచవరం, తూర్పుగోదావరి జిల్లా, ఎడ్ల వెంకటరావు (48) అడవివరం, విశాఖపట్నం, కుమ్మపట్ల మణికంఠ (28), మాచవరం, తూర్పు గోదావరి జిల్లా, గుజ్జరి మహాలక్ష్మి (65), హెచ్ బీ కాలనీ, వెంకోజీ పాలెం, విశాఖపట్నం, పైలా వెంకటరత్నం (45), ఉమానగర్, వెంకోజీ పాలెం, విశాఖపట్నం, పిల్లా ఉమామహేశ్ (30), చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం, పిల్లా శైలజ (26) చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం.

## సింహాచలం ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి



విచారణకు ఆయన ఆదేశించారు. మరోవైపు గోడ కూలిన ప్రదేశంలో శిథిలాలను వెంటనే తొలగించి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. సింహాచలం ఘటనపై ఉండవల్లిలోని నివాసంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి డీజీపీ, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఘటన జరిగిన తీరు, బాధితులకు అందుతున్న సాయంపై అధికారులు సీఎంకు వివరించారు. దీనిపై విచారణకు ముగ్గురు ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఈగల్ చీఫ్ ఆకె రవికృష్ణ, ఇరిగేషన్ శాఖ ఇంజినీరింగ్ ఇన్‌చీఫ్ వెంకటేశ్వరరావును సభ్యులుగా చేర్చారు. 72 గంటల్లో ప్రాథమిక నివేదిక అందజేయాలని కమిటీని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## తెలుగు రాష్ట్రాల్లో

# అసెంబ్లీ సీట్ల పెంపు!

పెంచాలని చట్టం సూచిస్తుంది. ఈ నిబంధన అమలు చేయాలని కోరుతూ డాక్టర్ కె.పురుషోత్తమ్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ చట్టం ప్రకారం, రెండు రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల, రాజకీయ ప్రాతినిధ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గాల సంఖ్యను సమీక్షించి పెంచాల్సి ఉంటుంది. అయితే, గత కొన్నేళ్లుగా ఈ నిబంధన అమలు కాకపోవడంతో ఈ పిటిషన్ దాఖలైంది. డాక్టర్ పురుషోత్తమ్ రెడ్డి తన పిటిషన్‌లో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం సెక్షన్ 26ను అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ నిబంధనను అమలు చేయాలని కేంద్రానికి, ఎన్నికల సంఘానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ విషయంపై గతంలో కూడా సుప్రీం కోర్టులో చర్చలు జరిగినప్పటికీ, తాజా విచారణ అంశం చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కె.సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విస్తృతంగా వాదనలు విన్నది. పిటిషనర్ తరఫున వాదిస్తూ, రెండు రాష్ట్రాల్లో జనాభా వృద్ధి, భౌగోళిక అవసరాల ఆధారంగా అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంచడం తప్పనిసరి అని ప్రస్తావించారు. ఏపీలో ప్రస్తుతం 175 అసెంబ్లీ సీట్లు, తెలంగాణలో 119సీట్లు ఉన్నాయి. ఈ సంఖ్యను పెంచితే, ప్రజాప్రతినిధుల సంఖ్య పెరిగి, రాజకీయ ప్రాతినిధ్యం మరింత సమర్థవంతంగా ఉంటుందని వాదించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున వాదనలు విన్న ఎన్నికల సంఘం తమ స్థానాన్ని సమర్థించుకుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 170 ప్రకారం, 2026 తర్వాత జనాభా లెక్కల ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని వారు వాదించారు. అంతకు ముందు సీట్ల పెంపు కోసం రాజ్యాంగ సవరణ అవసరమని, ఇది సంక్లిష్టమైన ప్రక్రియ అని పేర్కొన్నారు.

# దేశం గర్వించేలా అమరావతి నిర్మాణం



ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అమరావతి నిర్మాణం ద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చన్నారు.. రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టు. వచ్చే మూడేళ్లలో అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం అని చంద్రబాబు అన్నారు. గత పాలకులు మూడు రాజధానుల ముసుగులో అమరావతిని నిర్వీర్యం చేశారు. రాజధాని రైతుల పోరాటానికి ఫలితం లభించింది. ఆర్థిక కష్టాలు ఎన్ని ఉన్నా.. పది నెలల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమతుల్యం పాటిస్తూ ముందుకు సాగుతాం. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తాం. అభివృద్ధి అమరావతికే పరిమితం కాదు.. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి జరుగుతుంది. విశాఖలో టీసీఎస్ రాకతో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయి. భోగాపురం విమానాశ్రయాన్ని శరవేగంగా నిర్మిస్తున్నాం. శ్రీసిటీలో ఎల్జీ కంపెనీ రూ.5వేల కోట్లు- పెట్టుబడులు పెట్టనుంది. దేశంలో అత్యధిక పెట్టుబడులు మన రాష్ట్రానికే వస్తున్నాయని కూడా చంద్రబాబు నేతలకు తెలిపారు. సింహాచలంలో గోడకూలి ఏడుగురు భక్తులు చనిపోవడం పట్ల సీఎం చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనా స్థలానికి వెళ్దామనుకుంటే.. భక్తుల దర్శనాలకు అంతరాయం ఏర్పడు తుందనే అమరావతి నుంచి సమీక్షిస్తున్నట్లు చెప్పారు. ఉదయం నుంచి ఇతర కార్యక్రమాలన్నీ రద్దు చేసుకొని కేవలం ఈ ఘటనకు సంబంధించిన అంశాలను పర్యవేక్షిస్తున్నట్లు చంద్రబాబు నేతలతో అన్నారు. అలాగే, క్యాడర్‌ని నిర్లక్ష్యం చేయొద్దని పార్టీ నేతలకు సూచించారు. ప్రభుత్వానికి సంబంధించి ఏ కార్యక్రమం జరిగినా మూడు పార్టీల నేతలు తప్పనిసరిగా పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు. వచ్చే నెలలోనే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు ప్రారంభించనున్నట్లు- సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కష్టపడే కార్యకర్తలను గుర్తించేందుకు నామినే-టెడ్ పదవులు భర్తీ చేసుకున్నామన్నారు. మహానాడు కడపలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఏ ఎన్నిక జరిగినా ఎన్డీయే గెలవాలని నేతలకు సూచించారు. సాక్షి మీడియాలో వస్తోన్న కథనాలపై సీఎం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైకాపా నేతలు చేసేవన్నీ తప్పులేనని.. ఆ పార్టీ చేసినన్ని తప్పులు మరెవరూ చేయలేదని మండిపడ్డారు. ఆ పత్రికలో ప్రచారం చేసినవన్నీ అసత్యాలేనని అసహనం వ్యక్తం చేశారు.య ప్రధాని మోడీ పర్యటన విజయవంతం చేయడంలో పార్టీ క్యాడర్ కృషి చేయాలన్నారు.

## ... ప్రధాని మోడీ రూ.2లక్షల పరిహారం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 :** సింహాచలం అప్పన్న చందనోత్సవం సందర్భంగా గోడ కూలిన ఘటనపై రాష్ట్రపతి ద్రౌది ముర్ము,ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనుకోని ఘటనలో ఏడుగురు మృత్యువాత పడడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలుపుతూ వారికుంబాలకు సానుభూతి ప్రకటించారు.. ప్రాణనష్టం జరగడం చాలా బాధాకరమని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రధాని మోడీ రూ.2 లక్షల పరిహారం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి రూ. 50,000 అందజేస్తామని ప్రధాని మోదీ వెల్లడించారు. సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలి.. పలువురు మృతిచెందిన ఘటనపై పార్లమెంట్ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. పలువురు మృతి చెందడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేసినట్లు సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా ఆయన పేర్కొన్నారు. సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలిన ఘటనలో పలువురు మృతి చెందిన ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పవిత్రమైన అక్షయతృతీయ సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు రావడం, ఈ సందర్భంలో గోడ కూలి ప్రాణనష్టం జరగడం విచారకరమని అన్నారు. మృతుల కుటు-ంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని కిషన్ రెడ్డి అన్నారు. ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదో దురదృష్టకర ఘటన అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢసానుభూతి తెలియచేశారు.

## సింహాచలం ఘటనపై.. డీప్యూటీ సీఎం విచారం

**అమరావతి, ఏప్రిల్ 30 :** సింహాచలంలో గోడ కూలిన ఘటనలో ఏడుగురు భక్తులు మృతిచెందినట్లు తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. చందనోత్సవ సమయాన ఈ ఘటన చోటుచేసుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో జనసేన పార్టీ పోస్ట్ చేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. విశాఖపట్నం జిల్లా అధికారుల నుంచి ఈ ఘటన వివరాలు తెలుసుకున్నాను. భారీ వర్షాల మూలంగా గోడ కూలిందని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించానని పవన్ పేర్కొన్నారు. సింహాచలం ఆలయం వద్ద జరిగిన దుర్ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని మంత్రి నారా లోకేశ్ విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో గాయపడిన వారికి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని వివరించారు. సింహాచలం దుర్ఘటనపై భాజపా ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్యూలైన్‌లో ఉన్న ఏడుగురు మృతిచెందడం బాధాకరమన్నారు. చందనోత్సవ సమయాన ఘటన జరగడం దురదృష్టకరమంటూ.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సింహాచలం ప్రమాదంపై స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మంత్రులు కొల్లు రవీంద్ర, సంధ్యారాణి, ఆనం రామనారాయణరెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి, నారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## జాతీయ భద్రతా సలహా బోర్డు ఏర్పాటు

మొత్తం ఏడుగురు సభ్యులు ఉంటారు, వీరంతా తమ రంగాల్లో అనుభవజ్ఞులైన రిటైర్డ్ అధికారులు. సైనిక సేవల నుంచి రిటైరైన మాజీ వెస్టర్న్ ఎయిర్ కమాండర్ ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, మాజీ సదరన్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, రియర్ అడ్మిరల్ మాంటీ- ఖన్నా ఈ బోర్డులో సభ్యులుగా నియమితులయ్యారు. వీరి సైనిక నైపుణ్యం, వ్యూహాత్మక దృష్టి బోర్డు నిర్ణయాలకు బలాన్ని చేకూర్చనుంది. అలాగే, ఇండియన్ పోలీస్ సర్వీస్ నుంచి రిటైరైన రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్ కూడా బోర్డు సభ్యులుగా ఎంపికయ్యారు. వీరు దేశీయ భద్రత, లా అండ్ ఆర్డర్ విషయాల్లో తమ అనుభవాన్ని అందించనున్నారు. ఇండియన్ ఫారిన్ సర్వీస్ నుంచి రి-టైరైన బీ వెంకటేష్ వర్మ కూడా ఈ బోర్డులో సభ్యుడిగా ఉంటారు. ఆయన అంతర్జాతీయ వ్యవహారాలపై నైపుణ్యం బోర్డుకు అదనపు సేవలను అందించనున్నారు. అలోక్ జోషి వంటి అనుభవజ్ఞులైన నేత ఛైర్మన్‌గా ఉండటం వల్ల ఈ బోర్డు నిర్ణయాలు బహుముఖ సభ్యుల నైపుణ్యం ఉన్న ఈ బోర్డు విభిన్న దృక్కోణాలతో సమస్యలను పరిశీలించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. సైనిక, పోలీస్, విదేశాంగ వ్యవహారాల్లో అనుభవం ఉన్న ఈ సభ్యులు కలిసి దేశ భద్రతా విధానాలను రూపొందించడంలో, అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ బోర్డు ఏర్పాటు ద్వారా కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతపై తన నిబద్ధతను మరోసారి గుర్తు చేస్తుందని చెప్పవచ్చు.ఈ బోర్డు ఏర్పాటు దేశ భద్రతా వ్యవస్థలో ఒక కీలక నిర్ణయంగా చెప్పవచ్చు. ఎందుకంటే దేశం ఎదుర్కొంటు-న్న సవాళ్లు, అంతర్జాతీయ రాజకీయాలు, సైబర్ భద్రత, ఉగ్రవాద బెదిరింపులు వంటి అంశాలపై ఈ బోర్డు సమగ్ర విశ్లేషణలు, సలహాలు అందించనుంది.

## ఎల్‌వోసీ వద్ద పాక్ కవ్వింపులు

ఉన్నది. ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ భయాందోళనకు గురవుతున్నారు. ప్రతిరోజూ ఆ దేశానికి చెందిన మంత్రులు భారత్‌తో పాటు దాడుల గురించే మాట్లాడుతూ వస్తున్నారు. ఈక్రమంలో ఆ దేశ సైన్యం సైతం సరిహద్దుల వెంట నిరంతరం కాల్పులు విరమణను ఉల్లంఘిస్తూ వస్తున్నది. ఈ క్రమంలోనే వరుసగా ఆరవ రోజు కాల్పులు జరుపుతూ వచ్చింది.

## తెలంగాణ సీఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

2016 నుంచి ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. 2021 నుంచి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కుడ్లిగి రామకృష్ణారావు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సిఎస్ శాంతికుమారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. కొత్త సిఎస్‌కు ఆమె అభినందనలు తెలిపారు.

## సింహాచలం ఘటనపై మంత్రుల దిగ్భ్రాంతి

### సహాయక చర్యలు చేపట్టిన మంత్రులు అనిత, అనగాని

**విశాఖపట్నం, ఏప్రిల్ 30 :** సింహాచలంలో గోడకూలిన ఘటనపై రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారీ వర్షాలు, ఈదురుగాలులకు గోడ కూలి ఏడుగురు భక్తులు చనిపోవడం, పలువురు గాయపడడం తీవ్రంగా బాధించిందన్నారు. గోడ కూలిన ప్రాంతంలో సహాయక చర్యలను మంత్రులు, అధికారులతో కలిసి పర్యవేక్షిస్తున్నామని, చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని మంత్రి చెప్పారు. భక్తులు భయపడాల్సిన అవసరం లేదని, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు పెద్ద ఎత్తున సహాయక చర్యలు నిర్వహిస్తున్నాయన్నారు. సింహాచలంలో గోడకూలిన ఘటన స్థలంలో పరిస్థితిని సమీక్షిస్తున్నామని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామని హోంమంత్రి అనిత తెలిపారు. ఎన్టీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఫైర్, పోలీస్ శాఖ నేతృత్వంలో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు ఏర్పాట్లు చేశామన్నారు. అలాగే జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ దగ్గరుండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని హోం మంత్రి తెలిపారు.

### చున్నీ మెడకు చుట్టుకుని యువతి దుర్మరణం

**అనకాపల్లి, ఏప్రిల్ 30 :** చున్నీ మెడకు చుట్టుకుని బిగుఉకు పోవడంతో యువతి మృతి చెందింది. భర్తకు ఉద్యోగం వచ్చిందన్న ఆనందం ఆవిరయ్యింది. వివరాల్లోకి వెళితే..భర్తకు ఉద్యోగం రావడంతో కొత్త జీవితం ప్రారంభించాలని కలలుగన్న యువతిని చున్నీ రూపంలో మృత్యువు కబళించింది. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా కేసనకుర్రుకు చెందిన కళ్యాణపు రామదుర్గ (28)కు కోనసీమ జిల్లా పోలవరానికి చెందిన విస్సకోట మోహన్‌కృష్ణతో 9 నెలల క్రితం వివాహం జరిగింది. మోహన్‌కృష్ణకు అచ్యుతాపురం సెజ్‌లో ఉద్యోగం రావడంతో దంపతులు ఇక్కడకు సమీపంలోనే ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నారు. సోమవారం రామదుర్గకు చెవి నొప్పిగా ఉండటంతో రాత్రి 7 గంటలకు భర్త ఆమెను ఆసుపత్రికి బయలుదేరారు. వారి బైక్ హరిపాలెం వచ్చిన సమయంలో రామదుర్గ వేసుకున్న చున్నీ బైక్ వెనుకచక్రంలో పడి మెడను చుట్టేసింది. స్థానికులు గమనించేటప్పటికే ఆమె కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్నారు. వారు వెంటనే చున్నీని కత్తిరించి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పెళ్లయిన 9 నెలలకే నూరేళ్లు నిండాయా అంటూ తల్లిదండ్రులు రోదించిన తీరు చూపరులను కన్నీరుపెట్టించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


## అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన



మాట్లాడుతూ ప్రధాని పర్యటన ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయన్నారు. ఈ సాయంత్రానికి మొత్తం ఏర్పాట్లు పూర్తవుతాయని తెలిపారు. రవాణా, పార్కింగ్ ఎంతో కీలకమని చెప్పుకొచ్చారు. వర్షం వస్తే పార్కింగ్‌కు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయం చూడాలని సీఎం చంద్రబాబు సూచించినట్లు- తెలిపారు. దీనిపై పోలీస్ అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. 3000 బస్సులు, 1000 కార్లకు పార్కింగ్ ఏర్పాట్లు- ముందుగా చేశారన్నారు. ఈ సభకు 5 లక్షల పైగా జనాభా వచ్చే అవకాశం ఉండటంతో పార్కింగ్‌కు మరిన్ని ప్రాంతాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. 6500 - 7000 బస్సులు, 3000 కార్లకు పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రోటోకాల్ ప్రకారం అందరికీ ఆహ్వానం పలుకుతున్నామన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్తున్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా నోడల్ అఫిసర్ వీర పాండ్యన్ ఏబీఎన్‌తో మాట్లాడుతూ ఇతర జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆహారం.. మంచినీరు అన్ని బస్సుల్లో అందిస్తామని తెలిపారు. సభా ప్రాంగణం లోకి వాటర్ బాటిల్ అనుమతించరని.. కేవలం సెల్ ఫోన్ ఒక్కటే అనుమతిస్తారని చెప్పారు. సభ జరిగే ప్రాంతంలో మంచి నీరు అందిస్తారని.. బాటిళ్లు తీసుకు రాకూడదని తెలిపారు. పార్కింగ్‌కు సంబంధించి కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయని వీర పాండ్యన్ వెల్లడించారు. కాగా.. ప్రధాని మోదీ అమరావతి సభకు వచ్చేవారి కోసం ఇప్పటికే అధికారులు రూట్ మ్యాప్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. సభకు చేరుకునేందుకు ఆరు మార్గాలను ఏర్పాటు- చేశారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాల నుంచి సభకు వచ్చేవారి కోసం 2400 బస్సుల ఏర్పాటు- చేశారు. ఆరు చోట్ల ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు కల్పించారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి కరకట్ట మీదగా సభా ప్రాంగణం వరకు వీఐపీ మార్గం కల్పించారు.వెస్ట్ బైపాస్ నుంచి కూడా సభా స్థలికి చేరుకునే విధంగా ఏర్పాట్లు- చేశారు. సభకు హాజరయ్యే వారికి, వీఐపీల కోసం వేరువేరుగా పార్కింగ్ స్థలాలను కేటాయించారు.

## అందాల పోటీలను వ్యతిరేకించాలి

### స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దన్న సీపీఐ కార్యదర్శి నారాయణ




**తిరుపతి, ఏప్రిల్ 30 :** హైదరాబాద్‌లో అందాల పోటీలతో స్త్రీలను అవమానించరాదని, ఈ పోటీలను అందరూ వ్యతిరేకించాలని సీపీఐ కార్యదర్శి నారాయణ అన్నారు. పవిత్రమైన స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దని అన్నారు. తిరుపతి జిల్లా గూడూరులో మేనకోడలకు చెందిన కావేరి ఫుడ్ ప్రొడెక్ట్ షాపును నారాయణ ప్రారంభించి మాట్లాడారు. తన మేనకోడలు పావని అందాల పోటీలో పాల్గొంటే ఫస్ట్ వస్తుందని ఛలోక్తులు విసిరారు. కానీ అలా చేయడం తప్పని.. పవిత్రమైన స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దని కోరారు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అందాల పోటీలు నిర్వహించడం అత్యంత బాధాకరం అన్నారు. ఈ పోటీ-లను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. తన మేనకోడలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలి పది మందికి సేవ చేయాలన్న సంకల్పంతో స్వయం ఉపాధిని ఎంచుకుందని గుర్తుచేశారు. పది మందికి జీవనాధారం కల్పించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అందాల పోటీ అంటే ఏంటి? స్త్రీ జాతిని నడిరోడ్డులో పెట్టి వేలం వేయడం కాదా? ఇది పద్ధతి కాదు. స్వయం శక్తితో బతికేందుకు స్త్రీలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలని కోరారు. అందాల పోటీలు నిర్వహించే రేవంత్‌రెడ్డికి బుద్ధిలేదన్నారు. రూ.25కోట్లు ఖర్చు పెడుతున్నట్లు చెప్పుకోవడం అత్యంత పవిత్రమైన స్త్రీ జాతిని అవమానించడమేనన్నారు.

## సింహాచలం ఘటనలో ఓ కుటుంబంలో తీరని వేదన

### దంపతులతో పాటు తల్లీ, అత్త మృతి

**విశాఖపట్టణం, ఏప్రిల్ 30 :** సింహాచలం ఘటనలో మృతిచెందిన వారిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్న దంపతులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరిని విశాఖపట్నంలోని మధురవాడ చంద్రంపాలెం గ్రామానికి చెందిన దంపతులు పిల్లా ఉమామహేశ్వర రావు (30), శైలజ (26)గా నిర్ధరించారు. వీరు హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ సంస్థల్లో విధులు నిర్వర్తిస్తూ.. ప్రస్తుతం వర్క్ ఫ్రమ్ హోం చేస్తున్నారు. మూడేళ్ల క్రితం వీరికి వివాహం జరిగింది. బుధవారం తెల్లవారుజామున 2 గంటలకు దర్శన నిమిత్తం రూ.300 క్యూలైన్‌లో వేచిఉండగా గోడకూలిన ఘటనలో ఉమామహేశ్వరరావు, శైలజ మృతిచెందారు. ఉమామహేశ్ హెచ్‌సీఎల్‌లో, శైలజ ఇన్ఫోసిస్‌లో పనిచేస్తున్నారు. వీరితో పాటు శైలజ తల్లి వెంకటరత్నం, మేనత్త మహాలక్ష్మి కూడా మృతి చెందారు. ఒకే కుటుంబంలో నలుగురు మృత్యువాత పడడం కలచివేసింది. అందరితో కలివిడిగా ఉండే వీరు చనిపోవడంతో కుటుంబసభ్యులు, బంధువులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.

## మోహన్‌బాబుకు సుప్రీం షాక్



పిటిషన్‌లో దాఖలు చేశారు మోహన్‌బాబు. మే 2న విచారణాధికారి ముందు ఖచ్చితంగా హాజరు కావాలని జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఇక ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ధర్నా జరిగినప్పుడు వ్యక్తిగతంగా అక్కడ ఉన్నారు కదా? అని మోహన్‌బాబు తరఫు న్యాయవాదిని జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు. అయితే, తాను కాలేజీ నడుపుతున్న 75 సంవత్సరాల వ్యక్తి అని ప్రైవేట్ వ్యక్తులపై ఎన్నికల ప్రవర్తనా నియమావళి వర్తించదని మోహన్ బాబు వాదించారు.. ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం తాము చేసిన ధర్నా ఎంసీసీ పరిధిలోకి రాదని.. చార్జ్‌షీట్‌లోనూ ఎంసీసీ ఉల్లంఘన కేసు తమపై మోపారని సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు మోహన్ బాబు తరఫు న్యాయవాది. అయితే, ఈ కేసులో తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది సుప్రీంకోర్టు.

# మూడు రాష్ట్రాల్లో ప్రధాని రెండ్రోజుల పర్యటన

### ముంబై, కేరళ, ఏపీల్లో బిజీబిజీగా కార్యక్రమాలు

### ఏపీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల్లో మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. మే 1,2 తేదీల్లో మహారాష్ట్ర, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలో ప్రధాని పర్యటించనున్నారు. ముంబైలో వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను పీఎం ప్రారంభిస్తారు. దాదాపు 25 దేశాలకు చెందిన మంత్రుల భాగస్వామ్యంతో గ్లోబల్ మీడియా డైలాగ్ సదస్సు జరుగనుంది. అలాగే కేరళలోని విజింజం అంతర్జాతీయ డీప్ వాటర్ మల్టీపర్పస్ ఓడరేవును ప్రధానీ మోదీ జాతికి అంకితం చేయనున్నారు. ఇది భారతదేశపు మొట్టమొదటి పూర్తిస్థాయి కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్ట్. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమరావతిలో 58,000 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు మోడీ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఏపీ బహుళ రోడ్డు , రైలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి.. అక్కడ నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొంటారు. మే 2న ఏపీలో పర్యటించనున్న ప్రధానీ మోదీ.. రాజధాని అమరావతిలో చేపట్టే రూ.49,040 కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. హైకోర్ట్, సెక్రటేరియట్, అసెంబ్లీ భవనాలతో పాటు- న్యాయమూర్తుల నివాస సముదాయాలకు పీఎం శంకుస్థాపన చేస్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఆలిండియా సర్వీసెస్ అధికారుల గృహ సముదాయం నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. రాజధాని ప్రాజెక్టులతో పాటు పెద్ద ఎత్తున కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు మోదీ. డీఆర్‌డీవో, డీపీఐఐటీ-, ఎన్‌హెచ్ఐ, రైల్వేస్‌కు సంబంధించి రూ.57,962 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. నాగాయలంకలో దాదాపు రూ.1,500 కోట్లతో నిర్మించే మిసైల్ టెస్ట్ రేంజ్‌కు ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన వైజాగ్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్మించే యూనిటీ మాల్‌కు శంకుస్థాపన రూ.293 కోట్లతో గుంతకల్ వెస్ట్ నుంచి మల్లప్ప గేట్ వరకు చేపట్టిన రైల్వే ప్రాజక్టుకు శంకుస్థాపన చేస్తారు. ఇవి కాకుండా... రూ. 3176 కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులకు కూడా అమరావతి వేదికగా వర్చ్యువల్ పద్ధతిలో శంకుస్థాపనలు చేస్తారు. అలాగే రూ.3680 కోట్ల విలవైన పలు నేషనల్ హైవే పనులను ప్రారంభించనున్నారు. రూ.254 కోట్లతో పూర్తి చేసిన ఖాజీపేట - విజయవాడ 3వ లైన్, గుంటూరు గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన బుగ్గనపల్లి, కేయూఎఫ్ పాణ్యం లైన్‌లను ప్రధాని ప్రారంభించనున్నారు. మొత్తం రూ.57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను ప్రధాని మోదీ చేయనున్నారు. ఎపి పర్యటనకు సంబంధించి భారీగా ఏర్పాట్లు చేశారు. ప్రధాని రాకకోసం అమరావతి ముస్తాబు అవుతోంది.

## ట్రస్ట్ చైర్మన్ అర్జున్ సేవలు అభినందనీయం




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** తండ్రి జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఆయన పేరు మీద ఒక చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి, పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న ట్రస్ట్ చైర్మన్ అర్జున్ ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ అభినందించారు. బుధవారం చందానగర్ డివిజన్ అన్నపూర్ణ ఎన్ క్లా కమాన్ వద్ద స్వర్గీయ అలిగేరి వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అర్జున్ ఆధ్వర్యంలో తన తండ్రి వెంకటేష్ పుట్టినరోజును పురస్కరించుకొని బాటసారుల దప్పికను తీర్చడానికి, చలివేంద్రం, పేదవారికి చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించి, చీరలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది చలివేంద్రాలు ఏర్పాటుతోపాటు, పేద ప్రజలకు బట్టలు పంపిణీ చేయడం అర్జున్ సేవకు నిదర్శనమని అన్నారు. వేసవిలో ప్రయాణికులు, ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ప్రయాణికులు ప్రజలు, వ్యాపారస్తులకు చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎల్లేష్, మల్లేష్ గౌడ్, విజయ్, అఖిల్ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీ గాయత్రి పాఠశాల విద్యార్థులు

**కొడంగల్, ఏప్రిల్ ,30 (నినాదం న్యూస్):** కొడంగల్ పట్టణంలోని శ్రీగాయత్రీ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో ప్రభంజనం సృష్టించింది. 100% ఉత్తీర్ణతతో ఉత్తమ ఫలితాలు సాధించి విజయ దుందుబి మోగించారు. బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో పదవ తరగతి విద్యార్థులు అస్మిత 546 /600మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా నిలిచింది. కారుణ్య 530/600 మార్కులు, అవినాష్ 523/600, కార్తీక్ 514, మార్కులు సాధించారు. పాఠశాల లో 100% రిజల్ట్స్ తో కొడంగల్ లో ఉత్తమ ఫలితాలు సాధించి తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ రాము విద్యార్థులను అభినందించారు. తమ పాఠశాలలో 100% ఉత్తీర్ణత రావడం హర్షనీయమన్నారు. విద్యార్థుల కృషి వల్లే ఉత్తమ ఫలితాలు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం పాఠశాల డైరెక్టర్ రంజిత, ఉపాధ్యాయులు ఇస్మాయిల్, రమేష్, శ్రవణ్ తదితరులు ఉన్నారు.




# చేవెళ్లలో పదోతరగతి 85.55 ఉత్తీర్ణత శాతం

- ఎంఈఓ పురన్ దాస్



**చేవెళ్ల,ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రం, మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల్లో 85.55శాతం ఉత్తీర్ణత వచ్చినట్లు ఎంఈఓ పురన్ దాస్ తెలిపారు. తెలుగు మాధ్యమంలో 105 మంది పరీక్షకు హాజరవగా 66 మంది ఉత్తీర్ణత సాధించారు. ఆంగ్ల మాధ్యమంలో 395 మంది పరీక్ష రాయగా 313 మంది ఉత్తీర్ణత సాధించారని అన్నారు. తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 100 మంది విద్యార్థులకు గాను 86 మంది ఉత్తీర్ణత సాధించారు. 17 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించి సత్తా చాటారు. సంజన 553, దీక్షిత 546, సాహితీ 543 మహీన్ సుల్తానా 535, నిహారిక 533, సహస్ర 527, అల్లి నిహారిక 526, మద్దెల మనస్విని 501 మార్కులు సాధించారు. అంతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వడ్డె వైష్ణవి 541 మార్కులు సాధించింది.


BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా PEBBAIR బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 31.07.2025 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Ground Floor, House No: 18-24,
Wanaparthy Road, Near Police station,
Pebbair (Village & Mandal),
Wanaparthy District, Telangana State,
Pin – 509104.
Phone No - 09188903102, 08138912475.
Email id - mgpeb3904@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise


## పులిచింతల విద్యుత్ తయారీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**హుజూర్ నగర్ (చింతలపాలెం), ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** చింతలపాలెం మండలం వజీనేపల్లి వద్ద ఉన్న పులించింతల విద్యుత్ తయారీ కేంద్రాన్ని బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సందర్శించారు. ఈ సందర్భంగా పులిచింతల పవర్ ప్లాంట్ ఎస్ ఈ జెశ్య నాయక్ కలెక్టర్ కి టర్బన్స్ ద్వారా విద్యుత్ తయారీ విధానం, విద్యుత్ సరఫరా విధానాన్ని క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ శ్రీనివాసులు, ఎడి ఎస్ ఎల్ ఆర్ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపిడిఓ భూపాలరెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


Chola
Enter a better life

**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, సి54 & సి55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600 032, టి.ఎన్.

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (అమ్మకము ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే)**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డు ఆస్తుల అమ్మకపు ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా కాలమ్-(ఎ)లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ చార్జ్ చేయబడిన కాలమ్-(సి)లో వివరించిన స్థిరాస్తి (ఆస్తులు)లను సెక్యూర్డ్ క్రెడిటార్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, హౌసింగ్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్-(డి)లో వివరించిన విధముగా నిర్మాణాత్మకముగా స్వాధీనములోకి చేసుకోబడినవి, వాటిని దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడును.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) క్రింద కాలమ్-(ఎ)లో సూచించిన విధంగా రుణగ్రహీత/తనఖాదారులు/ సందర్భాన్ని బట్టి సంబంధిత రుణగ్రహీత/ తనఖాదారులు/ (మరణించినందున) యొక్క న్యాయవారసులు, న్యాయప్రతినిధులు (తెలిసిన లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైని(లు)కు ఇందుమూలముగా పైన తెలిపిన విధంగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.inలో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయగలరు.

| [A] | [B] | [C] | [D] | [E & F] | [G] |
|---|---|---|---|---|---|
| రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు | రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | స్థిరాస్తి/ సెక్యూర్డ్ ఆస్తి వివరణ | స్వాధీనతా రకము | రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ.లలో) | వేలం తేదీ & సమయం |
| రుణ ఖాతా నెం (లు): HL22HBD000084153 శ్రీ/శ్రీమతి మహ్మద్ ఆసిఫ్ శ్రీ/శ్రీమతి జరీనా బేగం ఇరువురి నివాసం: ఇ.నెం. 6-173, రామ్‌నగర్ కాలనీ, షాద్‌నగర్, చేతన్‌పల్లి ఫరూక్ నగర్ మండలం, చేతన్‌పల్లి రైల్వే గేట్, షాద్‌నగర్, తెలంగాణ - 509216 మరియు ప్లాట్ నెం. 111, సర్వే నెం. 692, గణేష్ నగర్ కాలనీ, రెసిడెన్షియల్, చేతన్‌పల్లి శివార్ గ్రామం, ఫరూక్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-509216. | తేదీ. 29.04.2025 నాటికి రూ. 37,86,578/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల ఎనభై ఆరు వేల ఐదు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, ఫరూక్‌నగర్ మండలం, షాద్‌నగర్ మున్సిపాలిటీ చేతన్‌పల్లి గ్రామం, గణేష్ కాలనీ వద్ద సర్వే నెంబర్ 692 లో 125.0 చ.గజాల విస్తీర్ణముతో ప్లాట్ నెంబర్ 111 లో ప్లింత్ ఏరియాతో కలిగి ఆర్‌సిసి స్లాబ్ తో గ్రౌండ్ ఫ్లోర్ లో గల గృహము యావదాస్తి. ప్లాట్ సరిహద్దులు ఉత్తరం: 110, దక్షిణం: 112, తూర్పు: 15 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెంబర్ 97. | నిర్మాణాత్మకముగా స్వాధీనం | రూ. 38,45,880/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల నలభై ఐదు వేల ఎనిమిది వందల ఎనభై మాత్రమే) / రూ. 3,84,588/- (రూపాయలు మూడు లక్షల నలభై ఐదు వేల ఐదు వందల ఎనభై ఎనిమిది మాత్రమే) | 19.05.2025న మ. 02.00 గం॥ల నుండి సా.04.00 గం॥ల వరకు (బిందరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమెటిక్ పొడిగింపులతో) |
| తనిఖీ తేదీ & సమయం : 15.05.2025 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | | |
| పాల్గొనుటకు బిడ్/ బయానా/ అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేదీ: 16.05.2025న సా॥ 05.00 గం॥ల వరకు | | | | | |

* చెల్లింపు తేదీ మరియు/ లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥నవి అదనము.
ఆస్తి తనిఖీకి సంబంధించి ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందుటకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు శ్రీ మల్యాల రవికిరణ్ వారిని మొబైల్ నెం. 9550507572, శ్రీ విక్రమ్ రెడ్డి వారిని మొబైల్ నెం. 9291506151, ఇ-మెయిల్ ఐడి: ravikiranmg@chola.murugappa.com / శ్రీ మహ్మద్ అబ్దుల్ ఖవి, సంప్రదించు నెం.7305990872, చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిని సంప్రదించవలెను. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు లేదా సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణ భారములు ఏమీ లేవు.

తేది : 29.04.2025
ప్రదేశం : రంగారెడ్డి, తెలంగాణ

సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున


# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు

- ఘనంగా సత్కరించిన రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్30(నినాదం న్యూస్):** రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ సిఏఆర్ అంబర్ పేట రిజర్వ్ ఇన్స్పెక్టర్ యండి గౌస్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై సాదిక్ అలీ, వాలంటరీ పదవి విరమణ పొందారు. వారితో పాటు ఉప్పల్ ట్రాఫిక్ ఎస్ఐ మనోహర్ రావు, ఎల్ బి నగర్ ఎస్సై జంగయ్య, కుషాయిగూడ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఖాజా జహీర్ఉద్దీన్ లకు ఈ సందర్భంగా సీపీ సుధీర్ బాబు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ మరియు ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదవీ విరమణ పొందే అధికారులు మరియు సిబ్బంది సంక్షేమం కోసం తాను ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ ద్వారా త్వరగా పెన్షన్ మంజూరు చేయాలని అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో డిసిపి అడ్మిన్ శ్రీమతి ఇందిర , అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, ఎసిపి స్పెషల్ బ్రాంచ్ రవీందర్ రెడ్డి, సిఎ ఓ అకౌంట్స్ శుగుణ, అడ్మిన్ పుష్పరాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సి హెచ్. భద్రా రెడ్డి, కృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మీద జిల్లా రిజిష్టర్ కార్యాలయం



- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- మార్చాలని మంత్రులను కోరిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు

**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్30,(నినాదం న్యూస్):** మేడ్చల్ జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం హైవే రోడ్ పై ఉండడం వల్ల ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బంది పడుతున్నారని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మంత్రులకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ గమేడ్చల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ నాయకులు రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు వినతి పత్రం అందజేశారు. వారు తక్షణమే స్పందించి మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోత్రూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పడం సంతోషకరమణి మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్రికా సమావేశం నిర్వహించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు గౌడ్,మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారామణ,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పెంజర్ల స్వామి యాదవ్,కొడే మహేష్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామన్నగారి సంతోష్ గౌడ్,సింగరేణి పోచయ్య,మురళీ గౌడ్,సద్ది సుదర్శన్ రెడ్డి,గుండ శ్రీధర్ కురుమ,టైలర్ రాజు గౌడ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువకులు పాల్గొన్నారు.

## పదోతరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన నవీన ఆదర్శ హైస్కూల్ విధ్యార్థులు

**కొడంగల్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** 10వ తరగతి ఫలితాలలో కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విధ్యార్థులు మహీన్ ఫాతిమ 557 స్కూల్ టాపర్ మరియు టౌన్' సెకండ్ టాపర్ నిలిచింది. సాయి మరియు సాయిశ్రీ 547, 520, వి 520, బిందు 518, బిలాల్ 506, -అక్షిత 503, శరత్ 492, రివశంకర్ 490, స్కూల్ టాపర్ గా నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృంధం విద్యార్థుల కు మిఠాయిలు తినిపించి అభినందనలు తెలియజేశారు. పాఠశాల ఫౌండర్ డి. లక్ష్మి, వెంకటయ్య మాట్లాడుతు విద్యార్థులు, ఉపాధ్యాయ బృందానికి విధ్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.



# పదిలో మెరిసిన ప్రభుత్వ విద్యార్థులు



**కోదాడ(అనంతగిరి),ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** విద్యార్థుల జీవితాల్లో తొలి అడుగు పదోతరగతి చాల కీలకపాత్ర వహిస్తుంది. మొదటి మెట్టే సరిగా పడితే భవిష్యత్లో శుభారంభం చేసినట్టే. ఇందుకు తగ్గట్లుగా శనివారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో విద్యార్థిని, విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. అందులో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్కు దీటుగా పదిలో ఉత్తమ ఫలితాలు సాధించి మన్నలు అందుకున్నారు. కోదాడ మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 485 మంది గాను 441 మంది పాసయ్యారు. 90.9,3% ఉత్తీర్ణత సాధించారు. కోదాడ పీఎంశ్రీ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థిని రేఖ శ్రీ 571, కోదాడ పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని పి వర్షిత 570 మార్కులు, కోదాడ మండలంలో మొదటి రెండవ స్థానంలో నిలిచారు. 571 మార్కులతో రేఖ శ్రీ ప్రభుత్వ పాఠశాల విభాగంలో సూర్యాపేట జిల్లా టాపర్ గా నిలిచింది. అనంతగిరి మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 249 మంది విద్యార్థులకు గాను 236 మంది పాసయ్యారు. 94.78 శాతం ఉత్తీర్ణత సాధించారు. బిసి గురుకుల వెల్ఫేర్ పాఠశాలకు చెందిన సిహెచ్ శ్రావ్య 571, రోహిణి 561,శాంతినగర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థిని కావ్య 551, మార్కులు సాధించారు.

# పదవ తరగతిలో సత్తా చాటిన పినాకిల్ విద్యార్థులు



**నేరేడుచర్ల ఏప్రిల్ 30(నినాదం న్యూస్):** తెలంగాణ లో విడుదలైన పదవతరగతి పరీక్ష ఫలితాల్లో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణానికి చెందిన పినాకిల్ పాఠశాల మణిదీపాలు విజయ దుందుభి మోగించారు. పొట్ట బత్తిని అంజన 570/600,దాసరి ప్రవీణ్ 561/600,కట్టబోయిన జశ్వంత్ 560/600 సాధించారు. 42 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 28 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పినాకిల్ విద్యాసంస్థ అధినేత మదార్ మాట్లాడుతూ... మా పాఠశాలలో నిరంతరం పఠనం,లేఖనం ఉంటాయి. తెల్ల కాగితాలకు అనంత శక్తి నిచ్చే సృజనాత్మకత కలిగిన విద్యను అందిస్తామని అన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా కలను మెలకువ లోనే కంటూ అక్షరాల్లో వెలిగిస్తూ వివిధ రంగాల్లో సామాజిక,కళా వెలుగు తారలై నిలుస్తున్నారు అని అన్నారు. సామాజిక ఆదర్శాలు, విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా ఈ ఫలితాలను సాధిస్తున్నామని అన్నారు.

# బెంబేలిస్తున్న గ్రామ సింహాలు.. కనిపిస్తే అంతే సంగతులు

- గ్రామ సింహాలే ప్రజల పాలిట మృత్యుసింహాలు
- పట్టించుకోని అధికారులు
- ప్రాణాలు కోల్పోతున్న ప్రజలు




**కోదాడ,(అనంతగిరి),ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** గ్రామాన్ని రక్షించే గ్రామ సింహాలే ఇప్పుడు ప్రజల పాలిట మృత్యు సింహాలు గా మారుతున్నాయి విశ్వాసానికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచే కుక్కలు దాడులకు తెగబడుతున్నాయి. అనంతగిరి మండల వ్యాప్తంగా 20 గ్రామాలు ఉండగా ప్రతి గ్రామంలో సుమారు 50 పైగా వీధి కుక్కలు ఉన్నాయి గ్రామాలలో స్వేచ్ఛగా స్వైర విహారం చేస్తూ కనబడిన వారిపై దాడి చేస్తుండడంతో ప్రజలు కంటిమీద కునుకు లేకుండా పోయింది. వీధికుక్కల దాడిలో రోజురోజుకు పెరుగుతూ ఉండడంతో చిన్న పిల్లలు ,పెద్దలు రోడ్డు వెంబడి నడవాలంటే జంకుతున్నారు.

### ఒకేరోజు రెండు మండలాలలో..

ఒకే రోజు రెండు మండలాలలో కోదాడ అనంతగిరిలో వీధి కుక్కలు స్వైర విహారం చేశాయి. ఇంటి లోపల వరండాలో ఆడుకుంటున్న మూడు సంవత్సరాల బాలుడు పై కుక్క దాడి చేసికరిచింది. ఈ సంఘటన సోమవారం కోదాడ పట్టణంలో ఖమ్మం క్రాస్ రోడ్ లో చోటు చేసుకుంది. ఖమ్మం క్రాస్ రోడ్ లో 18 వ వార్డులో నివాసముంటున్న కొండపల్లి రవి కుమారుడు కొండపల్లి వర్షిత్ ఇంటి ఆవరణలో ఆడుకుంటున్నాడు. అకస్మాత్తుగా గేటు కింద నుండి వచ్చిన కుక్క బాలుడు పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. దీంతో తల్లిదండ్రులలో హుటాహుటిన కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన చికిత్స కొరకు సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని వైద్యులు సూచించడంతో సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి చిన్నారులను తీసుకెళ్లారు. కుక్క అడుగు మందులు లేక నల్లగొండ ఏరియా హాస్పిటల్ కి చికిత్స చేయిస్తున్నారు. ఇదే కుక్క గణేష్ నగర్ తిలక్ నగర్ ఖమ్మం క్రాస్ రోడ్ లోని సుమారు 17 మందిపై ఒకేరోజు దాడి చేసినట్లుగా సమాచారం. కుక్కలు విపరీతంగా రోడ్లపై తిరుగుతున్న మున్సిపాలిటీ అధికారులు వాటినీ పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఇటీవల కుక్క దాడిలో రాష్ట్రవ్యాప్తంగా అనేక మరణాలు నమోదు అవుతున్నాయి. అయినా అధికారులు మొద్దు నిద్ర వేయడం లేదని పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.





### అనంతగిరి మండలంలో...

అలాగే అనంతగిరి మండల పరిధిలోని త్రిపురారం గ్రామంలో బయట ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులు రాయబారపు క్రిష్, రాయబారపు తనుశ్రీ లపై కుక్కలు దాడి చేశాయి. వీరికి తీవ్ర రక్తస్రావం కావడంతో ఆస్పత్రి తరలించారు. కుక్క కాటుకు మందులు లేక నల్లగొండ ఏరియా చికిత్స పొందుతున్న చిన్నారులు. ఇంత జరుగుతున్న అటు మున్సిపల్ అధికారులు కానీ గ్రామపంచాయతీ సిబ్బంది గానీ. పట్టించుకున్న దాఖలాలు లేవు. స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ కర్రీ శివ సుబ్బారావు వార్డు సభ్యులు స్పందించి ఆ కుక్కను పట్టుకొని నిర్బంధించినట్లు తెలిపారు. మంగళవారం సైతం కూడా ఉదయం సమయంలో మరో ముగ్గురిపై కుక్క తీవ్రంగా గాయపరిచింది. గత ఏడాది అమీనాబాద్ గ్రామంలో పిచ్చి కుక్క దాడి చేసిన ఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన వడ్డెర రామయ్య మనవడు సాయి పై పిచ్చి కుక్క తీవ్రంగా దాడి చేసింది. అదే గ్రామానికి చెందిన గోపతి సత్యం అనే రైతు పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. సత్యం పై దాడిచేసి అతని నోరు పెదాలకు తీవ్రంగా గాయపరచడం తో హుటాహుటిన ఖమ్మం ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పట్లో ఈ దాడితో అమీనాబాద్ గ్రామం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. ఇప్పటికీ ఆ దాడి చేసిన దృశ్యాలు కళ్ల వెంబడి మెధులాడుతున్నాయి. మూడు సంవత్సరాల క్రితం మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో కొలిచలం మణిచరణ్ అనే బాలుడిపై కుక్క దాడి చేయడంతో వారి కుటుంబం ఆస్పత్రిలో 20 వేల రూపాయలు ఖర్చు పెట్టవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇలా అనేక మంది ఆర్థికంగా కూడా ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలు పాఠశాలకు వెళ్లాలంటే జంకుతున్నారు. అంతేకాకుండా ఖానాపురం గ్రామంలో కుక్కల దాడితో భయపడుతున్న ప్రజలు చర్యలు తీసుకోవాలని స్థానిక సర్పంచ్ కి కార్యదర్శికి మొరపెట్టుకున్న ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఇండ్లలో సాదుతున్న కుక్కలు, జాగ్రత్తలు ఎక్కడ?

మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో మంది తమ ఇండ్లలో రక్షణ కోసం కుక్కలను పెంచుకుంటున్నారు. కానీ నీ కుక్కలను పెంచుతున్న క్రమంలో తప్పనిసరిగా సరైన పద్ధతులు ఇంజెక్షన్లు చూపించాల్సి ఉండగా అవి ఏమీ పట్టకుండా వాటిని పెంచడంతో, రోడ్లపై నడిచే వారి పై దాడులు చేయడంతో చాలామంది గాయాలపాలు తున్నారు.

### భయపడుతున్న జనం...చిన్నారులు...

కుక్కల స్వైర విహారం తో ప్రజలు ఇంటి నుంచి అడుగు బయట పెట్టాలంటే జంకుతున్నారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో వీధిదీపాలు సరిగ్గా లేకపోవడంతో గుంపులు గుంపులుగా కుక్కలు ఉన్నాయి. ప్రస్తుతం వేసవికాలం సెలవులు ఇవ్వడంతో చిన్నారులు అందరు ఇంటి వద్దనే ఉన్నారు. బయట ఆడుకుంటున్న సమయంలో కుక్కలు దాడులకు తెగ పడుతున్నాయి.

### పట్టించుకోని అధికార యంత్రాంగం...

కుక్కల సంఖ్య పెరగకుండా పి హెచ్ ఎస్ పరిధిలో జంతు సంతాన నిరోధక కేంద్రం ఏర్పాటు చేయాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని విమర్శలు వస్తున్నాయి. మరి కొంతమంది జంతు ప్రేమికులు కుక్కలను నియంత్రించడం నేరమంటూ, కోర్టులకు ఎక్కుతున్నారు. కానీ అవే కుక్కలు మనిషి ప్రాణాలు తీస్తున్నప్పుడు మరి ఏం చేయాలి అంటు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలలో కుక్కల బెడద నుండి రక్షించాలని ప్రజలు మొరపెట్టుకున్నారు. వీధి కుక్కలకు ఇది ఎండాకాలం సంకట సమయం. పట్టణాలు, నగరాల్లో ఈ పరిస్థితి మరీ ఎక్కువగా ఉంటుంది. ఒకవైపు నీళ్ల దొరక్క మరోవైపు ఎండ వేడితో వీధి కుక్కలు అల్లాడిపోతుంటాయి. వాటి ప్రవర్తనలో మార్పులు చోటుచేసుకుంటుంటాయి. ఈ సమయంలో వాటి దగ్గరకు వెళ్లినా లేదా కవ్వించినా దాడి చేస్తుంటాయి అని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.



# ఆయారే.. మేడే.. ఆయుధమై నేడే...



- చిందిన నెత్తుటికి 139 ఏళ్లు
- పోరాటాల స్ఫూర్తి పతాక
- మే1న 'ప్రపంచ కార్మిక దినోత్సవం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** పెట్టుబడిదారీ వ్యవస్థపై కార్మికవర్గం తిరుగుబాటుతో సాధించిన విజయానికి నేటితో 139ఏళ్ళు నిండాయి. చికాగోలో చిందిన రక్తం కార్మిక వర్గాన్ని ఒక్కతాటిపైకి తీసుకొచ్చింది. కార్మిక వర్గాల హక్కుల కోసం నినదించేలా చేసింది. 1886 మే1న చికాగో నగరంలో కార్మికులు తమ రక్తాన్ని చిందించి ప్రపంచ కార్మికులను ఏకం చేశారు. ఆనాటి నేటి ప్రపంచ వ్యాప్త ఉత్సవాలకు చిరునామా అయ్యాయి. చికాగో నగరంలో కార్మికుల హక్కుల కోసం శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా సాగిన సమరంలో నేలకొరిగిన వారి రక్తంతో తడిసిన ఎర్రజెండా ప్రపంచ వ్యాప్తమైంది. ఆ ఎర్రజెండా వారసత్వమే మాన దేశంలో కమ్యూనిస్టు పోరాట జెండా అయింది.దేశంలోని కమ్యూనిస్టులు చీలికలు, పేలికలై చివరకు బ్యాలెట్, బుల్లెట్ మార్గాలుగా విడిపోయాయి. ఇక్కడి కమ్యూనిస్టులు మార్క్సిస్టు, లెనినిస్టు పంథాలో ఏర్పడిన గ్రూపులకు చికాగోలో పురుడుపోసుకున్న ఎర్ర జెండా అండగా నిలిచింది. నక్సల్బరి నుంచి శ్రీకాకుళం అక్కడి నుంచి జగిత్యాల వరకు రైతులు, కూలీలు తిరుగుబాటు చేసినా.. బొగ్గుగని కార్మికులు యాజమాన్యాన్ని ఎదిరించిన అందరికీ చికాగో ఎర్రజెండాయే స్ఫూర్తి. 1886 మే 1న చికాగో నగరంలో 18 గంటల శ్రమదోపిడిపై కార్మికులు తలపెట్టిన మహా పోరాటంలో పెట్టుబడిదారీ వ్యవస్థ దిగి వచ్చింది. ఆనాటి కాల్పుల్లో కార్మికులు మరికొందరిని సంఘ వ్యతిరేకులుగా చిత్రీకరించి ఉరి తీశారు. చెరసాలలు, ఉరికొయ్యలు కార్మికుల చైతన్యాన్ని అడ్డుకోలేవని నిరూపించిన పోరాట పథమే చికాగో తిరుగుబాటు. అయితే సాయుధ పోరాటం నడిపే మావోయిస్టు పార్టీ, ఎన్నికల పంథాలో పయనించే కమ్యూనిస్టులందరికీ సుత్తి, కొడవలి గుర్తున్న ఎర్రజెండా గుండె ధైర్యానిస్తూ ముందుకు నడుపుతోంది. 133 ఏళ్ల క్రితం పుట్టిన ఎర్రజెండాకు ప్రపంచ వ్యాప్తంగా శ్రామిక వర్గం జరుపుకుంటోంది. ఒక ప్రపంచవ్యాప్త సెలవు దినంగా ఆయా దేశాలు, ప్రభుత్వాలు ప్రకటించడం విశేషం. ఆనాటి నుంచి నేటి వరకు మే డే ఉత్సవాలు ప్రదర్శనలు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. 133ఏళ్లుగా హక్కుల కోసం నినదించిన శ్రమజీవులకు 'మేడే' అనగానే చేతి ఐదు వేళ్ళు ఒక్కటిగా మారి కార్మిక దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు కార్మికలోకం సమాయత్తమైంది.

### శ్రామికులపై గర్జించిన తుపాకులు..!

ఉద్ధృతంగా వ్యాపిస్తున్న కార్మికుల పోరాటాన్ని విచ్ఛిన్నం చేసేందుకు అధికారులు, పెట్టుబడిదారులు శ్రామిక వర్గంపై కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. 'హే మార్కెట్' చౌక్లో కార్మికులు శాంతియుతంగా చేస్తున్న ప్రదర్శనలో బాంబు పేలిన కారణంగా చికాగో పోలీసులు కార్మికులపై విచక్షణా రహితంగా దహనకాండకు దిగారు. బాంబుపేలుడుతో సంబంధముందని రుజువుకాకపోయినా కార్మిక నాయకులైన ఆల్బర్ట్, అగస్ట్వీస్, ఎజెల్, ఫిషర్లకు1987 నవంబర్ 11న మరణశిక్ష విధించారు.

### మేడే విశేషాలు..!

- చికాగో మేడేను స్మరిస్తూ మనదేశంలో 1923 మే 1న మొదటి సారిగా కార్మిక దినోత్సవంగా సింగరవేణి శెట్టియార్ పాటించారు.
- 1924 వరకు దేశంలో 167 ట్రేడ్ యూనియన్ లు ఏర్పడ్డాయి. 1920లో అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏర్పడి 1938 కల్లా 188 సంఘాలతో 3,63,450 కార్మికులతో బలంగా ఏర్పడింది.
- కార్మిక సంఘం పెట్టుకునే హక్కు 1926 నాటి ట్రేడ్ యూనియన్ల చట్టం గుర్తించింది. 1970లో రూపొందించిన కాంట్రాక్ట్ లేబర్ చట్టం 1971 ఫిబ్రవరి 10 నుంచి అమలులోకి వచ్చింది. కాంట్రాక్ట్ కార్మికుల పరిస్థితులను క్రమబద్ధీకరించడం వారికి కనీస సదుపాయాలు కల్పించడమే దీని ఉద్దేశం.
- బీడీ కార్మికుల కోసం 1966లో పార్లమెంటు చట్టం చేసింది. మన రాష్ట్రంలో 1968 ఏప్రిల్ 1న ఆ చట్టం అమలులోకి వచ్చింది.

అనంతరం చోటు చేసుకున్న పరిణామాలు కార్మికులంతా 8గంటల పని పరిమితం చేయాలనే డిమాండ్తో ప్రతి దేశం, పట్టణం, కార్మిక వాడల్లో ఒకే రోజు ఒకేసారి ఖచ్చితమైన సమయంలో ఏటా అంతర్జాతీయ ప్రదర్శన నిర్వహించాలని పిలుపునిచ్చింది. ఆ మేరకు 1889లో రెండో అంతర్జాతీయ ప్రథమ మహాసభ ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఆనాటి నుంచి నేటి వరకు ఈ మే డే ఉత్సవాలు ప్రదర్శనలు ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు.



# కార్మికుల స్వేదానికి వెలకట్టని చట్టాలు!

**మేడే అనగానే గుర్తుకు వచ్చేది కార్మిక వర్గమే. వారు లేనిదే పరిశ్రమలు లేవు..జీవనం లేదు.. అయినా ఏటా మేడేలు జరుపుకుంటున్నా వారిని ఆదరించే తీరులో మాత్రం చిత్తశుద్ధి కానరావడం లేదు. వారిని నేటికి బానిసలు గానే చూస్తున్న తీరు దారుణం. కార్మిక వర్గాన్ని అక్కున చేర్చుకోవాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. చట్టాలు పరిశ్రమల యాజమాన్యాలకు చుట్టాలుగా మారుతున్నాయి. కనీస వేతనాలు, అమలు కావడం లేదు. పనిదినాలు, పనిగంటలు అన్నవి లేకుండా పోతున్నాయి. దేశంలో కార్మికులను అణచివేసే రాక్షస యాజమాన్యాలకే ప్రభుత్వాలు అండగా ఉంటున్నాయి. వారికి ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్న కారణంగా, కార్మికసంక్షేమం అన్నది మేడిపండు చందంగా మారింది.**



కార్మికుల పోరాటాల్లో నుంచి మేడే పుట్టినా...నిత్యం వారికే అన్యాయం జరుగుతోంది. వారినే యాజమాన్యాలు చులకన చేస్తున్నాయి. ఏటా మేడేలు జరుపుకుంటున్నా స్వేదం చిందిస్తున్న కార్మికులను ఇంకా బానిసలుగా చూస్తున్న ఘటనలు కోకొల్లలు. ముఖ్యంగా కార్పోరేట్ రంగం విస్తరించిన తరవాత కార్మికుల జీవితాలకు, జీతాలకు విలువ లేకుండా పోయింది. ప్రధానంగా పనిదినాలు, పనిగంటలు అన్నవి మృగ్యం అయ్యాయి. నిబంధనల మేరకు అనే పద్ధతి పోయింది. కంపెనీల నిబంధనల మేరకు పనిచేయాల్సి వస్తోంది.

కార్మికచట్టాలు అన్నీ చూడడానికి ఉన్నా, అమలు మాత్రం కావు. ఏవైనా ఫిర్యాదులు చేసినా పట్టించుకోరు. ఇకపోతే శ్వేదం చిందిస్తూ మిద్దెలు,మేడెలు కడుతున్నా..వారికి కనీసం గూడు ఉండడం లేదు. వారి పిల్లలకు చదువుసంధ్యా దక్కడం లేదు. వ్యవసాయం నుంచి అన్నిరంగాల్లో వారి చెమట లేకుండా ఏ పనీ జరగడం లేదు. సర్వసంపదలు సృష్టించే శ్రామికవర్గం అన్నది గుర్తింపు లేకుండా పోయింది. శ్రమజీవులు ప్రపంచ వ్యాప్తంగా తమ సత్తా ఏమిటో చాటారు.కార్మికులు తమ స్వేదాన్ని రక్తంగా చిందించి లాభాలు తెచ్చి పెడుతున్నా, నేటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదు.ఎన్నో పోరాటాల ద్వారా కార్మిక హక్కులు సాధించుకున్నా.. నేటికీ అవి అమలు కావడం లేదు. 8 గంటల పని హక్కు కోసం ఆనాటి ప్రభుత్వాల మెడలు వంచి పని గంటల హక్కు సాధించారు. తమ హక్కుల సాధన కోసం వందలాది మంది ప్రాణాలు అర్పించారు. పని ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు ఉండడం లేదు. తమ డిమాండ్లపై నినదించిన వారిని తక్షణం ఉద్యోగాల నుంచి తొలగస్తున్నారు. ఉద్యోగాలు తొలగించినా... నోటీసులు ఇవ్వకున్నా కార్మిక సంక్షేమ శాఖ చూసీచూడనట్లుగా ఉంటోంది. ఇకపోతే మరీముఖ్యంగా ఆడవాళ్లు వేధింపులు ఎదుర్కోవాల్సి వస్తోంది. తమపై అధికారులు వారిని సెక్స్ బానిసలుగా చూస్తున్నారు. ఇది చాలా తీవ్రమైన విషయం దీని ఇంకా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే కార్మికుల పిల్లలకు విద్యా,ఉద్యోగ సౌకర్యాల కల్పన లేదు. వారికి ఆరోగ్య సమస్యలపై పెద్దగా స్పందించడం లేదు. అలాగే అర్ధాంతరంగా కంపెనీలను, సంస్థలను మూసేసి కార్మికులు నోట్లో మట్టికొడుతున్నా కార్మిక చట్టాలు పనిచేయడం లేదు. నేటికీ ఇంకా ఫ్యూడల్ భావాల నుంచి యాజమాన్యాలు బయటపడడం లేదు. మారిన ప్రపంచ పటంలో మారుతున్న కాలంలో ఇంకా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు.

కార్మికులను అణచివేసేందుకు యాజమాన్యాలు కొత్తకొత్త పద్దతులను అనుసరిస్తున్నాయి. యాజమాన్యాలకు వత్తాసు పలికే బూర్జువా విధానాలను ప్రభుత్వాలు విడనాడాలి. అప్పుడే మేడేకు సార్థకత చేకూరుతుంది. పారిశ్రామికీకరణ తరవాత కూడా మార్పులు రావడం లేదు. కార్మికులకు హక్కులు లేకుండా చేస్తున్న యాజామన్యాలకు అనుగుణంగా చట్టాలు తీసుకుని రావడం దారుణం. ఈ పరిస్థితులనుంచి బయటపడాలి. పక్కాగా శ్రామిక చట్టాలు అమలు చేసి వారికి అండగా నిలవాలి. కార్మిక హక్కులు, పోరాటాలు, త్యాగంతోనే సాధ్యం అయ్యాయి. కానీ ప్రభుత్వాలు కార్పోరేట్ కంపెనీల మోచేతి నీళ్లు తాగుతూ..కార్మికులకు ద్రోహం చేస్తున్నాయి. ఇవాళ మనం చూస్తున్న ఈ ప్రపంచం, అభివృద్ధి అంతా కూడా కార్మికుల శ్వేదం చిందిస్తేనే సాధ్యం అయ్యిందన్న విషయం మరచిపోతున్నాం. కార్మికవర్గం లేకుంటే తమకు పురోగతి లేదన్న భావనలో లేరు. పారిశ్రామిక విప్లవం ప్రారంభదినాల్లో కార్మికులను బానిసల వలే పని చేయించారు. కార్మికులు రోజుకు 16 నుంచి 20 గంటల వరకు పని చేసేవారు. అయితే చైతన్యం పెరగడంతో మెల్లగా 19వ శతాబ్దం ప్రారంభం నుంచి కార్మికులు తిరుగుబాట్లు ప్రారంభించారు. ఆనాడు కార్మికులకు ఎటువంటి భద్రత గానీ, సౌకర్యాలు గాని వుండేవి కాదు. ఫ్యాక్టరీల్లో గాలి, వెలుతురు సౌకర్యాలు మృగ్యం. కార్మికులకు యంత్రాల నుండి రక్షణ లేదు. తరచుగా ప్రమాదాలకు గురై మరణించే వారు. కార్మికులు అమానుష శిక్షలకు గురవుతుండేవారు. కార్మికులు తమ పీడనకు వ్యతిరేకంగా యంత్రాలను ధ్వంసం చేసేవారు. ఈ విధ్వంసకాండ బ్రిటన్లో ప్రారంభమైంది. యంత్రాలను విచ్ఛిన్నం చేసేవారికి మరణశిక్ష విధిస్తూ బ్రిటన్లో చట్టం చేసారు. ఈ దుస్థితి నుంచి బయట పడడానికి పోరాటం సల్పడం ఒక్కటే మార్గమని కార్మికవర్గం అర్థం చేసుకుంది. కార్మిక వర్గం చైతన్యవంతంగా వున్న దేశాల్లో ట్రేడ్ యూనియన్ల నిర్మాణం ప్రారంభ మైంది. 1806లో అమెరికాలోని ఫిలడెల్ఫియా కార్మికులు సమ్మె చేశారు. ఫిలడెల్ఫియా నగరంలో 'మెకానిక్స్ యూనియన్' పేరుతో కార్మిక సంఘాన్ని స్థాపించారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో కార్మికులు సంఘాలను నిర్మించుకొని పోరాటాలు సాగించారు. ట్రేడ్ యూనియన్ల మహత్తర శక్తిని చూసి పాలకులు హడలెత్తిపోయారు. 1886 చికాగో కార్మికుల పోరాటం,884 అక్టోబర్లో అమెరికా, కెనడాల ఆర్గనైజ్ ట్రేడ్ అండ్ లేబర్ యూనియన్ల నాలుగవ మహాసభ జరిగింది. 1886 మే నుండి 8 గంటల పని చట్టబద్ధమైన పనిదినంగా వుంటుందని తీర్మానం చేసింది. మే 1వ తేదీన సమ్మె చేయాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చింది. 'మనిషి జీవితంలో రోజులో 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల దినచర్య' అనే శాస్త్రీయ పద్ధతి కోసం పోరాడాలని నిర్ణయించారు. ఈ పిలుపుకు అశేషమైన స్పందన వచ్చింది. వేలాది మంది కార్మికులు అనేక సంస్థలు '8 గంటల పని దినం' కోసం మే1వ తేదీన సమ్మెలో పాల్గొన్నారు. 1889లో ప్యారిస్లో జరిగిన సోషలిస్టు ఇంటర్నేషనల్ మొదటి కాంగ్రెస్ మేడేను అంతర్జాతీయ కార్మికదినంగా అమలు చేయాలని తీర్మానాన్ని రూపొందించింది. అప్పటి నుంచి మేడేను అధికారికంగా కార్మికలోకం జరుపుకుంటోంది. ఆతరవాత జరిగిన పరిణామాల నేపథ్యంలో కార్మికవర్గ కార్యక్రమాలు బాగా పెరిగాయి. ఈ అనుభవాను గుర్తించినా రానురాను ఈ ఆధునిక యుగంలో కార్పోరేట్ కంపెనీలన్నీ ప్రభుత్వాలతో కుమ్మక్కయి కార్మికులను అణచి వేస్తున్నారు. ఈ క్రమంలో మరో కార్మికోద్యమానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ప్రభుత్వాలు మేల్కొని అప్రమత్తంగా ఉండకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదు.

# ఊరువదిలి..ఉపాధికోసం పరుగు

**పట్టణాల్లో భవన కార్మికులుగా జీవనం - హోటళ్లు, పెట్రోల్ బంకుల్లో వెట్టిచాకిరి**



విజయనగరం జిల్లా పేరు చెప్పగానే కార్మికులు, వలసలు గుర్తుకు వస్తాయి. జిల్లాలో ఏ గ్రామానికి వెళ్లినా వలస బాధితుల దయనీయ గాథలు వినిపిస్తారు. ఊరిలో పనిలేక ఉపాధి దొరక్క వలస పోతున్నారని, అక్కడ ఆరేడు మాసాలు మట్టి పనులు చేసి, కొద్దిగా డబ్బులు కూడబెట్టుకొని ఊరికి తిరిగి రావడం గ్రామంలో ఆనవాయితీ. ఉపాధిహామీ పథకం ద్వారా ఒక కుటుంబానికి ఏడాదికి కూడా కనీస వేతనం అమలు కావడం లేదు. ఈ నేపథ్యంలోనే జిల్లాలో రోజురోజుకీ వలసలు పెరుగుతున్నాయి. ఎక్కువమంది గ్రామంలో పనిదొరక్క వలస పోతున్నారని అనేక కుటుంబాల వారు చెబుతున్నారు. జిల్లాలో వలసల నివారణకు తగిన చర్యలు తీసుకోక పోవడంతో ఉపాధి కోసం అనేక కుటుంబాలు ఊరొదిలి వెళ్లారు. ఇల్లు గడవక అనేక కుటుంబాలు పొట్టచేత పట్టుకుని పట్టణాలకు వలస పోయాయి. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన పిల్లలను ఇళ్లకు కాపలా పెట్టి, ఉపాధి కోసం ఊరి వదిలిపోతున్న కుటుంబాలు కనిపిస్తాయి. ఉపాధిహామీ పథకం అమల్లో ఉన్నా తగిన ఆదరణ లేక జిల్లాకు వలసల బెడద పట్టుకుంది. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు వంటి పట్టణాల్లో పనుల కోసం వెళ్లి, అక్కడ భవన నిర్మాణ కార్మికులుగానో, ఇటుకల తయారీ బట్టీల్లోనో, ఇతర పనుల్లో కూలీలుగా పనిచేస్తున్నవారు అధికం. ఇలా జిల్లాలో ఏ మూలకు వెళ్లినా వలస బాధితులు తారసపడుతూనే ఉంటారు. వర్షపాతం బాగానే ఉన్నా, సాగునీటి ప్రాజెక్టులు లేక జిల్లాలో వ్యవసాయ పనులు రోజురోజుకు కనుమరుగవుతున్నాయి. మరోవైపు వ్యవసాయంలో యాంత్రికరణ పెరగడం, పంట భూములన్నీ రియల్ఎస్టేట్గా మారిపోవడంతో వ్యవసాయాధారిత జిల్లాగా పేరొందిన విజయనగరం ప్రస్తుతం వలసల జిల్లాగా మారి పోయింది. దీనికి తోడు జిల్లాలో జ్యూట్, ఫెర్రోఎల్లాయిస్ పరిశ్రమలు మూతబడి వేలాది కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ నేపథ్యం లోనే జిల్లాలో గజపతినగరం, మెంటాడ, దత్తిరాజేరు, బాడంగి, తెర్లాం మండలాల్లో అత్యధిక కుటుంబాలు ఏటా వలస పోతున్నాయి. ఏడాదిలో ఆరేడు నెలలు పనులు చేసి, నాలుగు రూపాయలు పోగేసుకుని సొంత ఊళ్లకు రావడం పరిపాటిగా మారింది. కొంతమంది అక్కడే స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఒక్క మైదాన ప్రాంతాలే కాదు. ఇటీవల ఉపాధి లేక ఏజెన్సీలోనూ వలసలు పెరిగాయి. డిగ్రీలు, పీజీలు చేసిన గిరిజన యువతకు ఉద్యోగావకాశాలు లేకపోవడంతో పట్టణాలకు వలసపోయి హోటళ్లలో వెయిటర్లు గానూ, క్లీనింగ్ బారులగానూ పనులు చేసేవారు. కొన్నిసార్లు అక్కడ జరిగిన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయి కన్నవారికి అనాథలుగా మార్చేస్తున్న ఘటనలు ఉన్నాయి. ఈ పరిస్థితులు మారాల్సి ఉంది. స్వగ్రామంలోనే ఉపాధి దక్కేలా చూడాలని కోరకుంటున్నారు.

## ఎండల్లో ఉపాధి కార్మికులు అవస్థ...

**కూలీలకు కనీస సౌకర్యాలు సున్నా.. కూలీ గిట్టకున్నా తప్పని పని**

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్లోనూ ఎండలు తారెత్తిస్తున్నాయి. వడగాలులు ఉధృతంగా వీస్తున్నాయి. వేసవి తీవ్రత, వడగాల్పులతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. ఇళ్లకే పరిమితమైన ప్రజలు ఇప్పుడు ఎండలతో ఇంటినుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాల్లో ఉపాధి హామీ కార్మికులు ఎండలోనే పనులు చేస్తూ శ్రమను స్వేదంగా చిందిస్తున్నారు. వ్యవసాయ కార్మికుల వలసలను నివారించేందుకు వీలుగా ఈ ఏడాది వారికి కనీస పనిదినాలను కల్పించాలన్న లక్ష్యంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నా ప్రత్యేక వసతులేమీ కల్పించడం లేదు. కూలీల రక్షణ చర్యలు తగిన రీతిలో లేవు. ప్రధానంగా మెడికల్ కిట్లు అందుబాటులో లేవు. ఎవరైనా ప్రమాదానికి గురైనా, వేసవి తీవ్రతకు పడిపోయినా ప్రథమ చికిత్స చేసేందుకు తగిన జాగ్రత్తల్లేవు. పంట కాల్వల పనులు ఎక్కువగా చేయిస్తున్నారు. మళ్లీ ఎండలో వెళ్లి ఎండలో పనులకు రావడం కష్టంగా ఉందని కూడా కూలీలు వాపోతున్నారు. అధికారులు ఇచ్చే కొలతల ప్రకారం పనులు చేయడం కష్టంగా ఉంది. పలుగులతో కాల్వలను తవ్వేందుకు ప్రయత్నించగా చాలా మంది మహిళా కూలీలు చేతులు బొబ్బలు ఎక్కుతున్నాయి. ఎండ తీవ్రతకు పలుగులు కూడా కాలిపోతున్నాయని మధ్యాహ్నం మూడు గంటల సమయంలో వీటిని పట్టుకుని తవ్వకాలు నిర్వహించలేకపోతున్నామని మహిళా కూలీలు వాపోతున్నారు. మజ్జిగ, మంచినీళ్ల పంపిణీ అంతంత మాత్రంగానే ఉంది. తాగునీటిని కార్మికులు వారి ఇళ్ల నుంచే తీసుకువెళు తున్నారు. వేతనాలు ప్రతి రెండు వారాలకు ఒకసారి చెల్లించాల్సి ఉండగా ఆరేడు వారాలకు కూడా కొన్ని ప్రాంతాల్లో వేతనాలు రావడం లేదని కార్మికులు చెబుతున్నారు. పనులు జరిగే ప్రదేశాల్లో విశ్రాంతి కోసం టెంట్లు వేయాలన్న నిబంధనలు ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వడదెబ్బ తగిలి ఉపాధి కూలి మృతి చెందినా కనీస సౌకర్యాల కల్పనలో జిల్లా యంత్రాంగం పట్టించు కోవడం లేదు. ఉపాధి కూలీల రక్షణ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

# సింగరేణి కార్మికుల శ్రమదోపిడీ


**కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుకు డిమాండ్**

**కొత్తగూడెం, ఏప్రిల్ 30 :** మేడే అనగానే తెలంగాణలో సింగరేణి, ఆర్టీసీ కార్మికులే గుర్తుకు వస్తారు. అనేక సంస్థలు ఉన్నా ఈ రెండు సంస్థల్లో కార్మికులకు ఇంకా న్యాయం జగాల్సి ఉంది. శ్రమదోపిడీకి గురవుతున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసి ఆ వ్యవస్థనే రద్దు చేస్తామని ఇచ్చిన హామీ అమలు చేసి వారి సంక్షేమంపై దృష్టి పెట్టాలి. శ్రమదోపిడీకి గురవుతున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులను ఆదుకుని వారికి ఉద్యోగ భరోసా కల్పించాలి. కేంద్ర ప్రభుత్వంతో సమానంగా ఉద్యోగులకు వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారు కనుక కోల్ ఇండియాలో జరిగిన ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయాల్సి ఉంది. ప్రధానంగా సింగరేణి కార్మికుల వల్లనే ఇవాళ బొగ్గు ఉత్పత్తి జరిగి విద్యుత్ రంగానికి కీలక భూమికను నిర్వహిస్తున్నారు. వీరు లేకుంటే థర్మల్ పవర్ లేదన్నది గుర్తించాలి. వృత్తిగతంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందులో ఆరోగ్య సమస్య అతి ప్రధానమైనది. బొగ్గుబావుల్లో దిగి తమ ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గును వెలికి తీస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారి పోరాటం మరువలేనిది. ప్రపంచ కార్మిక దినోత్సవం స్ఫూర్తితో కార్మికులు మరింతగా ఉత్పత్తి క్షేత్రంలో పనిచేసేలా ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది. సింగరేణి యాజమాన్యం వేతన ఒప్పందాలను, కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మిక హక్కులను కాలరాస్తుందన్న విమర్శలు ఉన్నాయి. అలాంటివి లేకుండా ఆదాయ వనరుగా ఉన్న కార్మికులను ఆదుకోవాల్సి ఉంది. కోల్ బెల్ట్లో గెలిచిన ఎంపీలు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందు నిలబడాలి. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సి ఉంది. సింగరేణిలో కొత్త బావులు విస్తరస్తామని, ఉపాధి పెంచుతామని, కార్మిక హక్కుల కాపాడుతామని ఇచ్చిన హామీలు అమలు కావాల్సి ఉంది.అలాగే వారసత్వ ఉద్యోగాలు ఇంకా అందని ద్రాక్షగా మిగిలింది. సింగరేణిలో పనిచేసి బయటకు వచ్చిన కార్మికులు మళ్లీ ఏ పనీ చేయలేని స్థాయిలో నిసత్తువ కలిగి ఉంటారు. వారిని ఉత్పాదక శక్తిగా గుర్తించి ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఉదారంగా వ్యవహరించి ఆదుకోవాలి. కొత్త బొగ్గుబావుల విస్తరణతోనే ఉద్యోగాలు సృష్టించ బడతాయి. అప్పుడే సింగరేణి మనుగడ కొనసాగుతుంది. కార్మికుల సంక్షేమంపై సింగరేణి యాజమాన్యం దృష్టిసారించాలి. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి పెరుగుతుందని గుర్తించాలి. ఇప్పటికైనా సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది. పాలకులు సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కార్మికులు కోరుకుంటున్నారు. కోల్ ఇండియా ఒప్పందాలను అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక విధానాలను యాజమాన్యం విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.





## వ్యసనం అనర్థ హేతువు



**తిరుమల, ఏప్రిల్ 30 :** సోమరిని ఎవ్వరూ ఏమీ చేయలేరు. కష్టపడే తత్వం లేని వారిని దేవుడు కూడా ఆదుకోలేడు. ఎవరో వస్తారని ఏదో చేస్తాని భ్రమలో మునిగిపోతూ కర్తవ్యాన్ని మరచే మనిషిని దేవుడు కూడా బాగుపరచలేడు.మనిషికి భాగ్యదాయక క్షణాలు ఎప్పుడో కానీ రావు. అలా వచ్చినవాటిని చక్కగా ఉపయోగించు కొనేవాడికి జీవితం ఆనంద బృందావనం అవుతుంది. సత్యం కఠినంగానే ఉంటుంది. మనిషి సత్యవచస్సులోని ఆంతర్యాన్ని తెలుసుకొని ఆచరిస్తే, ఆ కఠినవచస్సు అమృతమయం అవుతుంది. అనేక వ్యసనాలకు మనిషి బానిస అవుతాడు. అలాంటివాడికి వ్యసనాలను మానుకొమ్మని చెప్పే మాటలు రుచించవు. నిప్పుల్లోకి దూకే మిడతకు ఆ నిప్పు కాల్చివేస్తుందనే సత్యం తెలియదు. అలాగే వ్యసనాలకు లోనైన మనిషికి వాటి పర్యవసానం ఎలా ఉంటుందో తెలియదు. వ్యసనపరుడికి తాత్కాలికంగా లభించే ఆనందం, సుఖమే నచ్చుతాయి. అందుకే వ్యసనపరులు వ్యసన పరులతోనే సహవాసం చేస్తారు. మంచివాళ్లు చెప్పే మాటలు వారి చెవులకు శూలాల్లా గుచ్చుకొంటాయి. గాడిదకు గంధం వాసన తెలియనట్లు, పందికి పరమాన్నపు రుచి తెలియనట్లే వ్యసనపరుడికి హితవచన మహిమ తెలియదు. మనిషి బాగుపడాలంటే పెద్దలపట్ల భయమైనా ఉండాలి, లేదా మంచి విషయాలపై భక్తి అయినా ఉండాలి. భయం కాని, భక్తి కాని లేని మనిషి తెగిన గాలిపటంలా ఎక్కడ పతనమవుతాడో ఎవరికీ తెలియదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న చందంగా, మనిషి అధోగతిపాలైన తరవాత జ్ఞానోదయమైనా చేయగలిగిందేమీ ఉండదు.

- గోడకూలి ఏడుగురు భక్తుల మృతి
- నిజరూప దర్శనం కోసం వచ్చి మృత్యువాత
- భారీ వర్షంతో తడిసిన గోడ కూలడంతో ప్రమాదం
- సహాయక చర్యలను పర్యవేక్షించిన మంత్రులు
- మృతదేహాలు కెజిహెచ్‌కు తరలింపు
- క్షతగాత్రులకు ఆస్పత్రుల్లో చికిత్స

# అప్పన్న సన్నిధిలో అపశృతి





**విశాఖపట్నం, ఏప్రిల్30:** సింహాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. చందనోత్సవం వేళ అప్పన్న సన్నిధిలో అపశృతి చోటుచేసుకుంది. రూ. 300 టికెట్ కౌంటర్ దగ్గర గాలి, వానకు గోడ కూలిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు భక్తులు మృతి చెందారు. మరో 10 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. శిథిలాల కింద మరికొందరు ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. సంఘటన ప్రదేశానికి చేరుకున్న సహాయకసిబ్బంది ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సహాయక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న హోంమంత్రి అనిత, జిల్లా కలెక్టర్ పరిస్థితిని సమీక్షించారు. వెంటనే మృతదేహాలను కేజీహెచ్ ఆస్పత్రికి తరలిస్తున్నారు. సింహాచలం చందనోత్సవం వేళ భారీ వర్షం కురియడంతో గోడ కూలింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందారు. ప్రసాదం స్కీం కింద అక్కడ గోడ నిర్మించారు. అక్కడ అభివృద్ధి పనులు చేస్తున్నారు. అందులో భాగంగా గోడ కట్టారు. ఆ గోడ పక్కనుంచే రూ. 3 వందల టిక్కెట్ లైన్ ఉంది. బుధవారం తెల్లవారుజాము 2:30 గంటల సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో గోడ కూలింది. ఆ ప్రక్క నుంచి క్యూ లైన్ నుంచి వెళుతున్న భక్తులపై గోడ పడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఏడుగురు మృతి చెందినట్లు- సమాచారం. క్షతగాత్రుల తరలింపుకు 17 అంబులెన్సులు ఏర్పాటు చేశారు. సహాయక చర్యలు కొనసాగు తున్నాయి. వరాహ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనమిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఇప్పటికే భారీ ఎత్తున సింహగిరికి పోటెత్తారు. వేకువ జామున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం స్వామివారి దేహంపై ఉన్న చందనాన్ని వెండి బొరిగెలతో అత్యంత సున్నితంగా వేరుచేశారు. నిజరూపంలోకి వచ్చిన స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించారు. వైదిక కార్యక్రమాల అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులకు నిజరూప దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి తొలి చందనాన్ని సమర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరఫున రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, తితిదే పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం 3 గంటల నుంచి 6 గంటల వరకు ప్రొటోకాల్, అంతరాలయ దర్శనాలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో ఏడుగురు మృతి చెందారు. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సింహాచలంలో భారీ వర్షం కురిసింది. దీంతో సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కూలింది. వెంటనే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హోంమంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారు. మృతదేహాలను విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరిలో సాఫ్ట్‌వేర్ దంపతులు పిల్లా ఉమామహేశ్వరరావు, శైలజ, ఆమె తల్లి పైలా వెంకటరత్నం, మేనత్త గుజ్జరి మహాలక్ష్మి ఉన్నట్లు నిర్ధరించారు. వీరంతా విశాఖపట్నం నగరానికి చెందిన వారు. మృతుల వివరాలు.. ఇలా వున్నాయి. పత్తి దుర్గాస్వామి నాయుడు (32), మాచవరం, తూర్పుగోదావరి జిల్లా, ఎడ్ల వెంకటరావు (48) అడవివరం, విశాఖపట్నం, కుమ్మపట్ల మణికంఠ (28), మాచవరం, తూర్పు గోదావరి జిల్లా, గుజ్జరి మహాలక్ష్మి (65), హెబీ కాలనీ, వెంకోజీ పాలెం, విశాఖపట్నం, పైలా వెంకటరత్నం (45), ఉమానగర్, వెంకోజీ పాలెం, విశాఖపట్నం, పిల్లా ఉమామహేశ్ (30), చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం, పిల్లా శైలజ (26) చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం.

## సింహాచలం ఘటనపై పవన్ తదితరుల విచారం

### ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్న లోకేశ్



**అమరావతి,ఏప్రిల్30:** సింహాచలంలో గోడ కూలిన ఘటనలో ఏడుగురు భక్తులు మృతిచెందినట్లు- తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. చందనోత్సవ సమయాన ఈ ఘటన చోటుచేసుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో జనసేన పార్టీ పోస్ట్ చేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. విశాఖపట్నం జిల్లా అధికారుల నుంచి ఈ ఘటన వివరాలు తెలుసుకున్నాను. భారీ వర్షాల మూలంగా గోడ కూలిందని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించానని పవన్ పేర్కొన్నారు. సింహాచలం ఆలయం వద్ద జరిగిన దుర్ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని మంత్రి నారా లోకేశ్ విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో గాయపడిన వారికి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటు-ంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని వివరించారు. సింహాచలం దుర్ఘటనపై భాజపా ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్యూలైన్‌లో ఉన్న ఏడుగురు మృతిచెందడం బాధాకరమన్నారు. చందనోత్సవ సమయాన ఘటన జరగడం దురదృష్టకరమంటూ.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సింహాచలం ప్రమాదంపై స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మంత్రులు కొల్లు రవీంద్ర, సంధ్యారాణి, ఆనం రామనారాయణరెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి, నారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## 72 గంటల్లో ప్రాథమిక నివేదిక ఇవ్వండి

- సింహాచలం ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి
- ఘటనపై మంత్రులు ,అధికారులతో టెలికాన్ఫరెన్స్
- సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశం
- మృతుల కుటుంబాలకు 25లక్షల పరిహారం ప్రకటన
- ప్రమాదంపై విచారణకు ముగ్గురు సభ్యులతో కమిటీ
- 78 గంటల్లో నివేదిక ఇవ్వాలని సిఎం ఆదేశం



**అమరావతి, (నినాదం):** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలచివేసిందన్నారు. భారీ వర్షాలతో గోడ కూలడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అక్కడి పరిస్థితిపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో మాట్లాడినట్లు చెప్పారు. గాయపడిన వారికి చికిత్స అందించాలని ఆదేశించామన్నారు. సహాయకచర్యలపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి కేజీహెచ్‌కు వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు పోలీసులు భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. మరోవైపు సింహాచలం ఘటన పై మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు, గాయపడిన వారికి రూ.3లక్షల చొప్పున పరిహారం అందజేయాలని సీఎం ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో మంత్రులు అనిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవస్థాన అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రమాదం జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయంపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆయన ఆదేశించారు. మరోవైపు గోడ కూలిన ప్రదేశంలో శిథిలాలను వెంటనే తొలిగించి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. సింహాచలం ఘటనపై ఉండవల్లిలోని నివాసంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి డీజీపీ, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఘటన జరిగిన తీరు, బాధితులకు అందుతున్న సాయంపై అధికారులు సీఎంకు వివరించారు. దీనిపై విచారణకు ముగ్గురు ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ-లో పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఈగల్ చీఫ్ ఆకె రవికృష్ణ, ఇరిగేషన్ శాఖ ఇంజినీరింగ్ ఇన్‌చీఫ్ వెంకటేశ్వరరావును సభ్యులుగా చేర్చారు. 72 గంటల్లో ప్రాథమిక నివేదిక అందజేయాలని కమిటీని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## క్షతగాత్రులకు మంత్రి అనిత పరామర్శ

### మృతుల కుటుంబాలకు కోటి పరిహారం డిమాండ్



**విశాఖపట్టణం,ఏప్రిల్30:** సింహాచలం అప్పన్న సన్నిధిలో గోడ కూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన ఘటనతో పలు కుటుంబాల్లో విషాదం నెలకొంది. ఇక కేజీహెచ్ ఆస్పత్రిలో బాధిత కుటుంబాలను హోంమంత్రి అనిత పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.కోటి పరిహారం ప్రకటించాలని బాధిత కుటుంబాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లాడారు. బాధిత కుటుంబాలు రూ.కో టి నష్టపరిహారం అడుగుతున్నారని తెలి పారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చం ద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. మృతుల కుటుంబాలకు న్యాయం జరిగేలా జిల్లాల్లోని ఎమ్మెల్యేలమంతా బాధ్యత తీసు కుంటామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభు త్వం రూ.25 లక్షల పరిహారం.. కుటుం బంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని చెప్పిం దని తెలిపారు. అంతేకాకుండా పిల్లల్ని ప్రభు త్వపరంగా చదవిస్తామని హామీ ఇచ్చారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి బాధిత కుటుంబాలకు అప్పగిస్తామని తెలి పారు. గోడ కూలిన ఘటనలో రాష్ట్ర ప్రభు త్వం కమిటీ-వేసిందని.. 72 గంటల్లో నివే దిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని అనిత హెచ్చరించారు.

## ఏపీసీసీ కార్యాలయం వద్ద హైటెన్షన్

**విజయవాడ, ఏప్రిల్ 30:** ఏపీసీసీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఏపీసీసీ కార్యాలయానికి బీజేపీ నేతలు దూసుకురావడంతో హైటెన్షన్ నెలకొంది. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో ప్రధాన మంత్రి మోదీపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. షర్మిల వ్యాఖ్యలు కమలం పార్టీ నేతలు తప్పుబట్టారు. ఈ క్రమంలో షర్మిల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బైఠాయించి ధర్నా చేస్తున్నట్లు తెలుసుకున్న బీజేపీ నేతలు అక్కడకు చేరుకున్నారు. కొంతమంది బీజేపీ నేతలు, కార్యకర్తలు ఏపీసీసీ కార్యాలయానికి చేరుకుని షర్మిలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మోదీపై చేసిన వ్యాఖ్యలకు షర్మిల క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ నేతలు నినాదాలు చేయడంతో కాంగ్రెస్ నేతలు నేతలు ప్రతినినాదాలు చేశారు. బీజేపీ , కాంగ్రెస్ పార్టీ నేతల పోటీపోటీ నినాదాలు అక్కడ ఉద్రిక్తత నెలకొంది. తీవ్ర ఆగ్రహంతో ఉన్న బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యాలయంపై కోడిగుడ్లతో దాడి చేశారు. పరిస్థితి అదుపు తప్పుతున్నట్లు గుర్తించిన పోలీసులు వెంటనే వారిని అడ్డుకున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఇరు వర్గాలను కలువకుండా పోలీసులు అడ్డుపడ్డారు. కాంగ్రెస్ కార్యాలయంలోకి వెళ్లబోయిన బీజేపీ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.


## అందాల పోటీలను అంతా వ్యతిరేకించాలి

### స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దన్న నారాయణ

**తిరుపతి,ఏప్రిల్30:** హైదరాబాద్‌లోఅందాల పోటీలతో స్త్రీలను అవమానించరాదని, ఈ పోటీలను అందరూ వ్యతిరేకిం చాలని సీపీఐ కార్యదర్శి నారాయణ అన్నారు. పవిత్రమైన స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దని అన్నారు. తిరుపతి జిల్లా గూడూరులో మేనకోడలకు చెందిన కావేరి ఫుడ్ ప్రొడెక్ట్ షాపును నారాయణ ప్రారంభించి మాట్లాడారు. తన మేనకోడలు పావని అందాల పోటీలో పాల్గొంటే ఫస్ట్ వస్తుందని ఛలోక్తులు విసిరారు. కానీ అలా చేయడం తప్పని.. పవిత్రమైన స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దని కోరారు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అందాల పోటీలు నిర్వహించడం అత్యంత బాధాకరం అన్నారు. ఈ పోటీలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. తన మేనకోడలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలి పది మందికి సేవ చేయాలన్న సంకల్పంతో స్వయం ఉపాధిని ఎంచుకుందని గుర్తుచేశారు. పది మందికి జీవనాధారం కల్పించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అందాల పోటీ- అంటే ఏంటి? స్త్రీ జాతిని నడిరోడ్డులో పెట్టి వేలం వేయడం కాదా? ఇది పద్ధతి కాదు.. స్వయం శక్తితో బతికేందుకు స్త్రీలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలని కోరారు. అందాల పోటీలు నిర్వహించే రేవంత్‌రెడ్డికి బుద్ధిలేదన్నారు. రూ.25కోట్లు ఖర్చు పెడుతున్నట్లు చెప్పుకోవడం అత్యంత పవిత్రమైన స్త్రీ జాతిని అవమానించడమేనన్నారు.

## రాత్రి గస్తీల్లో డ్రోన్

### - పోలీసుల అదుపులో పది మందికి కౌన్సెలింగ్




**తిరుపతి:** ఇప్పటి వరకు రాత్రి గస్తీల కోసం కేవలం బ్లూకోల్ట్స్, రక్షక్ పోలీసులు మాత్రమే రోడ్లపై తిరిగేవారు. అన్ని వీధులు, సందులు, గొందుల్లోకి వెళ్ళడానికి వీరికి సాధ్యపడే పని కాకుండా పోయింది. ఈ క్రమంలో రాత్రి గస్తీకి డ్రోన్ వినియోగించాలని ఎస్పీ హర్షవర్ధనరాజు భావించారు. దీనికిగాను అత్యంత శక్తిమంతమైన మ్యాట్రిక్ 4 థర్మల్ డ్రోన్ కెమెరా వినియోగించనున్నారు. ఇందులో భాగంగా సోమవారం అర్ధరాత్రి తిరుపతి, శివారు ప్రాంతాల్లో డ్రోన్ ఎగురవేసి రాత్రి పహారా కాశారు.

**అర్ధరాత్రి పోలీసుస్టేషన్‌లోకి చొరబడిన చిరుత..**

తద్వారా అనవసరంగా రోడ్లపై తిరుగుతున్న అకతాయిలు, కొందరు మందుబాబులను గుర్తించారు. అలా 10 మందిని అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇలా రాత్రి గస్తీల్లో డ్రోన్‌నూ భాగస్వామిని చేయనున్నారు. దీనికోసం తిరుపతినగరాన్ని మూడు జోన్లుగా విభజించారు. ఒక్కో జోన్‌లో ఒక్కో రాత్రి డ్రోన్ నిఘా ఉంచుతారు. ఇది అరకిలోమీటరుకు పైగా నింగిలోకి వెళ్లి.. మూడు కిలోమీటర్ల వ్యవధిలో కవర్ చేస్తుంది.

## జనసేన పార్టీ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు



**తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 30:** తనతో ఉన్న కొంత మంది నాయకులు తాను చనిపోవాలని కోరుకుంటున్నారంటూ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, జనసేన నేత బొలిశెట్టి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం తాడేపల్లిగూడెంలో బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తాను ఎన్డీఏ ఎమ్మెల్యేని.. తాను చనిపోతే ఉప ఎన్నిక వస్తే కొంత మంది ఎమ్మెల్యే అయిపోవాలని చూస్తున్నారంటూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరు త్యాగాల వల్ల తనకు ఎమ్మెల్యే సీటు రాలేదన్నారు.

మూడు పార్టీలు కలిసి తనకు మ్యాండేడ్ ఇచ్చాయని ఆయన గుర్తు చేశారు. తాను గెలిచిన తర్వాత తాడేపల్లిగూడెం నియోజకవర్గ ప్రజల కోసం పని చేస్తున్నానన్నారు. అధికారులను ఇబ్బంది పెట్టి.. వారిని బెదిరిస్తే సహించేది లేదని వారిని కాపాడుకుంటానని ఆయన స్పష్టం చేశారు. తాను చనిపోయిన తర్వాత మీరు ఎమ్మెల్యే అవ్వాలని కోరుకుంటున్నానన్నారు. తనకు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మండేట్ ఇస్తే తాడేపల్లిగూడెం ప్రజల వల్ల ఎమ్మెల్యేగా గెలుపొందానని చెప్పారు. ఎవరి దయ దక్షిణ్యాల వలన తాను గెలవలేదని తెలిపారు. మరో పిఠాపురం చేసేస్తానంటున్నారని.. తానేమీ చేతికి గాజులు తొడుక్కోలేదన్నారు. తాను స్థలాలు, పొలాలు పూడ్చ లేదని.. కానీ తనకు ఓట్లు వేసి గెలిచిపించిన ప్రజల కోసం తాను పని చేస్తున్నానంటూ ఆయన కుండ బద్దలు కొట్టారు. తెలుగుదేశం పార్టీలో ఏ కార్యకర్తను తాను ఇబ్బంది పెట్టలేదన్నారు. కానీ శాసన సభ్యుడిగా మాత్రం గౌరవం ఇవ్వండంటూ కూటమిలోని మిత్ర పక్ష పార్టీ నేతలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## దేశం గర్వించేలా అమరావతి నిర్మాణం


- అత్యుత్తమ రాజధానిగా నిలిచేలా అమరావతి
- మోడీ కార్యక్రమానికి భారీగా తరలిరావాలి
- పార్టీ శ్రేణులతో టెలి కాన్ఫరెన్స్‌లో బాబు

**అమరావతి,ఏప్రిల్30 :** రాష్ట్ర ప్రజలు గర్వంగా చెప్పుకొనేలా, దేశం గర్వించేలా రాజధాని అమరావతిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా అమరావతి నిర్మాణం కానుందని అన్నారు. ప్రధాని మోడీ సమక్షంలో 2న జరిగే అమరావతి పనుల పునఃప్రారంభానికి పెద్ద సంఖ్యలో తరలిరావాని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బూత్‌స్థాయి నేతలతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలతో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మే 2న అమరావతి పనుల పునః ప్రారంభానికి ప్రధాని మోదీ వస్తున్నారు. రూ.49,040 కోట్ల పనులకు ఆయన శంకుస్థాపనలు చేస్తారు. వీటితో పాటు- వర్చువల్ విధానం ద్వారా రాష్ట్రంలో డీఆర్‌డీవో, డీపీఐఐటీ, నాయ్, రైల్వే ప్రాజెక్టులకు మరో రూ.57,962 కోట్ల మేర శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుగుతాయి. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల ప్రజలు, యువత ఆకాంక్షలు నెరవేర్చేలా రాజధాని నిర్మాణం ఉంటుందని అన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అమరావతి నిర్మాణం ద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చన్నారు.. రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టు. వచ్చే మూడేళ్లలో అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం అని చంద్రబాబు అన్నారు. గత పాలకులు మూడు రాజధానుల ముసుగులో అమరావతిని నిర్వీర్యం చేశారు. రాజధాని రైతుల పోరాటానికి ఫలితం లభించింది. ఆర్థిక కష్టాలు ఎన్ని ఉన్నా.. పది నెలల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమతుల్యం పాటిస్తూ ముందుకు సాగుతాం. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తాం. అభివృద్ధి అమరావతికే పరిమితం కాదు.. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి జరుగుతుంది. విశాఖలో టీసీఎస్ రాకతో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయి. భోగాపురం విమానాశ్రయాన్ని శరవేగంగా నిర్మిస్తున్నాం. శ్రీసిటీలో ఎల్జీ కంపెనీ రూ.5వేల కోట్లు- పెట్టబడులు పెట్టనుంది. దేశంలో అత్యధిక పెట్టుబడులు మన రాష్ట్రానికే వస్తున్నాయని కూడా చంద్రబాబు నేతలకు తెలిపారు. సింహాచలంలో గోడకూలి ఏడుగురు భక్తులు చనిపోవడం పట్ల సీఎం చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనా స్థలానికి వెళ్దామనుకుంటే.. భక్తుల దర్శనాలకు అంతరాయం ఏర్పడు తుందనే అమరావతి నుంచి సమీక్షిస్తున్నట్లు చెప్పారు. ఉదయం నుంచి ఇతర కార్యక్రమాలన్నీ రద్దు చేసుకొని కేవలం ఈ ఘటనకు సంబంధించిన అంశాలను పర్యవేక్షిస్తున్నట్లు చంద్రబాబు నేతలతో అన్నారు. అలాగే, క్యాడర్‌ని నిర్లక్ష్యం చేయొద్దని పార్టీ నేతలకు సూచించారు. ప్రభుత్వానికి సంబంధించి ఏ కార్యక్రమం జరిగినా మూడు పార్టీల నేతలు తప్పనిసరిగా పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు. వచ్చే నెలలోనే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు ప్రారంభించనున్నట్లు- సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కష్టపడే కార్యకర్తలను గుర్తించేందుకు నామినేటెడ్ పదవులు భర్తీ చేసుకున్నామన్నారు. మహానాడు కడపలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఏ ఎన్నిక జరిగినా ఎన్డీయే గెలవాలని నేతలకు సూచించారు. సాక్షి మీడియాలో వస్తోన్న కథనాలపై సీఎం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైకాపా నేతలు చేసేవన్నీ తప్పులేనని.. ఆ పార్టీ చేసినన్ని తప్పులు మరెవరూ చేయలేదని మండిపడ్డారు. ఆ పత్రికలో ప్రచారం చేసినవన్నీ అసత్యాలేనని అసహనం వ్యక్తం చేశారు.య ప్రధాని మోడీ పర్యటన విజయవంతం చేయడంలో పార్టీ క్యాడర్ కృషి చేయాలన్నారు.

## ప్రధాని పర్యటన ఏర్పాట్లు పూర్తి..

### ఆ రెండే కీలకమన్న మంత్రి

**అమరావతి, ఏప్రిల్ 30:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఏపీలో పర్యటించనున్నారు. మే 2న అమరావతి పునర్నిర్మాణ పనులకు పీఎం శంకుస్థాపన చేయనున్నారు. రోడ్ షోతో పాటు బహిరంగ సభలో మోదీ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా సచివాలయం వెనుక ఏర్పాటు చేసిన ప్రధాని బహిరంగ సభ వేదిక వద్ద ఏర్పాట్లను ఈరోజు (బుధవారం) పురపాలక శాఖ మంత్రి నారా యణ , అధికారులు పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రధాని పర్యటన ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయన్నారు. ఈ సాయంత్రానికి మొత్తం ఏర్పాట్లు పూర్తవుతాయని తెలిపారు.



రవాణా, పార్కింగ్ ఎంతో కీలకమని చెప్పుకొచ్చారు. వర్షం వస్తే పార్కింగ్‌కు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయం చూడాలని సీఎం చంద్రబాబు సూచించినట్లు తెలిపారు. దీనిపై పోలీస్ అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. 3000 బస్సులు, 1000 కార్లకు పార్కింగ్ ఏర్పాట్లు ముందుగా చేశారన్నారు. ఈ సభకు 5 లక్షల పైగా జనాభా వచ్చే అవకాశం ఉండటంతో పార్కింగ్‌కు మరిన్ని ప్రాంతాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. 6500 – 7000 బస్సులు, 3000 కార్లకు పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రోటోకాల్‌ప్రకారంఅందరికీఆహ్వానంపలుకు తున్నామన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్తున్నాయనిమంత్రినారాయణ పేర్కొన్నారు.

**సింహాచలం ఘటనపై సీఎం, డిప్యూటీ సీఎం దిగ్భ్రాంతి..**

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా నోడల్ అఫిసర్ వీర పాండ్యన్ ఏబీఎన్‌తో మాట్లాడుతూ.. ఇతర జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆహారం..మంచినీరు అన్ని బస్సు ల్లో అందిస్తామని తెలిపారు. సభా ప్రాంగణం లోకి వాటర్ బాటిల్ అనుమతించరని.. కేవలం సెల్ ఫోన్ ఒక్కటే అనుమతిస్తారని చెప్పారు. సభ జరిగే ప్రాంతంలో మంచి నీరు అందిస్తారని.. బాటిళ్లు తీసుకు రాకూడదని తెలిపారు. పార్కింగ్‌కు సంబంధించి కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయని వీర పాండ్యన్ వెల్లడించారు.

కాగా.. ప్రధాని మోదీ అమరావతి సభకు వచ్చేవారి కోసం ఇప్పటికే అధికారులు రూట్ మ్యాప్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. సభకు చేరుకునేందుకు ఆరు మార్గాలను ఏర్పాటు చేశారు. ఉమ్మడి కృష్ణా- గుంటూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాల నుంచి సభకు వచ్చేవారి కోసం 2400 బస్సుల ఏర్పాటు చేశారు. ఆరు చోట్ల ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు కల్పించారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి కరకట్ట మీదగా సభా ప్రాంగణం వరకు వీఐపీ మార్గం కల్పించారు.వెస్ట్ బైపాస్ నుంచి కూడా సభా స్థలికి చేరుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. సభకు హాజరయ్యే వారికి, వీఐపీల కోసం వేరువేరుగా పార్కింగ్ స్థలాలను కేటాయించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వేధింపులు

### వారి సమస్యలు తీర్చాలి

**గుంటూరు,ఏప్రిల్30:** గ్రామ పంచాయతీల్లో అనేక ఏళ్ల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల్ని కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. గ్రామాల్లో రోడ్లు శుభ్రం చేయటం, మలినాలు తొలగించటం, మంచి నీటి సరఫరా, వీధి దీపాల రిపేర్లు తదితర విభాల్లో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న వర్కర్లను ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని యూనియన్ నాయకులు అన్నారు. ఏనాటికైనా తమ ఉద్యోగాలు రెగ్యులరైజ్ అవుతాయని ఆశగా ఉన్న వారికి ప్రతి ఏటా నిరాశే ఎదురవుతుందన్నారు. మేడే రోజు ఘనంగా ఉపన్యాసాలు ఇస్తున్న నాయకులు కార్మికులను మాత్రంపట్టించుకోవడం లేదన్నారు. పాలక పార్టీలు ఎన్నికల్లో రెగ్యులరైజ్ చేస్తామని వాగ్దానం చేసి ఎన్నికల తర్వాత హామీలు గాలికొది లేస్తున్నారని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నాయని, కరెంటు బిల్లులు పెరుగుతున్నాయని, కానీ వర్కర్ల వేతనాలు మాత్రం పెరగట్లేదన్నారు. పంచాయతీరాజ్ కమిషనర్ పంచాయతీ కార్మికులకు అభద్రత లేకుండా చర్యలు తీసుకోవాలనిజిల్లాల కలెక్టర్లు, డిపిఓలకు ఆదేశాలు ఇచ్చినా ఇప్పటి వరకూ అవి ఆచరణ రూపం దాల్చలేదన్నారు. జిల్లాలో బకాయి వేతనాలు ఒకేసారి ఇవ్వట్లేద న్నారు. కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేని యెడల పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు.

## అనంతపురంలో ఘరానా మోసం

- సిఐని అంటూ కిరాణా షాపు యజమానికి బెదరింపు
- సరుకులు తీసుకుని డబ్బులు ఇవ్వకుండా ఉడాయింపు

**అనంతపురం,ఏప్రిల్30:** అనంతపురంలో కొత్తరకం మోసం వెలుగు చూసింది.. కారులో సీఐ సార్ ఉన్నారంటూ చెప్పి కిరాణా షాపులో దుండగులు సరుకులు ఎత్తుకెళ్లారు.. పోలీసునంటూ ఏకంగా కిరాణా దుకాణం యజమానిని బెదిరించాడు ఓ దొంగ. తాను టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐనంటూ.. తనకు సరుకులు ఇవ్వాలని కిరాణా దుకాణం యజమానిపై రెచ్చిపోయాడు. సుమారు రూ. 3 వేలు విలువ చేసే సరుకులను తీసుకొని డబ్బులు చెల్లించకుండా అక్కడ నుంచి ఊడయించాడు. ఈ సంఘటన అనంతపురం నగరంలోని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు-చేసుకుంది. ఈ దృశ్యాలు సీసీ కెమెరాలలో నమోదు అయ్యాయి. అనంతపురం నగరంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. పాతూరులో రాత్రి 9 గంటల సమయంలో కిరాణా దుకాణానికి వచ్చిన లక్ష్మీనారాయణ అనే వ్యక్తి తాను టూటౌన్ సీఐని అంటూ సరుకులు ఇవ్వాలని కిరాణా దుకాణం దారుడిని బెదిరించాడు. దుకాణదారుడు కళ్యాణ్ చేసేదేమీ లేక... ఏమి కావాలి సార్ అంటూ తాను అడిగిన సరుకులు అన్ని ఇచ్చేశాడు. సరుకులకు డబ్బులు ఇవ్వాలని కోరగా పోలీసులనే డబ్బులు అడుగుతావా ఇచ్చేది లేదు ఏమి చేసుకుంటావో చేసుకోపో... అంటూ సరుకులను మొత్తం కారులో తీసుకొని వెళ్ళిపోయాడు. దీనిని గమనించిన దుకాణదారుడు కారు నెంబరు తెలుసుకొని ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విచారించిన పోలీసులు కనగానపల్లి మండలానికి చెందిన లక్ష్మీనారాయణగా గుర్తించి పట్టుకొచ్చారు. ఇతనిపై కర్ణాటక ఇతర పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయినట్లు- విచారణలో తెలిసిందన్నారు. కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ రాజేంద్రనాథ్ తెలిపారు.

# యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి

- ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి
- ధాన్యం కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు ఉత్తమ్, తుమ్మల






ఖమ్మం, ఏప్రిల్ 30( నినాదం న్యూస్): యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, 137.10 ఎల్.ఎం.టి. ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70.13 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19.60 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యతా అంశమని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు. రైస్ మిల్లులకు బ్యాంక్ గ్యారెంటీ అడిగామని, ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియట్ గోదాముల కేటాయింపు జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని మంత్రి పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలుపై వివిధ రాజకీయ పక్షాలు, పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న దుష్ప్రచారాన్ని అధికారులు తిప్పి కొట్టాలని, ఎక్కడైనా నిజంగానే ఇబ్బందులు ఉంటే వాటిని సత్వరమే పరిష్కరించాలని మంత్రి సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, హెచ్ఎంటి, ఆర్ఎన్ఆర్, 1638 రకాల ధాన్యంలో నూకలు అధికంగా వస్తాయనే కారణంతో మిల్లర్లు తిరస్కరిస్తున్నట్లు గమనించడం జరిగిందని అన్నారు. రైస్ మిల్లు వద్ద క్వింటాల్‌కు 5 కేజీలు తరుగు తీస్తున్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారని, కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగుల కొరత కూడా కొంత ఉందని అన్నారు. రాబోయే యాసంగి సీజన్ లో నూకలు అధికంగా వచ్చే వడ్ల విత్తనాలను పంట వేయకుండా రైతులలో అవగాహన కల్పించాలని మంత్రి అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌరసరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు నిబంధనలు ప్రకారం నడుచుకునేలా కలెక్టర్లు పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. ధాన్యం రవాణాకు వాహ నాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాలు అన్‌లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నప్పటికీ వేగవంతంగా కొనుగోలు చేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని, వీటిని సంపూర్ణంగా నివారించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 20 వేల ఎకరాల వరకు 1630, 1010 వెరైటీ సాగు జరిగిందని, వీటి కొనుగోలు పట్ల మిల్లర్లు కొంత విముఖతతో ఉండటంతో పలు దఫాలు చర్చలు జరిపి మిల్లర్లను ఒప్పించడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రవాణా సమస్యలను కూడా పరిష్కరించామని అన్నారు. వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాలు, ధాన్యం నష్టం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, డిఎం సివిల్ సప్లయిస్ శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, డిసిఓ గంగాధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాత్మా బసవేశ్వర ఆశయాలు అందరికీ ఆదర్శనీయం

- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జ్యోతి



ఖమ్మం, ఏప్రిల్30( నినాదం న్యూస్ ): శ్రీ మహాత్మా బసవేశ్వర ఆశయాలు మనందరికీ ఆదర్శనీయమని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి గుడికందుల జ్యోతి అన్నారు.బుధవారం కలెక్టరేట్‌లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయంలో శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మహాత్మా బసవేశ్వర చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ కమ్యూనిటీ, బీసీ కమ్యూనిటీకి చెందిన టి.వి. ప్రసాద్, కె. కోటేశ్వర రావు, శర్మ, మల్లయ్య, వీరభద్రం, రాజ్యలక్ష్మి, భార్గవి, ఏ.బి.సి.డి.ఓ. మందుల ఈదయ్య, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండల టాపర్‌గా షేక్ నాసియా



దమ్మపేట, ఏప్రిల్ 30(నినాదం న్యూస్): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న షేక్ నాసియా 566 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండల జనసేన పార్టీ అధ్యక్షుడు షేక్ రహీం కుమార్తె షేక్ నాసియా 566 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిన నాసియాను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఉన్నతమైన చదువులలో కూడా రాణించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు. ఈ క్రమంలోనే నా తల్లిదండ్రులను గ్రామపెద్దలుప్రజాప్రతినిధులు అభినందించారు.

## పదిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు అభినందనలు

టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు



ఆళ్లపల్లి ఏప్రిల్ 30 నినాదం న్యూస్ : ఆళ్లపల్లి మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల్లో విద్యనభ్యసించి పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు హర్షిత, మౌనిక, ఎండి సదియా, బానోతు దీప్తిలు ప్రభంజనం సృష్టించడంతో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు ఓ ప్రకటనలో అభినందించారు. వారు మా ట్లాడుతూ మీ శ్రమకు మీ నిదర్శన మని భవిష్యత్తు చదువులో జీవిత ప్రయాణంలో మరింత విజయాలు సాధించాలని మీ కృషి ఎల్లప్పుడూ ఫలించాలని ఆకాంక్షించారు.

## నగర శివారు ప్రాంతాల్లో పర్యటించిన నుడా చైర్మన్ కేశ వేణు

రెండవస్థానంలో నారాయణ విద్యార్థులు



నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్) :నగరంలోని శివారు ప్రాంతాల్లో నుడా చైర్మన్ కేశవేణు బుధవారం పర్యటించారు. ఈ సదర్భంగా వర్షాకాలంలో నీరు నిలిచి పోవడం తీవ్రమైన సమస్యగా మారే అనేక లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. ఇది చాలా మంది నివాసితుల జీవితాలను ప్రభావితం చేస్తుందని, ఈ సమస్యలను పరిష్కరించడానికి, ఈ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి రూ.100 కోట్ల అంచనా బడ్జెట్ ప్రతిపాదించబడిందని అన్నారు. ఈ వర్షాకాలంలో వీలైనన్ని ఎక్కువ పనులను పూర్తి చేయాలని, మిగిలిన లేదా పెండింగ్ పనులు వచ్చే వర్షాకాలం నాటికి పూర్తిగా పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీ మనోహర్ రెడ్డి, ఏఈ వాజిద్ ఖాన్, రషీద్ ఖాన్ ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 1070 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం

-71 మంది లబ్ధిదారులకు 23 లక్షల 33 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ.

- సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మంత్రివర్యులు పొంగులేటి



ఖమ్మం, ఏప్రిల్30( నినాదం న్యూస్ ): రాష్ట్రంలోని నిరుపేదలకు వైద్య సహాయం నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిలో 1070 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.బుధవారం మంత్రి, కూసుమంచి క్యాంపు కార్యాలయంలో 71 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 23 లక్షల 33 వేల రూపాయలు, 35 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్షా 116 రూపాయల చొప్పున కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేద వాడికి అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ఆనాడు పాలించిన పాలకులు 10 సంవత్సరాలలో వైద్యం పట్ల ఎప్పుడూ మనం ఇచ్చిన నిధులు ఇవ్వలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ క్రింద సుమారు 1070 కోట్ల రూపాయలను పేదల వైద్య ఖర్చుల నిమిత్తం పంపిణీ చేశామని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇంత పెద్ద ఎత్తున రిలీఫ్ ఫండ్ ఇవ్వడం ఇదే మొదటిసారి అని అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద పేద కుటుంబానికి కార్పోరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు. పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం సరఫరా, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

కార్యక్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 71 మంది లబ్ధిదారులకు 23 లక్షల 33 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను, కళ్యాణలక్ష్మి పథకం క్రింద 35 మంది లబ్ధిదారులకు లక్ష 116 రూపాయల చొప్పున చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహా రావు, కూసుమంచి మండల ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతి నిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు జరగాలి

- తహసీల్దార్లు మండల స్థాయిలో కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షించాలి
- ధాన్యం కొనుగోలుపై తహశీల్దార్లతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, ఏప్రిల్30( నినాదం న్యూస్ ): రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్య కొనుగోళ్లు పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధ వారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్, ధాన్య కొనుగోళ్లపై తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, రైతులకు త్వరగా చెల్లింపులు చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. కొనుగోలు వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేసేలా చూడాలని అన్నారు. యాసంగి పంటకు గాను జిల్లాలో 351 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఇప్పటివరకు 83 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, దీనికి గాను రైతులకు 85 కోట్ల 30 లక్షల రూపాయల చెల్లింపులు కూడా పూర్తి చేశామని, ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద మరో 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని అధికారులు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్స్‌కు తరలించేలా పర్యవేక్షణ చేయాలన్నారు. కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ కోతలు ఉండడానికి వీలులేదని, రైతులకు ఎక్కడ నష్టం రాకుండా చూసుకోవాలని, కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగుల కొరత రాకుండా చూసుకోవాలని అన్నారు.ఎఫ్ఏక్యూ ప్రమాణాలు ఉన్న ధాన్యం కొనుగోలు చేయాలని, ఖచ్చితంగా రైతులు తూర్పార పట్టి ధాన్యాన్ని కేంద్రాలకు తెచ్చే విధంగా చూడాలని అన్నారు. తహశీల్దార్లు రోజు కనీసం ఒక ధాన్య కొనుగోలు కేంద్ర సందర్శన చేయాలని, కొనుగోలు కేంద్రంలో ఎంత మేర ధాన్యం కొన్నది, ఎంత మేర మిల్లులకు తరలించింది, గన్ని బ్యాగులు ఎన్ని తీసుకున్నది, ఎన్ని గన్ని బ్యాగులు వాడింది, ఇంకా గన్ని బ్యాగులు అవసరం తదితర వివరాలన్నీ తెలుసుకొని, లోటు పాట్లపై చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు ఉంటే స్థానికంగా పరిష్కరించాలని, స్థానికంగా పరిష్కారం చేయలేకపోతే వెంటనే పై అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలును ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు.

ఈ సమీక్షలో ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసాచారి, డిసిఓ గంగాధర్, కల్లూరు ఆర్డీవో రాజేందర్ గౌడ్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, తహశీల్దార్లు, ఏపీఎం లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు తుమ్మల

కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మానుకొండ రాధా కిషోర్

మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వాంకడోత్ దిపక్ నాయక్



ఖమ్మం, ఏప్రిల్30( నినాదం న్యూస్): రైతులను రాజుగా చూడటమే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మానకొండ రాధా కిషోర్, కన్వీనర్ వాంకడోత్ దీపక్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రఘునాథ పాలెం మండల వ్యాప్తంగా ఉన్న చెరువులను సాగర్ జలాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కృషి చేశారని వారు అభినందించారు. ఎండాకాలంలో చెరువులో చుక్క నీరు లేకుండా ఉండేవి అని గుర్తు చేశారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీ నేతలకు ఎవరికి రాని లిఫ్ట్ ఇరిగేషన్ ఆలోచన మంత్రి వర్యులకి రావటం విశేషం అన్నారు. ఆయన ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం రఘునాథపాలెం మండలానికి సాగర్ జలాలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తామని ఆనాడు చెప్పిన మాట ప్రకారం చేసి చూపించార న్నారు. గతంలో అధికారంలో ఉన్న రాజకీయ నాయకులకు రాని ఆలోచన మంత్రివర్యులు వచ్చిందని పైపులైన్ ద్వారా నీరు అందించరన్నారు. అనంతరం పైపులైన్ ద్వారా బావోజి తండా చెరువులో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని విడుదల చేశారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, తుమ్మల నాగేశ్వరావు, చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, మరియు రఘురాం, ప్రసాద్, మాలోత్ రాము, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి మార్కులతో వివేకానంద విద్యానికేతన్ విజయకేతనం




కరీంనగర్, ఏప్రిల్ 30(నినాదం న్యూస్) స్థానిక భగత్‌నగర్ వివేకానంద విద్యానికేతన్ విద్యాసంస్థల విద్యార్థులు బుధవారం ప్రకటించిన పది ఫలితాలలో రాష్ట్ర స్థాయి మార్కులతో అత్యుత్తమ ప్రతిభను కనబరచారు.గర్రెపల్లి దేవ 587 రాష్ట్ర స్థాయి మార్కులను సాధించడమే కాక,పరీక్షలకు హాజరైన 50 మంది విద్యార్థులలో 31 మంది 62శాతం విద్యార్థులు 500కు పైగా మార్కులను సాధించారు.ఫలితాలు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ కొమురయ్య సౌగాని అభినందిస్తూ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం హర్షణీయమని,విద్యా సంస్థలు విద్యార్థుల విద్యా ప్రగతి ధ్యేయంగా అత్యుత్తమ విద్యా ప్రణాళికతో విలువలతో కూడిన విద్యను అందిస్తుందన్నారు .కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మిథున్ జె మిస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ సాగర్, ఏవో తుంగాని సంపత్,ఉపాధ్యాయులు, తల్లి దండ్రులువిద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులు







ఆళ్లపల్లి ఏప్రిల్ 30 నినాదం న్యూస్ : పది ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాల జడ్.పి.హెచ్.ఎస్ ఆళ్లపల్లి, కేజీబీవీ అనంతోగు పాఠశాలలు, మండల పరిధిలోని అనంతోగు బాలికల కేజీబీవీ పాఠశాల విద్యార్థిని హర్షిత 527 అత్యధిక మార్కులు సాధించి ప్రధమ ర్యాంకు స్థానం మండల స్థాయిలో ప్రతిభ కనబరిచింది. ద్వితీయ స్థానంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థిని మౌనిక 513,పాయం హిందు 498, ఎండి సదియా 504 మార్కులు జిపి సాధించారు. తృతీయ స్థానంలో భానోత్ దీప్తి 495మార్కులతో ప్రభంజనం సృష్టించారు.తదనంతరంపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరోజన, కాంప్లెక్స్ హెచ్ఎం ఎంఈఓ కొమరం శాంతారావు విద్యార్థులను అభినందించారు.

## పది ఫలితాల్లో ఎస్ఆర్ విద్యార్థుల ప్రతిభ




నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్) : నగరంలోని ఎస్ఆర్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటారని ఎస్ఆర్ జోనల్ ఇంచార్జీ ప్రణీత్ తెలిపారు. ఎస్ ఆర్ పాఠశాల విద్యార్థులందరూ 100 శాతం ఉత్తీరణ సాధించారని తెలిపారు. 600 మార్కులకు గాను 580కి పైగా ఐదుగురు విద్యార్థులు, 570కి పైగా 16 మంది విద్యార్థులు, 560కి పైగా 58 మంది విద్యార్థులు, 500కి పైగా 192 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ఇంతటి ఘన విజయం అందించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ ఇషాక్, మేరీ, సరళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో ఆర్మూర్ నారాయణ విద్యార్థుల ప్రభంజనం

నిజామాబాద్ జిల్లాలోనే రెండవస్థానంలో నారాయణ విద్యార్థులు



నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్) : ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో నారాయణ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల ప్రిన్సిపల్ రజని కుమారి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఇచ్చిన మార్కుల పరంగా చూస్తే డి. రాఘవేంద్ర 589 మార్కులు సాధించి ఆర్మూర్ డివిజన్ లోనే ప్రథమ స్థానంలో నిలిచారని, బి. సాన్వి 583 సాధించిన రెండవ స్థానంలో నిలిచిందని తెలపారు. మొత్తం 44 విద్యార్థులు ఉండగా అందులో580 కి పైగా 6 మంది విద్యార్థులు, 570కి పైగా 8 మంది విద్యార్థులు, 560 కి పైగా 7 మంది విద్యార్థులు, 550కి పైగా 8 మంది విద్యార్థులు, 540 కి పైగా 4 మంది విద్యార్థులు, 530కి పైగా 21 మంది విద్యార్థులు , 520 కి పైగా ముగ్గురు విద్యార్థులు మిగిలిన విద్యార్థులంతా ప్రథమ శ్రేణిలో పాసై ఆర్మూర్లోనే కొత్త రికార్డులను సృష్టించారని తెలిపారు. ఈ వేడుకలలో పాఠశాల జీఎం గోపాల్ రెడ్డి , డీజీఎం రమణ రెడ్డి, ఏజీఎం శివాజీ పటేల్ లు మాట్లాడుతూ పదవ తరగతి రెండవ బ్యాచ్ లోనే ఇంత అద్భుత మైన ఫలితాలను అందించడానికి సహకరించిన తల్లిదండ్రులకు,విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోనే రెండవస్థానంలో నారాయణ విద్యార్థులు నిలిచినందుకు గాను వర్షం వ్యక్తం చేశారు. రాబోయే సంవత్సరంలో కూడా ఇంతకంటే అద్భుత మైన ఫలితాలను అందించాలని తెలిపారు. ఈ ఆనందో-త్యాహంలో నారాయణ పాఠశాల బృందం పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిన కాకతీయ విద్యార్థిని క్రితి


పది ఫలితాల్లో సత్తా చాటిన కాకతీయ విద్యా సంస్థలు



నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్) : రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలై పదోతరగతి ఫలితాల్లో కాకతీయ విద్యా సంస్థల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారని విద్యా సంస్థల చైర్ పర్సన్ సీహెచ్.విజయలక్ష్మీ తెలిపారు. కాకతీయ విద్యార్థి ఎస్.క్రితి 596/600 మార్కులతో స్టేట్ మెదటి ర్యాంకు సాధించిందని తెలిపారు. నితేష్ 591/600 మార్కులతో స్టేట్ ఆరో ర్యాంకు, ఎస్-ఎన్వీ అఖిల్ 590/600 మార్కులతో స్టేట్ ఏడో ర్యాంకు, డి.క్రుతి 587/600 మార్కులతో స్టేట్ 10వర్యాంకు, సాయి శ్రేయస్ 586/600 మార్కులతో స్టేట్ 11వ ర్యాంకు, జి.వర్షిణి 586/600 మార్కులతో స్టేట్ 11వ ర్యాంకు, కౌషిక్ ప్రసాద్ 585/600 మార్కులతో స్టేట్ 12వ ర్యాంకు, అబిబా సిద్దిఖి 585/600 మార్కులతో స్టేట్ 12వ ర్యాంకు, గౌతమ్ 585/600 స్టేట్ 13 ర్యాంకు, జశ్వంత్ 584/600 మార్కులతో స్టేట్ 14వ ర్యాంకు, ఆశా గౌర్ 583/600 మార్కులతో స్టేట్ 15వ ర్యాంకు, ఎస్.భవాణి 582/600 మార్కులతో స్టేట్ 15వ ర్యాంకు, జె.యోచన 582/600 మార్కులతో స్టేట్ 15వర్యాంకు, బి.ఆకర్ష 581/600 మార్కులతో స్టేట్ 16వ ర్యాంకు, కె.సహస్ర 580/600 మార్కులతో స్టేట్ 17వ ర్యాంకు సాధించారని తెలిపారు. అనుభవం గల ఉపాధ్యాయులు విద్యార్థులపై అనునిత్యం తమ పర్యవేక్షణ కలినిగిన ఇంచార్జీలు, నాన్ టీచింగ్ సింబ్బంది, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్ల ఈ విజయం సాధించామన్నారు. కాకతీయ ఒలంపియాడ్ స్కూల్లో స్కూల్ స్థాయి నుంచే ఐఐటి ఉండటం వల్ల ప్రణాళికా బద్ధంగా అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నామని తెలిపారు.

## అధికారుల నిర్లక్ష్యంతోనే మిషన్ 'లీకేజీ'

- భగీరథ నీరు నేల పాలవుతున్న వైనం
- భగీరథ పనుల్లో లోపాలు..



ఆళ్లపల్లి ఏప్రిల్ 30 నినాదం న్యూస్ : మండల పరిధిలోని మర్కోడు గ్రామ పరిధిలో గల కిచ్చనపల్లి గ్రామానికి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసే పైపులైన్ ఆ గ్రామానికి వెళ్లే రహదారి పక్కన కాలువ వద్దు సమీపంలో భగీరథ పైపు మూడు రోజుల క్రితం లీకేజై పంట పొలాలను తలపిస్తూ నీరు వృధాగా పోతుండగా పట్టించుకోని సంబంధిత మిషన్ భగీరథ అధికారులు వీరిపైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఓ పక్క వేసవి కాలం కావడంతో నీటిని వృధా చేయకుండా ఒడిసి పట్టాలని ఇంటింటికి మిషన్ భగీరథ నీటిని అందించాలని జిల్లా కలెక్టర్ చెబుతుంటే మరో పక్క మిషన్ భగీరథ లోపాలు కనిపిస్తున్నాయి.

## పది ఫలితాల్లో ప్రైవేటుకు ధీటుగా..



నూతనకల్ ఏప్రిల్ 30 నినాదం న్యూస్: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల టాపర్ గా తాళ్లసింగారం ఉన్నత పాఠశాల విద్యార్థి పవన్ సూర్య 558, నాగార్జున పాఠశాల రెండవ స్థానం వేల్పుల చరణ్ 555 మార్కులు వచ్చాయి. మండల విద్యాధికారి రాములు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి టాపర్ నిలచడం అభినంద నీయమని విద్యార్థుల్లో కష్టపడే తత్వం ఉన్నప్పుడు అదివారి మంచి భవిష్యత్ కు దారితీస్తుందని ప్రతిభ చాటిన పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు



నర్సంపేట, ఏప్రిల్ 30(నినాదం): కుమారులు లేక పోవడంతో తండ్రికికూతురు తలకొరివిపెట్టిన సంఘటన నర్సంపేట పట్టణం. బుధవారం జరిగింది. పట్టానానికి చెందిన మట్టేవాడ రమేష్ అనే తెలంగాణా జానపద కళాకారుడు అనారోగ్యంతో మరణించడం జరిగింది. రమేష్ కు కుమారులు లేక పోవడంతో కూతురు కళ్యాణి కుండ చేత పట్టి దహన సంస్కారాలు నిర్వహించడం జరిగింది. ఈ సంఘటన చూసిన బంధువులు, చూరులకు కంఠ తడి పెట్టించింది.తెలంగాణా జానపద కళాకారుడు మట్టేవాడ రమేష్ తెలంగాణా ఉద్యమంలో అరగుండు, అర మీసంతో ప్రభుత్వం తరపున నర్సంపేట పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ లో నిరాహార దీక్షలు చేశాడు. నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ప్రతిభ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్, మొగిలిచర్ల రాము, శ్రీ రాంమోజు మురళితదితరులు కోరారు.

## ఆర్థిక సహాయం అందజేత




కోదాడ(మునగాల),ఏప్రిల్ 30 (నినాదం న్యూస్): మునగాల మండలం కలకోవ గ్రామ మాజీ సర్పంచ్, కమ్యూనిస్టు నాయకుడు మండవ శాంతి బాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఎన్నారై బెల్లంకొండ రవి బుధవారం శాంతి బాబు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఇటీవలే భార్య కూడా అనారోగ్యంతో మృతి చెందడం, వారి కుటుంబ సభ్యులను తీవ్రంగా కలిసి వేసింది. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి అధైర్య పడ వద్దు అని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎన్నారై బెల్లంకొండ రవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో... పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శాంతి బాబు కుమార్తె కార్తీకాకు అందజేశారు.తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ.... శాంతి బాబు మరణం పార్టీకి పార్టీకి తీరంలోని, వారి ఆశయ సాధనకు పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోమట్టపల్లి నరేష్, మొక్క రమేష్,మండవ శ్రీను ఉన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి




కోదాడ(అనంతగిరి),ఏప్రిల్ 30 (నినాదం న్యూస్): బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని మండల సంవరక్షణ ప్రబారి కడియం రామచంద్రయ్య అన్నారు. అనంతగిరి మండల కేంద్రంలో బుధవారం మండల బిజెపి సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం చేయిటకు మండల ప్రభారి వ్యవస్థను రాష్ట్ర మొత్తం ఏర్పాటు చేయడం పార్టీ కార్యక్రమాల్లో కార్యకర్తలు చురుకుగా పాల్గొనే విధంగా చేయాలని నాయకులకు సూచించారు. ప్రస్తుతం అంబేద్కర్ జయంతోత్సవాలపై, శ్రీ అటల్ బిహారీ వాజపేయి జయంతోత్సవాలపై," వన్ నేషన వన్ ఎలక్షన్" ప్రతినెల జరిగే మన్ కీ బాత్ ప్రోగ్రాం ఫీడ్ బ్యాక్ వివరాలు నివేదిక ఇవ్వాలని కోరారు. పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు శ వంగవీటి శ్రీనివాసరావు, దండా శ్రీనివాసరెడ్డి, మల్లె బోయిన వెంకటేష్ యాదవ్, మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సిటీ టాలెంట్ పాఠశాలకు రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు













సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్) సూర్యాపేట పట్టణంలోని సిటీ టాలెంట్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి లో రెండవ ర్యాంకు సాధించారు. బుధవారం తెలంగాణ విద్యాశాఖ విడుదల చేసిన ఫలితాలలో సాయి సృజన 600 మార్కులకు గాను 595 మార్కు లతో రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు సాధించినట్లు సిటీ విద్యా సంస్థల చైర్మన్ ఆర్. ప్రకాష్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా ప్రణవి 588, శ్రీజ 583 ,హర్షిత 581, ప్రజ్ఞా రెడ్డి 579, సాయి గోకుల్ ,577, శిశిర 577, సుదీపా రెడ్డి 577, అశోక్ రెడ్డి ,575 సాయి రిష్విక్, 573 నితీషావర్ధిని , 571మార్కులు సాధించారని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్రిన్సిపాల్ మురళీధర్, శర్మ ,స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాల పనులలో వేగం పెంచండి

- ఆశించిన స్థాయిలో పనులు జరగలేదు
- నదిలోని వ్యర్థాలను తొలగించండి
- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మహదేవపూర్ ఏప్రిల్ 30 (నినాదం న్యూస్): ఈనెల 15 నుండి పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లో జరిగే సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనులను ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుష్కరాల సమయం దగ్గర పడిందని అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. ఆశించిన స్థాయిలో ఇప్పటివరకు పనులు జరగలేదని అధికారులు గుర్తించి నిర్దిష్ట కార్యాచరణతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నదిలోని వ్యర్థాలను వెంటనే తొలగించి నదిని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా



అవసరమైన సదుపాయాలను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. పనులు వేగవంతం చేసేందుకు కూలీలను పెంచాలని పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలనిఅధికారులకు



వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, వైద్య, దేవదాయ శాఖ అధికారుల తో పాటు పలువురు పాల్గొన్నారు.

## యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి

- ధాన్యం కొనుగోలుపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలి
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



ములుగు ప్రతినిధి, (నినాదం): యాసంగి పంట కొనుగోలును వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ఆయన ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, 137.10 ఎల్.ఎం.టి. ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70.13 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19.60 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు. రైస్ మిల్లులకు బ్యాంక్ గ్యారెంటీ అడిగామని, ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియట్ గోదాముల కేటాయింపు జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని మంత్రి పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలుపై వివిధ రాజకీయ పక్షాలు, పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న దుష్ప్రచారాన్ని అధికారులు తిప్పి కొట్టాలని, ఎక్కడైనా నిజంగానే ఇబ్బందులు ఉంటే వాటిని సత్వరమే పరిష్కరించాలని మంత్రి సూచించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ హెచ్ఎంటి, ఆర్ఎన్ఆర్, 1638 రకాల ధాన్యంలో నూకలు అధికంగా వస్తాయనే కారణంతో మిల్లర్లు తిరస్కరిస్తున్నట్లు గమనించడం జరిగిందని అన్నారు. రైస్ మిల్లు వద్ద క్వింటాల్ కు 5 కేజీలు తరుగు తీస్తున్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారని, కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగుల కొరత కూడా కొంత ఉందని అన్నారు. రాబోయే యాసంగి సీజన్ లో నూకలు అధికంగా వచ్చే వడ్ల విత్తనాలను పంట వేయకుండా రైతులలో అవగాహన కల్పించాలని మంత్రి అన్నారు. పౌరసరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు నిబంధనలు ప్రకారం నడుచుకునేలా కలెక్టర్లు పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాలు అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నప్పటికీ వేగవంతంగా కొనుగోలు చేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని, వీటిని సంపూర్ణంగా నివారించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యంనింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లయిస్ రా%శీ%పతి, డిసిఓ సర్దార్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చేతి వృత్తులవారు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

- జిల్లా లైబ్రరీ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు



డోర్నకల్/మరిపెడ, ఏప్రిల్ 30(నినాదం న్యూస్): యువత ఉద్యోగాల సాధన పైనే కాకుండా వ్యాపారాల నిర్వహణపై కూడా దృష్టి సారించి,ఆర్థికంగా పరిపుష్టి సాధించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలో చోడోజు వీరభద్రా చారి నూతనంగా ఏర్పాటుచేసుకున్న ఉడ్ క్రాఫ్ట్ ఫర్నిచర్ షాప్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు జిల్లాల సరిహద్దు కేంద్రమైన మరిపెడ పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. పట్టణంలో యువత సరైన ప్రణాళికతో వ్యాపార రంగంలోకి దిగితే సులువుగా విజయం సాధించవచ్చని తెలిపారు. వ్యాపారాల నిర్వహణతోనే త్వరగా ఆర్థిక అభివృద్ధి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే అనేక రకాలైన వ్యాపార సంస్థలు పట్టణంలో నెలకొని ఉన్నాయని,నూతనంగా ఏర్పాటైన శ్రీ వీరభద్ర ఉడ్ క్రాఫ్ట్ వర్క్ షాప్ వినియోగదారుల ఆదరణ పొంది వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా చేతి వృత్తుల వారు టెక్నాలజీ ని అందిపుచ్చుకొని వృద్ధిలోకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న,బీఆర్ ఎస్ జిల్లా నాయకులు తేజావత్ రవీందర్, మాసబత్తిని సతీష్,రేఖ వెంకటేశ్వర్లు,పానుగోతు వెంకన్న, కత్రోజు వెంకటాచారి,మాజీ ఎంపీటీసీ శ్రీరాముల రాములు,కట్టోజు అంజయ్య,రాగి సైదాచారి,బుచ్చయ్య,సీతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ తృతీయ సందర్భంగా కోదాడలో సందడి



కోదాడ,ఏప్రిల్ 30 (నినాదం న్యూస్): అక్షయ తృతీయ సందర్భంగా బంగారం కొనుగోలు దారులతో బంగారం షో రూమ్ లు కళకళలాడాయి. కోదాడ పట్టణంలో అతిపెద్ద షో రూమ్ అయినా ఓరుగంటి నారాయణ ధనలక్ష్మి అండ్ సన్స్ జ్యూయలరీస్ అండ్ డైమండ్స్ షో రూమ్ లో ఎంత బంగారం కొంటే అంత వెండి ఫ్రీ అంటూ ప్రత్యేకమైన ఆఫర్ పెట్టడంతో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి బంగారాన్ని కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు ఓరుగంటి వెంకట బ్రహ్మం, రాము, నవీన్ కుమార్, నిఖిల్ లు మాట్లాడుతూ తాము గత 20 సంవత్సరాలుగా కోదాడ పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు నూతన డిజైన్లతో వజ్రాలు, బంగారం, వెండి ఆభరణాలు అందిస్తూ వినియోగదారుల నమ్మకాన్ని, ఆదరణను పొందుతున్నామని తమను ఆదరిస్తున్న కస్టమర్లకు కృతజ్ఞతలు తెలిపారు. వజ్రాభరణాలపై ఐదు శాతం డిస్కౌంట్ ఇస్తున్నందున ప్రతి ఒక్కరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ వైఫల్యం

- ధాన్యం రాశుల దగ్గర రైతుల పడిగాపులు
- పట్టించుకోని మంత్రులు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 30(నినాదం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతుల దీనస్థితి హృదయ విదారకంగా ఉందని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్, సాగునీళ్ళు సరిగా రాకున్నా కష్టపడి పండించుకున్న ధాన్యం సకాలములో కొనుగోలు జరగక రైతులు ఐకెపి, పిఏసిఎస్ తదితర కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారని అన్నారు. యాసంగి పంటలో ఎటువంటి తేమగాని, తరుగుకాని ఉండదు కానీ అధికారులు తేమ ఉందని కొన్నిరోజులు, తాళ్ళు ఉందని కొన్నిరోజులు, గన్ని బ్యాగులు లేవని కొన్నిరోజులు, లారీలు రాలేదని కొన్ని రోజులు రైతులను నానా ఇబ్బందిపెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం కొత్త గన్ని బ్యాగులు కొనుగోలు చేశామని చెబుతున్న క్షేత్రస్థాయిలో నాసిరకం బ్యాగుల వాడకం వల్ల అక్కడ కూడా రైతులు తరుగు కోల్పోవడంతో పాటు తేమ, తాళ్ళు అంటూ తరుగు కోల్పోవడంతో రైతులు తీవ్ర నష్టం ఎదురుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా మంత్రులు, అధికారులు వెంటనే స్పందించి సకాలములో మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ఇమ్రాన్, నారాయణ నాయక్, మాజీద్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లుట్ల పిచ్చయ్య మరణం ఆ కుటుంబానికి తీరని లోటు



కోదాడ,ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్ తండ్రి పిల్లుట్ల పిచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందినారు. బుధవారం వారి పార్థివ దేహంపై పూలమాల ఉంచి నివాళులు అర్పించిన టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారికి మనోధైర్యాన్ని నింపారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంటిపులి వెంకటేష్,మాజీ కౌన్సిలర్ ఖదీర్,కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి,దేగ శ్రీధర్, రజనీకాంత్, రఘు, నాగరాజు,సంజయ్, రాంబాబు తదితరులు ఉన్నారు.

## భూ భారతి చట్టం రైతులకు శ్రీ రామరక్ష

- ఎమ్మెల్యే మాధవరెడ్డి




నర్సంపేట, ఏప్రిల్ 30(నినాదం): భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం పనిచేస్తుందని, తెలంగాణా లోని రైతులకు ఈ చట్టం శ్రీ రామరక్ష లాంటిదని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నెక్కొండ, నర్సంపేట, నల్లబెల్లి మండల కేంద్రాలలో భూ భారతి 2025 చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ రాష్ట్రంలోని రెవిన్యూ సమస్యలను పరిష్కారం చేసేందుకు దేశంలోని 18 రాష్ట్రాల రెవిన్యూ చట్టాలను పరిశీలన చేయడం జరిగిందన్నారు. రెవిన్యూ రికార్డులలో తప్పులున్నచో సరిచేసుకునే అవకాశం ఉందన్నారు. నూటికి తొంబై శాతం తప్పులు జిల్లాలోనే సరిదిద్దుకునే అవకాశం భూ భారతి చట్టం వల్ల వీలవుతుందన్నారు. వారసత్వంగా వచ్చే సమస్యలు కోర్టుల చుట్టూ తిరిగినా పరిష్కారం కాలేదని, ఈ చట్టం వల్ల సులువుగా మార్చుకోవచ్చన్నారు. భూ భా రతి చట్టం రైతులకు చుట్టం లాంటిదని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మాదవరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, అడిషనల్ కలెక్టర్ జి. సంధ్యారాణి, ఆర్డీఓ కృష్ణవేణి,, మార్కెట్ కమిటీ చైర్మన్ లు పాలాయి శ్రీనివాస్, హరీష్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ బీ. రమణా రెడ్డి, చిట్యాల తిరుపతి రెడ్డి, బానోత్ లక్ష్మణ్ నాయక్, పెండ్యాల హరి ప్రసాద్, శివారెడ్డి, వేముల సాంబయ్య గౌడ్, చీకటి ఓదెలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పౌరహక్కుల దినోత్సవం గ్రామసభ



మహాదేవపూర్ ఏప్రిల్ 30 (నినాదం న్యూస్): జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం బొమ్మాపూర్ లో పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీవో ప్రసాద్ మాట్లాడుతూ పౌరులకు కల్పించిన హక్కులను భారత రాజ్యాంగ చట్టాలను ప్రజలకు వివరించారు. ప్రతి పౌరుడు తమ హక్కులను తెలుసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జగన్మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, అటవీ శాఖ బీట్ అధికారి శ్యామ్, అంబేద్కర్ ఆల్ ఇండియా యువజన సంఘం అధ్యక్షుడు మెరుగు లక్ష్మణ్, లింగాల రామయ్య తో పాటు పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యా భారతి విద్యార్థుల ప్రభంజనం




సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 ( నినాదం న్యూస్) సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యా భారతి ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. మొదటి స్థానంలో వంశిక శ్రీహరిని 580, రెండవ స్థానంలో మణికర్ణిక 568 మార్కులు అదేవిధంగా ఏడుగురు విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ నంద్యాల నరేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం విద్యార్థులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 'జయ' ప్రభంజనం




కోదాడ,ఏప్రిల్ 30(నినాదం న్యూస్): బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కోదాడ పట్టణంలోని జయ పాఠశాల విద్యార్థుల ప్రమాదన సృష్టించారు. 98 మంది విద్యార్థులలో 580 పైగా ముగ్గురు, 570 పైగా ఆరుగురు 550 పైగా 20 మంది విద్యార్థులు 500కు పైగా 68 మంది విద్యార్థులు ప్రతిభను కనపరచారు. పాఠశాల నుండి 10వ తరగతి పరీక్షలకు హాజరైన మొత్తం 98 మంది విద్యార్థులలో 98 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో కె. శరణ్య 586 మార్కులతో మొదటి స్థానం, వి. హర్షవర్ధిని 583 మార్కులతో రెండవ స్థానం, ఎ. వేద 580 మార్కులతో మూడవ స్థానంలో నిలిచారు. ప్రతిభను కనబరచిన విద్యార్థిని విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపక బృందాన్నిసహకారం అందించిన తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్, డైరెక్టర్లు బింగి. జ్యోతి, జెల్లా. పద్మ, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణులు అభినందించారు.

## సూరారం సిరి ఫ్యూచర్ కిడ్స్ పదవ తరగతి ఫలితాలలో ప్రభంజనం

• 100% ఉత్తీర్ణత-567 మార్కులతో ప్రథమ ర్యాంక్ సాధించిన దీపిక



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ సూరారం ఓం జెండా వద్ద ఉన్న సిరి ఫ్యూచర్ కిడ్స్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 100% ఉత్తీర్ణత తో పాటు ఎం. దీపిక అనే విద్యార్థి 567 మార్కులతో ప్రథమ స్థానం సాధించారు. ఎస్ హెచ్ రోసి 551 మార్కులతో ద్వితీయ స్థానం సాధించిన్నట్లు పాఠశాల కరస్పాండెంట్ కృష్ణారెడ్డి తెలిపారు. మొత్తం 45 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకాగా 100% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి పలువురిచే ప్రశంసలు అందుకున్నారు . ఈ సందర్భంగా కరస్పాండెంట్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించడం తమ పాఠశాల ప్రత్యేకతగా అభివర్ణించారు. తమ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించడంతోపాటు వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉన్నత స్థానములో నిలిచే విద్యార్థులతో సమానంగా పోటీపడేలా ప్రోత్సహించడం తమ సంస్థ నైజంగా వివరించారు. రానున్న కాలంలో మరింత ఉత్తమ ఫలితాలు సాధించుటకు హితోదికంగా కృషి చేస్తామని ఆయన వివరించారు.

## అమ్మవారి కృపతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

• ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** అక్షయ తృతీయ పండుగను పురస్కరించుకొని 126 - జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ లోని సమయపురం మారెమ్మ మహాలక్ష్మి దేవాలయంలో నిర్వహించిన 18వ వార్షికోత్సవ ప్రత్యేక పూజలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు శశిధర్ ముదిరాజ్, మెట్ల శ్రీను, బండ మహేందర్, జయకృష్ణ, ముంతాజ్, గుబ్బల లక్ష్మీనారాయణ, వెంకటేష్, ప్రభాకర్, నాగరాజు, త్రివేణి, ఆలయ ధర్మకర్త బి.రామకృష్ణ, చందు, రవి, తిరుమల్ రెడ్డి, శివ్ రాజ్, రవి చారి, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలలోని సమస్యలను పరిష్కరిస్తా..

• కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్



**అల్వాల్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** కాలనీలలో నేల కొన్న సమస్యలను పరిష్కరించనున్నట్లు మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ అన్నారు. డివిజన్ పరిధిలోని రాయల్ ఇన్ క్లేవ్, లో సమస్యలపై బుధవారం కాలనీ వాసులు కార్పొరేటర్ కు వినతిపత్రం అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలలో నేల కొని ఉన్న సమస్యలను వీలైనంత తొందరగా నిధులు ముంజలు చేయించి పనులు చేపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరూప, మల్లేశ్వరి, గీత, వైష్ణవి, అనూష, శ్రీకృష్ణ, మంజుల, అనిత, వివేక్ పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలుస్తున్న జవహర్‌నగర్ ఆటో యూనియన్ సభ్యులు

• గుంతలను పూడుస్తూ స్ఫూర్తి నింపుతూ..



**జవహర్‌నగర్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వికలాంగుల కాలనీ నుంచి సాయిబాబా కమాన్ కు వెళ్లే దారిలో భారీ గుంతలతో వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఆలోచించకుండా నిత్యం ప్రమాదాలను చూస్తూ చలించి పోయిన శ్రీ సాయి ఆటో యూనియన్ సభ్యులు భారీ గుంతలను తమ స్వంత ఖర్చుతో పూడ్చారు. ప్రమాదాలను అరికట్టడానికి ఆటో యూనియన్ సభ్యులు చేసిన సేవాస్ఫూర్తికి ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ప్రమాదాలను అరికట్టడానికి ఆటో యూనియన్ సభ్యులు చేసిన సేవాస్ఫూర్తిని ప్రజలు మెచ్చుకుంటున్నారు. ప్రమాదాలను చూస్తూ పోకుండా మన వంతు సహాయం చేయాలని ప్రజలు చైతన్యంతోనే కాలనీలు అభివృద్ధి సాధిస్తాయని ఆటో యూనియన్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ నాయకులు నరేందర్ యాదవ్, కార్తీక్ రెడ్డి, ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో నారాయణ స్కూల్ ప్రభంజనం




**అల్వాల్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్) :** పదవ తరగతి ఫలితాలలో నారాయణ అల్వాల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 100% ఉత్తీర్ణత సాధించారు గరిష్ట మార్కులు 586/600. కె నైతిక సాధించింది విద్యార్థులందరూ ఏ1 గ్రేడ్. 10 మంది విద్యార్థులు సాధించారు. ఈ విజయోత్సవ లో ఏజీఎం పురుషోత్తం రెడ్డి, ప్రిన్సిపల్ ఉమా, అకాడమిక్ డీన్ శైలజ, టెన్త్ ఇంచార్జ్ రామకృష్ణ, ఉపాధ్యాయులు ఉపాధ్యాయుని విద్యార్థిని విద్యార్థులు ఈ విజయోత్సవంలో పాల్గొన్నారు.

# రైతు సమస్యల పరిష్కారానికే భూభారతి

• ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**రంగారెడ్డి, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్) :** రైతు సమస్యల పరిష్కారానికే భూభారతి తీసుకు వచ్చినట్లు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు, జిల్లెడ్ చౌదరి గూడెం మండలాల్లోని రైతు వేదికల్లో నిర్వహించిన భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సులలో స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి తో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ధరణి రైతు పట్ల ఒక భూతంలా మారి రైతులకు ఇబ్బందులను, సమస్యలు తీసుకు వచ్చిందని, ఇచ్చిన మాట ప్రకారం ధరణిని తొలగించి దాని స్థానంలో భూ భారతి నూతన చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు. భూ సమస్యలు పరిష్కరించేందుకు భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని, ప్రతి ఒక్క రైతుకు కొత్త చట్టంపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క రైతు సంఘాలతో, రెవెన్యూ మేధావులతో చర్చించి, ప్రజాభిప్రాయ సేకరణ తీసుకుని కులాకంషంగా చర్చించి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్, ఆర్డీవో సరిత, తహసిల్దార్లు, రైతులు, రైతు సంఘాల నాయకులు తదితరులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ వయస్సుకు మాత్రమే, ప్రజాసేవకు కాదు





• ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం సర్కిల్ కార్యాలయం లో విధులు నిర్వహించిన శానిటేషన్ జవాన్ గజేందర్ బాబు పదవీ విరమణ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవీ విరమణ అనేది వయస్సుకు మాత్రమే,ప్రజాసేవకు కాదని అన్నారు. గజేందర్ బాబు గత నలభై ఏళ్లుగా తన సేవలను ప్రజలకు అందిస్తూ కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల పరిధిలో మంచి ఉద్యోగిగా పేరు తెచ్చుకున్నారు. ఇలాంటి ఉద్యోగి సేవలు పదవీ విరమణ తర్వాత కూడా ప్రజలకు అవసరమని, వారు ఆయురారోగ్యాలతో సంపూర్ణ జీవితం కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు మల్లారెడ్డి, నరసింహా, వివిధ విభాగాల అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు చుట్టం.. భూ భారతి చట్టం

• రైతులకు భూభారతి చట్టంపై అవగాహన కల్పించిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు విశ్వాసం కల్పించే విధంగా, వారి భూములకు రక్షణ కవచంలా ఉండేలా భూ భారతి చట్టాన్ని తీసుకు వచ్చిందని, ఈ భూ భారతి చట్టం రైతులకు చుట్టమని పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జిహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన భూ భారతి చట్టం 2025 అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ హాజరై, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి, శేరిలింగంపల్లి తహసీల్దార్ వెంకారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, దొడ్ల వెంకటేష్ గౌడ్, జగదీశ్వర్ గౌడ్, నార్నే శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి ప్రసంగించారు. ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు కోసం ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం భూధార్ కార్డుల జారీ చేస్తుందని, రైతులకు ఉచిత న్యాయ సహాయం చేసే విధంగా వెసులుబాటు కల్పిస్తుందని తెలియచేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూ భారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2025లో పొందుపరిచిన అంశాలు రైతుల సమస్యల పరిష్కారానికి ఎంతో మేలు చేస్తాయని, భూమి అనేది ఒక రైతు జీవితానికి చాలా పెద్ద ఆధారమని, ముఖ్యంగా భూ భారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ చాలా కీలకమైనదని పేర్కొన్నారు. ఇకపై భూవివాదాలకు స్థానం లేకుండా భద్రమైన భూమి హక్కులు అందరికీ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలియచేసారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, ఈ చట్టంతో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చన్నారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాలు సైతం భూ భారతిలో పరిష్కారం చేసుకోవచ్చన్నారు. జూన్ నెల నుంచి తహసీల్దార్లు మండలంలోని ప్రతీ గ్రామంలో భూ భారతి సదస్సులు నిర్వహించి రైతులకు భూ సమస్యలపై అవగాహన కల్పించి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. రైతులు తమ భూములను ఆన్ లైన్లో చూసుకునే అవకాశం ఉంటుందని, గతంలో ఏవైనా భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని భూ భారతితో 90శాతం తహసీల్దార్ వద్దే పరిష్కారం అవుతాయని తెలిపారు. లేదంటే ఆర్డీవో, కలెక్టర్లకు అప్పీల్ చేసుకోవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూ భారతి చట్టంపై అవగాహనను ఏర్పరచుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఆర్ ఐ చంద్రారెడ్డి, ఆర్ ఐ శ్రీనివాస్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోకాపేటలో బసవ భవన్ ఏర్పాటుకు స్థలం కేటాయింపు

• పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్‌బండ్‌పై బసవేశ్వరుడి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుచేసి, ఏటా ఆయన జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నారని, లింగాయత్ జాతి గౌరవాన్ని మరింత పెంచేలా.. లింగాయత్‌ల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు, కోకాపేటలో బసవ భవన్ ఏర్పాటు కోసం విలువైన స్థలం కేటాయించి రూ.10 కోట్ల నిధులను సమకూర్చడం జరిగిందని పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. బుధవారం శ్రీ మహాత్మా బసవేశ్వర 892వ జయంతి సందర్భంగా హోప్ ఫౌండేషన్ ఛైర్మెన్ కొండా విజయ్ ఆధ్వర్యంలో హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి బసవేశ్వరుడి చిత్రపటానికి నివాళులు అర్పించిన, అనంతరం 200 మంది మహిళ సోదరిమణులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి చీరలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ మహాత్మ శ్రీ బస్వేశ్వర 892 వ జయంతి శుభాకాంక్షలు తెలియచేసారు. హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ ఆధ్వర్యంలో బస్వేశ్వరుడి జయంతి సందర్భంగా పేద మహిళలకు చీరలను అందచేయడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. విద్య, సమాజం, సమానత్వం గురించి పోరాటం చేసిన మహనీయుడు, సామాజిక ఆధ్యాత్మిక విప్లవకారుడు బసవేశ్వరుడని అన్నారు. అపూర్వ ప్రజాస్వామ్య వాది బసవేశ్వరుడు. పాల్కురి సోమనాథుడు తన ఆరాధ్య దైవమైన బస్వేశరునిపై బసవ పురాణం రాశారని, ఆయన గొప్పతనాన్ని గుర్తించిన భారత ప్రభుత్వం పార్లమెంట్ ప్రాంగణంలో బసవేశ్వరుని విగ్రహన్ని ఏర్పాటు చేసిందని అన్నారు. లింగాయత ధర్మకర్త సృష్టి కర్త మహాత్మ బస్వేశ్వరుడు విశ్వ గురువు. మహా మానవతా వాది, సంఘ సంస్కర్త, కుల, మత, వర్గ, వర్ణ వ్యవస్థను రూపుమాపడనికి క్రీ.శే. 12 వ శతాబ్దంలో నే పునుకున్న మొదటి సాంఘిక విప్లవకారుడు అని తెలియచేసారు. అదేవిధంగా స్త్రీ, పురుష అసమానతలు తొలగించడానికి కృషి చేసిన అభ్యుదయవాది అని, దళితులకు ఆలయ ప్రవేశం కలిపించిన ప్రగతి శీలి అని, మొట్టమొదట కులాంతర వివాహం చేసిన గొప్ప సంఘసంస్కర్త అని పేర్కొన్నారు. సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు బసవన్న జీవితంను ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన చూపిన బాటలో నడవాలని, యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం ఆయన జీవితం అని, బసవన్న ఆశయల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మల్లికార్జున్ శర్మ, నరేందర్ బల్లా, పాత్రికేయ మిత్రుడు పుట్టా వినయ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ పరిధిలో రాణించిన విద్యా కుసుమాలు

• ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ



**జవహర్‌నగర్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి విద్యార్థుల ఫలితాల జాబితాలో జవహర్ నగర్ విద్యా కుసుమాలు ఓ వెలుగు వెలిగాయి. కార్పొరేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు అజాముద్దీన్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో మొత్తం 139 విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 93 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పాఠశాల మొత్తం మీద 66.9 శాతం ఉత్తీర్ణత సాధించారు .న్యూ దేవేందర్ నగర్ విద్యార్థికి పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యధికంగా గౌస్/600 538 మార్కులు సాధించి ఈ పాఠశాలకు వన్నె తెచ్చారని తెలిపారు. కాగా బాలాజీ నగర్ ఉన్నత పాఠశాలలో కే. ఉష( 600/ 528) గెలీలియో డేవిడ్ (600 / 525) జీ. రూప (600 / 513) సింధు వర్షిని (600 / 511) అన్సు ప్రతాప్ సింగ్ (600/ 509) మొత్తం119 మంది విద్యార్థులు పాస్ అవ్వగా 75% ఉత్తీర్ణతగా నమోదయిందని ప్రిన్సిపల్ నరసింహ తెలిపారు. ఈ మేరకు పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13వ తారీకు వరకు జరగనున్నాయని ప్రభుత్వ పాఠశాల ల ప్రిన్సిపల్స్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉపాధ్యాయులు అర్హత ప్రమాణాలు కలిగి ఉండి ప్రభుత్వ ఉపాధ్యాయ కోర్సును చేసిన నిపుణులైన ఆధ్యాపకులు ఉంటారని వారి మార్గదర్శకత్వంలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. అనంతరం పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పెండింగ్ పనులను పూర్తి చేయండి

• జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్



**కాప్రా, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** కాప్రా డివిజన్ పరిధిలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని జిహెచ్ఎంసి జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. ఆయన కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణితో కలిసి కాప్రా డివిజన్ లో బుధవారం పర్యటించారు. భాస్కర్ రావ్ నగర్ లో అంతర్గత రోడ్ల ఏర్పాటు,సైనిక్ పురి పార్క్ లో తాయిలెట్ల నిర్మాణం, హైటెన్షన్ లైన్ రోడ్ లో స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులు చేపట్టాలని కార్పొరేటర్ స్వర్ణరాజ్ కోరారు. కందిగూడ, శ్రీచక్ర కాలనీ, ఎన్ ఆర్ ఐ కాలనీ లలో అంతర్గత రోడ్లు, షిరిడి కాలానీలో అంతర్గత సి సి రోడ్ల నిర్మాణం పనులకు నిధులు మంజూరు చేయాలన్నారు. సి యస్ నగర్ లో పూర్తయిన పార్క్ సుందరీకరణ పనులన మల్లికార్జున నగర్ లోని పూర్తయిన అంతర్గత సి సి రోడ్ల నిర్మాణము పనులను జోనల్ కమిషనర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లికార్జున నగర్ కాలనీ రెసిడెన్షియల్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఏళ్లతరబడి అభివృద్ధికి నోచుకోని తమ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణము చేపట్టిన కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణిని, జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని ఘనంగా సన్మానించి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమీషనర్ జగన్ , ఈఈ శ్రీ నాగేందర్ నాయక్ , డిఈబాలకృష్ణ పాల్గొన్నారు.

## పరశురాముని జయంతి వేళ ప్రత్యేకపూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 - జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్టపై గల పరశురాముడి దేవాలయంలో నిర్వహించిన పరశురాముడి జయంతి వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై పరశురామ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరశురాముడి కృపా కటాక్షలతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న కమిటీ హాల్ కు ఎమ్మెల్యే, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు శశిధర్ ముదిరాజ్, మెట్ల శ్రీను, బండ మహేందర్, జయకృష్ణ, ముంతాజ్, గుబ్బల లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు రాం గోపాల్ సింగ్, సునీల్ సింగ్, సౌరభ్ సింగ్, రాజేష్ సింగ్, ముకేశ్ సింగ్, మోహన్ సింగ్, ఐపి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో వైద్య నిబంధనలు పాటించని క్లినిక్‌లు

• చర్యలు చేపట్టిన వైద్య అధికారులు
• శ్రీసాయి ఫస్ట్ ఎయిడ్ సెంటర్, షాదాన్ క్లినిక్‌లు సీజ్
• నిర్వాహకులపై క్రిమినల్ కేసులు



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్30,(నినాదం న్యూస్):** తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సూచనల మేరకు అనధికార వైద్యులపై రాష్ట్ర వ్యాప్తంగా చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే అందులో బాగంగా మెడికల్ కౌన్సిల్ గైడ్‌లైన్స్ ప్రకారం నిబంధనల విరుద్ధంగా ఎలాంటి మెడికల్ అర్హతల లేకుండా అలోపాథిక్ వైద్యం నిర్వహిస్తున్న వ్యక్తులపై మేడ్చల్ జిల్లా వైద్య అధికారులు చర్యలు చేపట్టారు. సంబంధిత పోలీస్ స్టేషన్లలో ఎఫ్ఐఆర్ లు నమోదు చేసి క్రిమినల్ పై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. అర్హత వ్యక్తులు నడుపుతున్న ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు, క్లినిక్స్‌ను సీజ్ చేయాలనే ఆదేశాల మేరకు మల్కాజిగిరి ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న శ్రీసాయి ఫస్ట్ ఎయిడ్ సెంటర్, షాదన్ క్లినిక్లను అధికారుల బృందం సీజ్ చేసింది. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టి అక్రమంగా వైద్యం నిర్వహిస్తున్న ఈ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో మల్కాజిగిరి డివిజన్ ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శోభ రాణి, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ఉప జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా. వినోద్, డిపిఎంఒ జోసెఫ్, సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు ఇలాంటి దాడులు కొనసాగుతాయని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

- పారదర్శకంగా నే ప్రభుత్వ పథకాలు అమలు
- సంక్షేమ పథకాలను అడ్డుకోవడమే లక్ష్యంగా ప్రతిపక్షాల చర్యలు
- మీడియా సమావేశంలో టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి

**జమ్మికుంట, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలతోపాటు సంక్షేమ పథకాల అమలులో ఇచ్చిన మాట తప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా పాలన కొనసాగుతుందని టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, హుజురాబాద్ నియోజకవర్గం లో గతంలో పనిచేసిన ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, అప్పుడు ఎమ్మెల్సీగా పనిచేసి ఇప్పుడు ఎమ్మెల్యేగా పనిచేస్తున్న పాడి కౌశిక్ రెడ్డి 10 సంవత్సరాలలో కనీసం 10 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అందించలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి గ్రామానికి కొన్ని ఇండ్లను మొదటి విడతగా మంజూరు చేసి వారికి అందిస్తుండగా కొంతమంది బిజెపి బిఆర్ఎస్ నాయకులు మహిళలను రెచ్చగొడుతూ వారిని మానసికంగా దెబ్బతీస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్షాలు మాత్రం అడ్డుకుంటున్నాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. మంగళవారం ఇల్లంతకుంట మండలం సిరిసేడు గ్రామంలో 17 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని అవి కూడా పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కానీ కొంతమంది మహిళలను మభ్యపెట్టి గ్రామాలలో అలజడి సృష్టిస్తూ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చే విధంగా తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నియోజకవర్గం మొత్తం మీద కూడా కనీసం 17 మందికి ఇండ్లను అందించలేదని అలాంటిది ప్రతి గ్రామంలో మొదటి విడతగా ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి లబ్ధిదారులకు అందిస్తుండగా కావాలని దుష్ప్రచారం చేస్తూ లబ్ధిదారులను అయోమయానికి గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుకుంటూ భారం ఎక్కువైనప్పటికీ ఇచ్చిన మాట తప్పకూడదు అనే సంకల్పంతో హామీలను అమలు చేస్తూ ప్రజల మెచ్చే విధంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని ఆయన సందర్భంగా గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతులకు రెండు లక్షలలోపు రుణమాఫీ నాలుగు ఎకరాల లోపు రైతులకు రైతుబంధు నిరుపేదలకు రేషన్ ద్వారా సన్నబియ్యాన్ని అందిస్తూ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేసుకుంటూ పోతుందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ప్రసాదించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు గ్రామాలలో అలర్ట్ గా ఉంటూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలపాలని ప్రతిపక్షాల ప్రశ్నలకు ధీటుగా సమాధానం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.



## అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయండి

- లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలి
- ఆర్డీవోకు వినతి పత్రం అందించిన

మాజీ జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్.



**జమ్మికుంట, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అర్హులైన నిరుపేదలకు అందిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా ఎంపిక చేసి వారికి ఇండ్లను మంజూరు చేయాలని జమ్మికుంట మాజీ జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ హుజురాబాద్ ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ,,, ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి న్యాయంగా వారికి ఇండ్లను కేటాయించాలని ఆయన సూచించారు. గత ప్రభుత్వ హయాంలో వివిధ గ్రామాలలో కొన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అసంపూర్తిగా నిర్మించి వదిలేసారని ఈ ప్రభుత్వం వాటిని గుర్తించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లతో పాటు వాటిని కూడా కేటాయిస్తే ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమకు ఇందిరమ్మ ఇండ్లు వస్తాయన్న ఆశతో లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని అందరికి ఇండ్లను మంజూరు చేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీల అమలులో రాజకీయ జోక్యం లేకుండా పార్టీలకు అతీతంగా లబ్ధిదారులను గుర్తించి వారికి న్యాయం చేయాలని ఆయన కోరారు.

## పిచ్చి కుక్కల దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలు

**పరిస్థితి విషమం వరంగల్ కు తరలింపు**



**జమ్మికుంట, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన చెందిన రామంచ రాజు వనిత దంపతుల కుమారుడు అయాన్. ఇంట్లో ఆడుకుం టుండగా ఇంట్లోకి వీధి కుక్కలు ఒకేసారి చొరబడి ఒక కుక్క .తొడ పైభాగం తీవ్రంగా కరవడంతో తీవ్ర గాయాలయ్యాయి. హుటా హుటిన జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్లోని ఎంజిఎంకు బాలుని తరలించారు. గతంలో ఇదే మాదిరిగా వీధి కుక్కలు గ్రామంలోని పలు వురిని గాయపరిచి నప్పటికీ అధికారులు పట్టించుకోకుండా ఉదా సీన వైఖరిని ప్రదర్శిస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రహదారి కోసం యువకుడి ఆమరణ నిరాహార దీక్ష

- అధికారుల హామీతో దీక్ష విరమించిన సిలివేరు శ్రీకాంత్
- మద్దతు తెలిపిన పలువురు
- న్యాయం జరగకపోతే మళ్లీ ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తా




**జమ్మికుంట, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల 8వ వార్డు లోని సర్వే నంబర్ 793/ఏ/2, 793/బి లో గల స్మశాన వాటిక దారి స్థలము కబ్జా విషయమై ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన సామాజిక కార్యకర్త సిలివేరు శ్రీకాంత్. గత కొద్దిరోజులుగా మోతుల గూడెం గ్రామంలో ఉన్న స్మశాన వాటికకు వెళ్లే రహదారిని కబ్జా చేసి కాంపౌండ్ వాల్ నిర్మించారని వెంటనే దానిని తొలగించాలంటూ అధికారుల చుట్టూ తిరిగిన వారు స్పందించకపోవడంతో మంగళవారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం దగ్గర ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన సామాజిక కార్యకర్త సిలివేరు శ్రీకాంత్. శ్రీకాంత్ చేపట్టిన దీక్షకు సంఘీభావం తెలిపిన సామాజిక కార్యకర్త షేక్ సాబీర్ అలీ, పోడేటి రామస్వామి, కొండ్లె పాపయ్య, మంద సాంబయ్య, పరిమెల కిషోర్ వివిధ సామాజిక, ఉద్యమ, కుల సంఘాల ప్రతినిధులు. విషయం తెలుసుకున్న అధికారులు రహదారి విషయంలో అధికారులతో చర్చించి సరైన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇవ్వడంతో శ్రీకాంత్ నిరాహార దీక్షను విరమించుకున్నారు.

ఈ సందర్భంగా సిలివేరు శ్రీకాంత్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ఎం.పీ.ఆర్ గార్డెన్ సమీపాన ఉన్న హిందూ స్మశాన వాటికకు సంబంధించి ప్రజా ప్రయోజనార్థం ఉపయోగించే లక్షలాది రూపాయల విలువైన దారిని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేసిన స్థలాన్ని కాపాడే ప్రయత్నంలో భాగంగా జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లినను సంబంధిత సమస్య విషయంలో ఎలాంటి చర్యలు లేనందున ఈరోజు స్థానికతహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందని తెలిపారు.

ఇట్టి దీక్ష విషయమై జిల్లా ఉన్నత అధికారుల ఆదేశానుసారం స్థానిక తహసిల్దార్ జి. రమేష్ బాబు స్థానిక పట్టణ సి.ఐ వరంగంటి రవిలు తమ సిబ్బందితో దీక్ష శిబిరం వద్దకు చేరుకొని సంబంధిత సమస్యను రెండు రోజుల్లో పరిష్కరిస్తూ బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసు కుం టామని హామీ ఇస్తూ దీక్షను విరమింప చేశా రని తెలిపారు. న్యాయం జరగకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని ఆయన మరోసారి స్పష్టం చేశారు. తనకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని శ్రీకాంత్ అన్నారు.


## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సాంస్కృతికోత్సవ వేడుకలు



**జమ్మికుంట, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** జమ్మికుంటలోని ప్రభుత్వ డిగ్రీ పీ.జి కళాశాలలో బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ అధ్యక్షతన ఘనంగా కళాశాల సాంస్కృతికోత్సవ వేడుకలు జరిగాయి. కళాశాల విద్యాసంవత్సరం 2024-25 ముగింపును పురస్కరించుకొని కళాశాల సాంస్కృతికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదివి తమ లక్ష్యాలను సాధించాలన్నారు. ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. శ్రమించినప్పుడే ఉత్తమ ఫలితాలను సాధించగలుగుతామన్నారు. తృతీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు వచ్చే సంవత్సరంలో పీ.జి , బీ.ఈడి వంటి ఉన్నత కోర్సులు చదవాలన్నారు. అలాగే అర్హత ఉన్న ఉద్యోగాల కోసం పోటీపడాలన్నారు. అనంతరం విద్యార్థులు తమ ఆట, పాటలతో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్-ప్రిన్సిపాల్ డా.ఎస్. ఓదెలు కుమార్, డా. రాజేంద్రం, డా. గణేష్, డా.శ్యామల, డా. మాధవి, కిరణ్ కుమార్, ఉమాకిరణ్, రాజకుమార్, మమత, డా. రవి, ఎల్. రవిందర్, శ్రీనివాస్ రెడ్డి, సుష్మ, రవి ప్రకాశ్ రావు, డా. శ్రీనివాష్, కె. శ్రీనివాస్, రమేష్, ప్రశాంత్, సాయికుమార్, శ్రీకాంత్, అరుణ్ రాజ్, అనూష, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పదవీ విరమణ సహజం

**- ఎస్సారెస్పీ ఈఈ శశిభూషణ్**



**జమ్మికుంట, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, విరమణ అనంతరం కుటుంబాలతో ఆనందంగా జీవించాలని ఎస్సారెస్పీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) శశి భూషణ్ అన్నారు. ఎస్సారెస్పీ హుజురాబాద్ సబ్ డివిజన్-2 పరిధిలో ఉమెన్ మజ్దూర్ గా పనిచేసిన పర్వీన్ ఏప్రిల్ 30న పదవి విరమణ పొందారు. కాగా బుధవారం పర్వీన్ ఆత్మీయ వీడుకోలు సమావేశాన్ని కెసి క్యాంపు లోని డిఈ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈఈ శశిభూషణ్ మాట్లాడుతూ.. విశ్రాంత జీవితంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపడంతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పదవి విరమణ కేవలం వృత్తికే కానీ వ్యక్తిత్వానికి, మనసుకు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ లు వెంకట రామ వరప్రసాద్, రాము, రవీందర్, డీఏఓ నాగయ్య, ఏఈ రతీశ్, సహచర ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో పారమిత విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

**ఫలితాలలో 577 మార్కులతో టాపర్‌గా రామోజుల సాయీశ్వర్ నిలిచాడు**



**కరీంనగర్, ఏప్రిల్ 30(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి వార్షిక ఫలితాల్లో స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ ఫలితాలు కేవలం పారమితకు సంబంధించిన ఒకే పాఠశాలవి. ఈ ఫలితాలలో 577 మార్కులతో రామోజుల సాయీశ్వర్, 573 మార్కులతో గంగిల సాన్విత్ రెడ్డి , 571 మార్కులతో ఉమ్మెంతుల మనస్విని, 570 మార్కులతో అగస్త్య మహావీర అత్యధిక మార్కులు సాధించారు.550 ఆపైన మార్కులతో 39 మంది విద్యార్థులు, 500 మార్కులు ఆపైన 131 మంది విద్యార్థులు ఫలితాలు సాధించగా, 100% ఉత్తీర్ణతో పారమిత విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. బాలాజీ తెలిపారు.పారమిత విద్యాసంస్థలలో నైపుణ్యాలకు పెద్దపీట వేసి ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా విద్యార్థులను అన్నిరంగాలలో తీర్చిదిద్దడం జరుగుతుంది. ఈ పద్ధతిలో ఎక్కడా కూడా అధిక మార్కులు సాధించడానికి విద్యార్థులను బట్టి విధానానికి ప్రోత్సహించడం జరగదు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డా ఇ. ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, రాకేష్, ప్రాచీ, వినోదరావ్, వి.యు.ఎం. ప్రసాద్, టి.ఎస్వి. రమణ, హన్మంత రావు ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, సమన్వయకర్త శ్రీనాథ్ ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాలకు ఉత్తమ సహకారాన్నందించిన తల్లి తండ్రులకు చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాద రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూక మధురమ్మ ఆత్మ శైవైక్యం కావాలి

**మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన పింగళి రమేష్**



**జమ్మికుంట, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన నూక జగదీశ్వర్ శ్రీనివాస్ లా మాతృమూర్తి నూక మధురమ్మ మంగళవారం ఆకస్మిక మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె అంత్యక్రియలు బుధవారం విలాసాగర్ గ్రామంలో నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ హుజురాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ గందే రాధిక శ్రీనివాస్ మధురమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె ఆకస్మిక మృతి బాధాకరమని ఎప్పుడు నవ్వుతూ పలకరించే ఆమె మా మధ్య లేకపోవడం బాధాకరమని ఆమె ఎక్కడున్నా ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మధురమ్మ మృతి వార్త తెలుసుకున్న హుజురాబాద్ పట్టణ వర్తక సంఘం వైశ్య సంఘం నాయకులు భారీ ఎత్తున తరలివచ్చారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



**కరీంనగర్ ఏప్రిల్ 30(నినాదం న్యూస్):** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని కొత్తపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్వామి గౌడ్ అన్నారు కొత్తపెల్లి, కమాన్ పూర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని ఇందుకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## "పది" ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన శ్రీ కాకతీయ విద్యాసంస్థలు

- పరీక్ష ఏదైనా ఫలితాలు శ్రీ కాకతీయకే సొంతం
- విద్యార్థులను అభినందించిన శ్రీ కాకతీయ
- విద్యాసంస్థల చైర్మన్ ఆవిర్నేని సుధాకర్ రావు




**జమ్మికుంట, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్) :** బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి తన ప్రభంజనాన్ని కొనసాగించిన జమ్మికుంటలోని కాకతీయ విద్యా సంస్థలు. పరీక్ష ఏదైనా ఫలితాలు కాకతీయ విద్యా సంస్థలకు సాధ్యం. బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించిన మారబోయిన అద్వైత శ్రీ తన సత్తాను చాటుకుంది. ఇవే కాకుండా 589, 587, 586, 584, 583, 582 మార్కులు సాధించి ఎంతో మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. కాకతీయ విద్యాసంస్థలలో ప్రతి సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధిస్తూ జిల్లాలో తన ఉనికిని కొనసాగిస్తూ వస్తుంది. బుధవారం వెలుబడిన పదో తరగతి పరీక్షల పరీక్షలలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా కాకతీయ విద్యాసంస్థల అధినేత ఆవిర్నేని సుధాకర్ రావు మాట్లాడుతూ, పరీక్ష ఏదైనా ఫలితం కాకతీయ సొంతం అని ఆయన అన్నారు, మాకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు అధ్యాపక బృందానికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

రాబోయే రోజుల్లో మరింత మెరుగైన ఫలితాలు తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి కాకతీయ విద్యా సంస్థల పేరును నిలబెట్టాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఫలితాల సాధనలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని రాబోయే రోజుల్లో ప్రతి విద్యార్థి ఇదే ఉత్సాహంతో చదువుకొని మంచి ఫలితాలు సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## స్వదేశీ రైఫిల్ షూటింగ్ అకాడమీ ప్రారంభం

**కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్**



**కరీంనగర్, ఏప్రిల్ 30(నినాదం న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని భగత్ నగర్ లో నేడు స్వదేశీ రైఫిల్ షూటింగ్ అకాడమీని నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, ఒలంపిక్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందెల్లి మహిపాల్, మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్రావు, దిండిగాల మహేష్ తో కలిసి షూటింగ్ అకాడమీ ప్రారంభించారు. షూటింగ్ లో అత్యుత్తమ శిక్షణను పిల్లలకు అందించి, వారు దేశానికి పథకాలు తెచ్చే విధంగా వారిని తీర్చిదిద్దేటట్టు కృషి చేయాలని నిర్వాహకులకు సూచించారు. త్వరలో రైఫిల్ షూటింగ్‌కు సంబంధించిన పోటీలను కరీంనగర్లో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు మరియు షూటింగ్ అకాడమీ శిక్షకులు, పలువురు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన న్యూ మిలీనియం విద్యార్థులు

**100% ఉత్తీర్ణత మా లక్ష్యం..**

**మిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి**



**జమ్మికుంట, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మోగించారు, న్యూ మిలీనియం పాఠశాలకు చెందిన మేకల రాంచరణ్ 600 మార్కులకు గాను 559 మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా నిలిచారు, ఈ సందర్భంగా న్యూ మిలీనియం విద్యాసంస్థల చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, న్యూ మిలీనియం స్కూల్స్ స్థాపించినప్పటి నుండి ప్రతి సంవత్సరం అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ర్యాంకులు సాధించడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు విహార యాత్రలు క్రీడా పోటీలు క్విజ్ పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడం జరుగుతుందని జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేయబడిన న్యూ మిలీనియం విద్యాసంస్థలు కార్పొరేట్ సంస్థలతో పోటీ పడుతూ విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ముందుకు వెళుతుందని వెల్లడించారు. తల్లిదండ్రుల సహాయ సహకారాలతో న్యూ మిలీనియం విద్యాసంస్థలను మరింత ముందుకు తీసుకొని వెళ్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు సాధించిన విజయం పట్ల తల్లిదండ్రుల తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## పేదింట్లో వెలసిన విద్యా కుసుమాలు

**పది ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ**



**జమ్మికుంట, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** చదువుకు పేదరికం అడ్డు కాదు. కన్న తల్లిదండ్రులు కూలి పనులు చేస్తూ వారి బిడ్డలను ఉన్నతంగా చదివేయాలనే దృఢ సంకల్పంతో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుండగా వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివి కార్పొరేట్ పాఠశాలకు దీటుగా అత్యుత్తమ మార్కులు సాధించి అందరి చేత శభాష్ అనిపించుకుంటున్నారు ఈ విద్యార్థినీలు. జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన నసీరుద్దీన్ అశ్వియా దంపతుల కుమార్తె సుమయనుర్జాన్. చిన్నతనం నుండి చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థినిని తల్లిదండ్రులు సహాయ సహకారాలు అందిస్తూ వారు చేస్తున్న చిరు వ్యాపారాన్ని సైతం మరిచిపోయి జమ్మికుంట పట్టణంలోని మైనారిటీ స్కూల్లో చదివించారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో 561 మార్కులు సాధించి మండల స్థాయి మార్కులతో పాటు అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. అదే విధంగా జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన రవి పూల దంపతుల కుమార్తె గిరివేని స్పందన కోరపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తుంది. తండ్రి హమాలి పని చేస్తున్నప్పటికీ తనను కలలను సాకారం చేయాలని ఉద్దేశంతో చదువులో మంచి ప్రతిభను కనబరుస్తూ అందరిచేత మనలను పొందింది. అంతేకాకుండా మండల స్థాయిలో పదవ తరగతి ఫలితాలలో 557 మార్కులు సాధించి తన తండ్రి కలలు కన్నా కలను సాకారం చేసేందుకు మరింత పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసిస్తానని పేర్కొంది. ఈ పేదింటిలో విరిసిన విద్యా కుసుమాలకు కార్పొరేట్ స్థాయిలో ఉన్న విద్యావంతులు చేయూతన అందించి వారి కలలను సాకారం చేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థులను మండల విద్యాధికారిని హేమలత అభినందించారు.

## అన్నప్రసాద వితరణ

**కరీంనగర్, ఏప్రిల్ 30(నినాదం న్యూస్):** లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ ఆధ్వర్యంలో బొక్కల రేణుక జయరాం పెళ్లిరోజు సందర్భంగా బొమ్మకల్ సెంట్రల్ లైటింగ్ ఇటుక బట్టి వద్ద వలస కూలీలకు అవసరార్థులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జీ జోన్ చైర్ పర్సన్ లయన్ చింతల కిషన్ పటేల్,ఎంజేఫ్, క్లబ్ సెక్రెటరీ లయన్ బట్టు రాజేందర్, చింతల శివాని మహేష్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# తులసి ఆకులతో వ్యాధులను తగ్గించుకోవచ్చు..

సీజన్లు మారినప్పుడు సహజంగానే చాలా మందికి దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తుంటాయి. కొందరు జ్వరంతో కూడా బాధపడుతుంటారు. అయితే రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటే ఇలాంటి చిన్నపాటి అనారోగ్య సమస్యలు రాకుండా ముందుగానే జాగ్రత్త పడవచ్చు. కరోనా సమయంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిపై కోవిడ్ మహమ్మారి ఎలాంటి ప్రభావం చూపించిందో అందరికీ తెలిసిందే. కనుక ఎప్పుడైనా సరే ఇమ్యూనిటీ పవర్ అధికంగా ఉంటే రోగాలకు ఎలాంటి భయం చెందాల్సిన పనిలేదు. ఈ క్రమంలోనే రోగ నిరోధక శక్తిని పెంచే ఒక కషాయం గురించి ఇప్పుడు తెలుసుకుందాం. దీన్ని తయారు చేయడం చాలా సులభం. మన వంట ఇంట్లో లభించే పదార్థాలతోనే సహజసిద్ధంగా ఈ కషాయాన్ని తయారు చేసి తరచూ తాగవచ్చు. దీంతో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. ఇక ఆ కషాయం ఎలా తయారు చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**తయారీ ఇలా..**

నాలుగు గ్లాసుల నీటిలో అర టీస్పూన్ పసుపు, ఒక చిన్న దాల్చిన చెక్క ముక్క, నాలుగైదు తులసి ఆకులు, కొన్ని మిరియాలు, 2 లవంగాలు, కొద్దిగా వాము, యాలకులు వేసి ఆ నీటిని స్టవ్‌పై పెట్టి బాగా మరిగించాలి. నీరు 2 గ్లాసులు అయ్యే వరకు మరిగిస్తే చిక్కని కషాయం రెడీ అవుతుంది. దీన్ని రోజుకు ఒక కప్పు మోతాదులో తాగాలి. ఈ కషాయం చేయడం చాలా సులభం. ఒకసారి తయారు చేసి 4 రోజుల వరకు నిల్వ చేసి దాన్ని రోజూ కాస్త వేడి చేస్తూ తాగవచ్చు. ఇందులో వాడే పదార్థాలు అన్నీ సహజసిద్ధమైనవే. కనుక ఈ కషాయాన్ని తాగితే మనకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉండవు. ఈ కషాయాన్ని తాగితే అనేక ప్రయోజనాలు పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది.

**రోగ నిరోధక శక్తికి..**

తులసి కషాయాన్ని తాగడం వల్ల శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా శరీరం పోరాటం చేస్తుంది. ముఖ్యంగా సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ సమస్యల నుంచి బాధపడుతున్నవారు ఇంగ్లిష్ మెడిసిన్లను వాడే బదులు ఈ కషాయాన్ని తయారు చేసి రోజుకు 2 సార్లు తాగితే ఫలితం ఉంటుంది. తులసి కషాయాన్ని సేవిస్తుంటే గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. శ్వాస మార్గాల్లో ఉండే అడ్డంకి పోయి గాలి సరిగ్గా ఆడుతుంది. ఊపిరితిత్తుల వాపు తగ్గుతుంది. ఈ కషాయంలో విటమిన్లు ఎ, సి, కె అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది.

**జీర్ణ సమస్యలకు..**

తులసి కషాయాన్ని తాగడం వల్ల జీర్ణ వ్యవస్థకు సైతం ఎంతో మేలు జరుగుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆకలి పెరుగుతుంది. తులసి కషాయాన్ని తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

# వెక్కిళ్లు తగ్గాలంటే ఏం చేయాలి..

నినాదం అవని 10

మనకు వెక్కిళ్లు అనేవి సహజంగానే అప్పుడప్పుడు వస్తుంటాయి. సాధారణంగా భోజనం చేసే సమయంలో వెక్కిళ్లు రావడాన్ని మనం గమనించవచ్చు. కొందరు వేగంగా భోజనం చేసినప్పుడు లేదా భోజనం చేస్తూ ఎక్కువగా మాట్లాడుతున్నా, నీళ్లను టైముకు తాగకపోయినా కూడా వెక్కిళ్లు వస్తుంటాయి. ఇవి వచ్చేందుకు ప్రత్యేకంగా కారణాలు అంటూ ఏమీ ఉండవు. కానీ కొన్ని సార్లు వెక్కిళ్లు వస్తే వాటంతట అవే పోతాయి. కొన్ని సార్లు మాత్రం 48 గంటలకు పైగానే ఉంటాయి. శీతల పానీయాలను తాగేవారికి, మద్యం ఎక్కువగా సేవించే వారికి, ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉన్నవారికి, ఉష్ణోగ్రత సడెన్‌గా మారినప్పుడు, గాలిని బాగా పీల్చుకున్నప్పుడు, కారం, మసాలాలు ఉన్న ఆహారాలను అధికంగా తింటే వెక్కిళ్లు వస్తుంటాయి.

**కారణాలు ఇవే..**

వెక్కిళ్లు వచ్చినప్పుడు సాధారణంగా చాలా మంది నీళ్లను తాగుతారు. కొన్ని సార్లు 48 గంటలు గడిచినా వెక్కిళ్లు తగ్గవు. అలాంటి సందర్భాల్లో కచ్చితంగా డాక్టర్‌ను సంప్రదించాలి. లేదంటే నాడీ మండల



వ్యవస్థపై ప్రభావం పడుతుంది. నాడులు డ్యామేజ్ అయ్యే అవకాశాలు ఉంటాయి. కొందరికి గొంతులోకి వెంట్రుకలు లేదా ఇతర వస్తువులు వెళ్లినప్పుడు వెక్కిళ్లు వస్తాయి. ట్యూమర్లు, కొవ్వు కణతులు ఉన్నా, తీవ్రమైన గ్యాస్ సమస్య ఉన్నా, గొంతులో గర గర, నొప్పి, మంట ఉన్నా వెక్కిళ్లు వస్తుంటాయి. డయాబెటిస్ ఉన్నవారిలో, ఎలక్ట్రోలైట్స్ అసమతుల్యత ఏర్పడినప్పుడు, కిడ్నీ వ్యాధులు ఉన్నవారిలోనూ వెక్కిళ్లు సాధారణంగా తరచూ వస్తూనే ఉంటాయి.

**ఈ చిట్కాలను పాటించాలి..**

వెక్కిళ్లు వచ్చినప్పుడు కొందరు వెంట వెంటనే నీళ్లను తాగుతారు. ఇలా తాగితే వెక్కిళ్లు తగ్గవు సరికదా ఇంకా ఎక్కువయ్యే అవకాశాలు ఉంటాయి. వెక్కిళ్లు వచ్చినప్పుడు నీళ్లను చిన్న సిప్‌లా తాగి లోపలి నుంచి వచ్చే గ్యాస్‌ను వెంటనే నోటి ద్వారా త్రేన్పు రూపంలో బయటకు తీయాలి. దీంతో వెక్కిళ్లు వెంటనే తగ్గిపోతాయి. అంతేకానీ నీళ్లను వెంట వెంటనే తాగకూడదు. అలాగే ఒక పేపర్ బ్యాగ్‌ను తీసుకుని మీ నోటి చుట్టూ దాన్ని బిగించి అందులోకి గాలిని వదులుతూ పీలుస్తూ ఉండాలి. ఇలా చేస్తున్నా కూడా వెక్కిళ్లను తగ్గించుకోవచ్చు. వెక్కిళ్లు వచ్చినవారు వెంట వెంటనే శ్వాస తీసుకోకూడదు. నెమ్మదిగా గాలి పీల్చి వదులుతూ ఉండాలి. 1 నుంచి 5 వరకు లెక్క పెడుతూ గాలి పీల్చాలి. మళ్లీ అలాగే లెక్క పెడుతూ గాలిని వదలాలి. ఇలా చేస్తున్నా కూడా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు.

**48 గంటలకు మించితే..**

నేలపై కూర్చుని మీ మోకాళ్లను ఛాతి వరకు తేవాలి. అందుకు అవసరం అయితే కాస్త ముందుకు వంగాలి. ఇలా చేస్తున్నా కూడా వెక్కిళ్లను తగ్గించుకోవచ్చు. అలాగే చల్లని నీళ్లను తాగితే వేగస్ నాడి యాక్టివేట్ అవుతుంది. ఇది వెక్కిళ్లు తగ్గేలా చేస్తుంది. గొంతులో ఐస్ నీళ్లను పోసి పుక్కిలిస్తున్నా కూడా ఈ సమస్య తగ్గుతుంది. వెక్కిళ్లు బాగా వస్తున్నప్పుడు చక్కెర కూడా పనిచేస్తుంది. నోట్లో కాస్త చక్కెర వేసుకుని తింటున్నా కూడా వెక్కిళ్లను తగ్గించుకోవచ్చు. నిమ్మరసాన్ని చప్పరిస్తుంటే గొంతులో ఉండే నాడులు ఉత్తేజితం అవుతాయి. ఇవి వెక్కిళ్లను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. పావు టీస్పూన్ వెనిగర్‌ను తీసుకుని చప్పరిస్తున్నా కూడా వెక్కిళ్లను తగ్గించుకోవచ్చు. వెక్కిళ్లు మనకు వచ్చే అతి సాధారణ సమస్యే అయినప్పటికీ కొన్ని సందర్భాల్లో ఇవి ప్రాణాంతకం అవుతాయి. కనుక 48 గంటలకు మించి ఇవి ఉంటే మాత్రం కచ్చితంగా డాక్టర్‌ను కలవాల్సి ఉంటుంది.

# రోడ్డు పక్కన ఈ పండ్లు కనిపిస్తే.. విడిచిపెట్టకుండా తినండి

విదేశాల నుంచి వచ్చే పండ్ల కన్నా మన దగ్గర స్థానికంగా లభించే కొన్ని రకాల పండ్లలోనే పోషకాలు అధికంగా ఉంటాయి. కానీ అలాంటి పండ్ల గురించి చాలా మందికి తెలియదు. అలాంటి పండ్లలో లసోరా పండ్లు కూడా ఒకటి. ఇవి చూసేందుకు అంత ఆకర్షణీయంగా ఉండవు. కానీ ఇవి అందించే ప్రయోజనాలు మాత్రం అమోఘమనే చెప్పాలి. లసోరా పండ్లనే గ్లూ బెర్రీ లేదా ఇండియన్ చెర్రీ అని కూడా పిలుస్తారు. ఈ పండ్లను అనేక ఆయుర్వేద ఔషధాల తయారీలో ఎంతో పురాతన కాలం నుంచే ఉపయోగిస్తున్నారు. మనకు రహదారుల పక్కన చెట్లకు ఈ కాయలు ఎక్కువగా కనిపిస్తుంటాయి. కానీ ఇవి ఔషధ గుణాలను కలిగి ఉంటాయన్న విషయం చాలా మందికి తెలియదు. లసోరా పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్‌ను ఈ పండ్లు కలిగి ఉంటాయి. కనుక ఈ పండ్లను తింటే అనేక లాభాలను పొందవచ్చు.

**కంటి సమస్యలకు..**

లసోరా పండ్లలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. కంటి చూపును మెరుగు పరుస్తుంది. ఈ పండ్లను తింటుంటే అన్ని



రకాల కంటి సమస్యలు తగ్గిపోతాయి. లసోరా పండ్లలో విటమిన్ సి కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అలాగే చర్మం కాంతివంతంగా ఉండేలా చేస్తుంది. లసోరా పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. బీపీ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. లసోరా పండ్లలో ఉండే క్యాల్షియం ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది.

**ఎముకల ఆరోగ్యానికి..**

ఈ పండ్లలో ఫాస్ఫరస్, జింక్, ఐరన్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలు త్వరగా అతుక్కునేలా చేస్తాయి. విరిగిన ఎముకలతో బాధపడుతున్న వారు తరచూ ఈ పండ్లను తింటే ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. ఎముకలకు బలం కలుగుతుంది. లసోరా పండ్లలో ప్రోటీన్లు సైతం ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంతోపాటు కండరాలు నిర్మాణం అయ్యేలా చేస్తాయి. ఈ పండ్లలో ఉండే ఫైబర్ జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. ముఖ్యంగా మలబద్దకం నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. లసోరా పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాలు పెరగకుండా చూస్తాయి. కణజాలం దెబ్బ తినకుండా రక్షిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె జబ్బుల వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

**షుగర్ లెవల్స్‌కు..**

లసోరా పండ్లను తింటే దగ్గు, గొంతు నొప్పి, గొంతులో గరగర, మంట వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆస్తమా ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఈ పండ్లలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి ఊపిరితిత్తుల వాపులను తగ్గిస్తాయి. దీంతో ఆస్తమా నుంచి బయట పడవచ్చు. లసోరా పండ్లలో యాంటీ హైపర్ టెన్సివ్ గుణాలు ఉంటాయి. అంటే ఈ పండ్లను తింటుంటే బీపీ నియంత్రణలో ఉంటుందన్నమాట. లసోరా పండ్లు షుగర్ లెవల్స్‌ను సైతం తగ్గించగలవు. ఈ పండ్లలో యాంటీ డయాబెటిక్ గుణాలు ఉంటాయి. తరచూ ఈ పండ్లను తింటుంటే షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు చేస్తాయి. లసోరా పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు లివర్‌ను శుభ్రం చేస్తాయి. లివర్‌లో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు పోయేలా చేస్తాయి. దీంతో లివర్ ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఫ్యాటీ లివర్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలా ఈ పండ్లను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. కనుక ఈ పండ్లు మీకు కనిపిస్తే విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి.

## నినాదం మార్కెట్ NINADAM MARKET

# బ్యాంకు కస్టమర్లకు అలర్ట్..

**మే 1 నుంచి ఏటీఎం ఛార్జీల బాదుడు.. ఎంతంటే..**

ఏటీఎం నెట్‌వర్క్ కోసం ఇతరులపై ఎక్కువగా ఆధారపడే బ్యాంకులపై ఏటీఎం ఛార్జీల పెరుగుదల ఇప్పుడు ఎక్కువ ప్రభావాన్ని చూపుతుంది. నాన్-హోమ్ బ్యాంక్ ఏటీఎంల నుండి డబ్బు తీసుకోవడానికి లేదా బ్యాలెన్స్ తనిఖీ చేయడానికి వినియోగదారులు ఇప్పుడు మరిన్ని ఛార్జీలు చెల్లించాల్సి.. కార్డు ఉంటే, మీకు అవసరమైన చోట నగదు తీసుకోవచ్చు. కానీ మే 1 నుండి మీరు %ూవీ% నుండి డబ్బు తీసుకోవడానికి లేదా బ్యాలెన్స్ తనిఖీ చేయడానికి మునుపటి కంటే ఎక్కువ చెల్లించాల్సి ఉంటుంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతిపాదనను ఆర్‌బిఐ ఆమోదించిన తర్వాత, ఇతర బ్యాంకుల ఎటిఎంల నుండి డబ్బును ఉపసంహరించుకోవడం ఇప్పుడు ఖరీదైనదిగా మారుతుంది. మే 1, 2025 నుండి, మీరు వేరే బ్యాంకు %ూవీ% నుండి ఒక నిర్దిష్ట పరిమితి తర్వాత డబ్బు తీసుకుంటే రూ. 17 చెల్లించడానికి బదులుగా, మీరు ఇప్పుడు రూ. 19 చెల్లించాలి. బ్యాలెన్స్ తనిఖీ చేయడానికి ఛార్జీని కూడా రూ. 7 నుండి రూ. 9 కి పెంచారు. బ్యాంక్ తన కస్టమర్లకు మెట్రో నగరాల్లోని ఇతర ఏటీఎంలలో నెలకు 5 ఉచిత లావాదేవీలు, నాన్-మెట్రోలలో 3 ఉచిత లావాదేవీల పరిమితిని ఇస్తుంది. ఇది కాకుండా మీరు లావాదేవీపై ఈ పెరిగిన ఛార్జీని చెల్లించాలి. ఏటీఎం నెట్‌వర్క్ కోసం ఇతరులపై ఎక్కువగా ఆధారపడే బ్యాంకులపై ఏటీఎం ఛార్జీల పెరుగుదల ఇప్పుడు ఎక్కువ ప్రభావాన్ని చూపుతుంది. నాన్-హోమ్ బ్యాంక్ ఏటీఎంల నుండి డబ్బు తీసుకోవడానికి లేదా బ్యాలెన్స్ తనిఖీ చేయడానికి వినియోగదారులు ఇప్పుడు మరిన్ని ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అటువంటి పరిస్థితిలో ఈ పెరిగిన ఛార్జీ తర్వాత ఏటీఎంలను ఎక్కువగా ఉపయోగించే వ్యక్తులు అదనపు ఛార్జీని నివారించడానికి వారి హోమ్ బ్రాంచ్ ఏటీఎంను ఉపయోగించడం మంచిది. లేదా డిజిటల్ చెల్లింపు ఎంపికను ఉపయోగించాలి. ఏటీఎంలలో రూ.100, రూ.200 నోట్ల సంఖ్యను పెంచాలని అన్ని బ్యాంకులు, వైట్-లేబుల్ ఏటీఎం ఆపరేటర్లను ఆర్‌బీఐ ఆదేశించింది. దీని కింద 75 శాతం %ూవీ%లలో సెప్టెంబర్ 30, 2025 నాటికి కనీసం ఒక రూ.100, రూ.200 నోట్ల క్యాసెట్ ఉండాలి. దీని తర్వాత మార్చి 31, 2026 నాటికి 90 శాతం ఏటీఎంలలో ఈ సౌకర్యం అందుబాటులోకి రావాలి. ఆదేశం తర్వాత రూ.500 నోట్లకు బదులుగా రూ.100 లేదా రూ.200 నోట్లు ఎక్కువగా అవసరమయ్యే వారికి ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. ఇప్పుడు వారు ఈ నోట్లను ఏటీఎం నుండి సులభంగా తీసుకోవచ్చు.



# వినియోగదారులకు షాకిచ్చిన అమూల్.. పాల ధరలు పెంపు!

పాడి రైతుల నుండి ముడి పాల సేకరణ ఖర్చు పెరగడం వల్ల ధరల పెరుగుదలకు కారణమని మదర్ డెయిరీ పేర్కొంది. గత కొన్ని నెలలుగా పాల కొనుగోలుకు అధిక ధరలు చెల్లించినప్పటికీ, తాము ధరలను పెంచలేదని మదర్ డెయిరీ.. మదర్ డెయిరీ తర్వాత ఇప్పుడు అమూల్ కూడా పాల ధరను రూ.2 పెంచింది. మంగళవారం రాత్రి ముందుగా మదర్ డెయిరీ పాల ధరను రూ.2 పెంచింది. ఇది ఏప్రిల్ 30 బుధవారం నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. అమూల్ పాల కొత్త ధర మే 1 గురువారం నుండి దేశవ్యాప్తంగా వర్తిస్తుంది. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో మదర్ డెయిరీ టోన్డ్ (బల్క్ వెండ్) పాల ధర లీటరుకు రూ.54 నుంచి రూ.56కి పెరుగుతుంది. ఫుల్ క్రీమ్ మిల్క్ ధర లీటరుకు రూ.68 నుంచి రూ.69కి పెరుగుతుంది. దీనితో పాటు టోన్డ్ మిల్క్ (పౌచ్) ధరను లీటరుకు రూ.56 నుండి రూ.57కి పెంచారు. డబుల్ టోన్డ్ పాల ధర లీటరుకు రూ.49 నుంచి రూ.51కి పెరిగింది. ఆవు పాల ధర లీటరుకు రూ.57 నుంచి రూ.59కి పెరిగింది.

**గత కొన్ని నెలల్లో ధర 4 నుండి 5 రూపాయలు పెరిగింది:**




మదర్ డెయిరీ అధికారి మాట్లాడుతూ.. సేకరణ ఖర్చు నిరంతరం పెరుగుతోంది. గత కొన్ని నెలలుగా ధరలు లీటరుకు 4-5 రూపాయలు పెరిగాయి. మదర్ డెయిరీ తన సొంత అవుట్‌లెట్‌లు, సాధారణ వాణిజ్యం, ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ఢిల్లీ-ఎన్‌సిఆర్ మార్కెట్‌లో రోజుకు దాదాపు 35 లక్షల లీటర్ల పాలను విక్రయిస్తుంది. రైతుల జీవనోపాధికి మద్దతు ఇస్తూనే వినియోగదారులకు నాణ్యమైన పాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూసుకోవడానికి కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు. పాడి రైతుల నుండి ముడి పాల సేకరణ ఖర్చు పెరగడం వల్ల ధరల పెరుగుదలకు కారణమని మదర్ డెయిరీ పేర్కొంది. గత కొన్ని నెలలుగా పాల కొనుగోలుకు అధిక ధరలు చెల్లించినప్పటికీ, తాము ధరలను పెంచలేదని మదర్ డెయిరీ తెలిపింది. దీనికి తోడు దేశవ్యాప్తంగా వేడి కారణంగా పాల ఉత్పత్తి మరింత ప్రభావితమయ్యే అవకాశం ఉందని తెలిపింది.

# పీఎఫ్ ఖాతాదారులకు గుడ్‌న్యూస్

ఖాతా బదిలీ మరింత సులభం

భారతదేశంలో జనాభాకు అనుగుణంగా ఉద్యోగుల సంఖ్య కూడా అధికంగా ఉంటుంది. ముఖ్యంగా ప్రైవేట్ రంగంలో ఉద్యోగుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి వారికి రిటైర్‌మెంట్ తర్వాత ఆర్థిక భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) పథకాన్ని అమలు చేస్తుంది. మన దేశంలో కోట్లల్లో పీఎఫ్ ఖాతాదారులు ఉన్నారు. మన దేశంలో ఉద్యోగస్తుల్లో చాలా మందికి పీఎఫ్ ఖాతా ఉంటుంది. అయితే అనుకోని సందర్భంలో ఉద్యోగం మానేసి వేరే ఉద్యోగంలో చేరాలంటే ఈ పీఎఫ్ ఖాతా బదిలీ పెద్ద ప్రహసనంగా మారుతుంది. ముఖ్యంగా గతంలో ఉద్యోగం చేసే కంపెనీ పీఎఫ్ ఖాతా బదిలీలో అలసత్వం చూపించడంతో సగటు ఉద్యోగి చాలా ఇబ్బందిపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి కష్టాలకు చెక్ పెట్టేలా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ మార్పుపై ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) ఖాతా బదిలీని సులభతరం చేసింది. ఇకపై యజమాని ధ్రువీకరణ లేకుండానే పీఎఫ్ ఖాతా బదిలీ చేసుకునే అవకాశం ఇచ్చింది. ఈపీఎఫ్ఓ అప్‌డేటెడ్ ఫారమ్-13 ద్వారా బదిలీ క్లెయిమ్‌లకు యజమాని ఆమోద అవసరాన్ని




తొలగించిందని ఈపీఎఫ్ఓ అధికారులు ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. ఇప్పటివరకు ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలను బదిలీ చేయడంలో రెండు ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) కార్యాలయాలు పాల్గొన్నాయి. పీఎఫ్ మొత్తాన్ని బదిలీ చేసిన సోర్స్ ఆఫీస్, డెస్టినేషన్ ఆఫీస్ రెండింటి ద్వారా పీఎఫ్ ఖాతా బదిలీ చేయాల్సి వచ్చేది. అయితే ఇక నుంచి బదిలీదారు (మూలం) కార్యాలయంలో బదిలీ క్లెయిమ్ ఆమోదించాక మునుపటి ఖాతా ఆటోమెటిక్‌గా బదిలీదారు (గమ్యస్థానం) కార్యాలయంలో సభ్యుని ప్రస్తుత ఖాతాకు తక్షణమే బదిలీ అవుతుందని ఈపీఎఫ్ఓ అధికారులు చెబుతున్నారు. ఈ అప్‌డేటెడ్ సిస్టమ్ పన్ను విధించదగిన పీఎఫ్ వడ్డీపై టీడీఎస్‌కు సంబంధించిన కచ్చితమైన గణనను సులభతరం చేస్తుందని పేర్కొంటున్నారు. అలాలే పీఎఫ్ ఖాతాలోని పన్ను విధించదగిన, పన్ను విధించబడని భాగాల విభజన చేసుకోవచ్చని వివరిస్తున్నారు. ఈ అప్‌డేట్ వల్ల 25 కోట్ల మంది సభ్యులు లాభపడతారని, ఇక నుంచి ఖాతా బదిలీ ప్రక్రియ మొత్తం బదిలీ వేగవంతం అవుతుందని పేర్కొంటున్నారు. సభ్యుల ఖాతాలకు నిధులను సకాలంలో జమ చేయడానికి సభ్యుల ఐడీ, అందుబాటులో ఉన్న ఇతర సభ్యుల సమాచారం ఆధారంగా యూఏఎన్ లను బల్క్ జనరేట్ చేసే సౌకర్యాన్ని ప్రవేశపెట్టారు. ఆ మేరకు ఒక సాఫ్ట్‌వేర్ రూపొందించి ఎఫ్ఓ ఇంటర్‌ఫేస్ ద్వారా ఫీల్డ్ ఆఫీసులకు అందుబాటులో ఉంచారు. అలాంటి సందర్భాల్లో యూఏఎన్‌లను బల్క్ జనరేట్ చేయడానికి, ఈపీఎఫ్ఓ ??అప్లికేషన్‌లో ఆధార్ అవసరం లేకుండా గత సంచితాలను లెక్కించడానికి వీలు కల్పిస్తుంది. అయితే పీఎఫ్ నిల్వలను రక్షించడానికి రిస్క్ తగ్గింపు చర్యగా అలాంటి అన్ని యూఏఎన్‌లను స్తంభింపచేసిన స్థితిలో ఉంచుతారు. అలాగే ఆధార్‌ను సీడింగ్ చేసిన తర్వాత మాత్రమే వాటిని అమలులోకి తెస్తారు. ఈ చర్యలన్నీ సభ్యులకు సేవలను గణనీయంగా మెరుగుపరుస్తాయని, దీర్ఘకాలిక ఫిర్యాదులను తగ్గిస్తాయని ఈపీఎఫ్ఓ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**పెద్దపల్లి, ఏప్రిల్ 30(నినాదం):** యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి, జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, కోటి 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని,వీరికి 2 వేల 289 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని, యాసంగి పంట కింద ఇప్పటి వరకు కొనుగోలు చేసిన 8.8 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో రైతులు ధర్నా చేయాల్సిన పరిస్థితి ఎక్కడ రావద్దని మంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియట్ గోదాముల కేటాయింపు జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని మంత్రి పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు.

రైతుల దగ్గర నుంచి మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు దానం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు.హార్వెస్టర్ల తో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పంట కోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు.రైస్ మిల్లర్లు తాలు,తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మేనేజర్ శ్రీకాంత్, డీఎస్ఓ రాజేందర్, డి.ఆర్డి.ఓ కాలిందిని,సంబంధిత అధికారులు,

## పది ఫలితాల్లో కాకతీయ హైస్కూల్ ప్రభంజనం



**మంథని ఏప్రిల్ 30( నినాదం న్యూస్):** మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ లో గత మార్చి నెలలో జరిగిన పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలను బుదవారం విడుదల చేశారు. పాఠశాలలో మొత్తము 42 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. హాజరైన విద్యార్థులలో 100% ఫలితాలు సాధించారు. ఈ ఫలితాలలో దుర్గం త్రేక్ష 600/ 579 మార్కులు సాధించి మండలంలోని టాపర్ గా నిలిచింది. అదేవిధంగా పాఠశాలలో భాసాని సిరి వర్షిని 567 మార్కులు సాధించి పాఠశాలలో రెండవ ర్యాంకు సాధించింది. పాఠశాల ఫలితాల్లో 500 కు పైగా 22 మంది విద్యార్థులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన దుర్గం తెక్ష, భాసాని శ్రీ వర్షిని పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి అభినందించారు. గతంలో చెప్పినట్లుగా గత నాలుగు సంవత్సరాల నుంచి మంథని మండలంలో కాకతీయ పాఠశాల టాపర్ గా నిలుస్తూ అత్యధిక మార్కులు సాధించి విద్యార్థిని విద్యార్థులను పోషకులకు సహకరించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి, పావనీ అభినందించారు. అనంతరం టపాసులు పేల్చి స్వీట్లు పంచి సంబరాలు జరిపారు.

## 96.89 శాతం విద్యార్థుల ఉత్తీర్ణత

**- జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి**

**పెద్దపల్లి, ఏప్రిల్30 (నినాదం):** బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పెద్దపల్లి జిల్లాకు చెందిన 96.89 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.
10 వ తరగతి లో మొత్తం 7 వేల 387 మంది విద్యార్థులు పెద్దపల్లి జిల్లాలో హాజరు కాగా 7 వేల 157 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, 108 పాఠశాలల్లో 100 శాతం పాస్ పర్సంటేజ్ నమోదయిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కుల వ్యవస్థను నిర్మూలించిన మహనీయుడు బసవేశ్వరుడు



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 30(నినాదం న్యూస్):** సమాజంలో కుల వ్యవస్థను వ్యతిరేకించి ఆధ్యాత్మికతను ప్రేరేపించిన మహనీయుడు బసవేశ్వర అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బసవేశ్వర జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, జిల్లా అధికారులు, కుల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై విశ్వగురు బసవేశ్వరుని చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 12వ శతాబ్దపు సాధువు, సామాజిక సంస్కర్త, బసవేశ్వరుడు పుట్టినరోజును బసవ జయంతిగా జరుపుకుంటున్నామని, బసవేశ్వరుడు కుల వ్యవస్థను వ్యతిరేకించడమే కాకుండా పనిని ఆరాధించమని, ఏమీ ఆశించకుండా సమాజానికి సేవ చేయాలని తెలపడం జరిగిందని, అనుభవ మంటపం అనే ఆధ్యాత్మిక వేదికను స్థాపించి సమానత్వం, సామాజిక న్యాయం అందరికీ అందేలా కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల ప్రభంజనం




**పెద్దపల్లి, ఏప్రిల్ 30(నినాదం) :** పదవ తరగతి ఫలితాలలో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉప్పు వైష్ణవి-572,బొజ్జ అక్షర -557, బొంకూరి విష్ణు - 542, మారం శ్రావ్య - 542, శిఫానా అంజుమ్-537,చింతల లక్ష్మి శ్రీ -535,గంట సందీప్-534, గాండ్ల అనురాగ్-512,కంచి శివ సాయి - 504 మార్కులు సాధించిడమే కాకుండా 100% ఉత్తీర్ణత సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, ఒక పటిష్టమైన ప్రణాళికతో, నిరంతరం వివిధ పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయడం మూలంగానే బుదవారం అద్భుత ఫలితాలను సాధించారని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను, నిరంతరం విద్యార్థుల పురోగతిని పర్యవేక్షిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయులు రజియుద్దీన్, మహేష్, సృజన, రిజ్వాన్, లింగేశ్వర్ పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు

- జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్య క్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్
- కనుకుల,తొగర్రాయి ఎక్స్ రోడ్ వద్ద చలివేంద్రాలు ప్రారంభించిన తాళ్లపల్లి






**సుల్తానాబాద్, ఏప్రిల్ 30(నినాదం న్యూస్):** ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ప్రారం భించామని పెద్దపల్లి జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్య క్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మం డలం కనుకుల, తొగ ర్రాయి ఎక్స్ రోడ్ వద్ద చలివేంద్రాలు ప్రారంభించా డు.అనంతరం ఆయన మాట్లాడుతూ, వేసవి కా లం ముదురుతున్న ఎండలతో కనుకుల, రాముని పల్లి, మంచిరామి, తొగర్రాయి గ్రామాల ప్రజల దా హార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాలు దోహదపడ తాయని అన్నారు.అలాగే తాళ్ళపల్లి ఆగయ్య ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉం టాయి అనీ అపద ఉన్నచోట తాళ్ళ పల్లి మనోజ్ గౌడ్ తప్పకుండా విద్య ,ఉపాధి, వై ద్య,క్రీడా పరమైన అవసరాలకు తప్పకుండా ముం దు ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు జిల్లా అధ్యక్షులు పాల రామా రావు, వాసు,రామచంద్ర రెడ్డి,కర్రే కుమార్,తిరుప తి రెడ్డి,కుమార్ బాబు, మైలారం నారాయణ, ఇ ల్లందుల శ్రీనివాస్, డాక్టర్ శ్రీనివాస్,కోట కుమార్ రెడ్డి,బోగసాయి,సతీష్,కోతిరెడ్డి రాంరెడ్డి, బిఆర్ఎ స్ యూత్ ఇంచార్జి రా జు, అంజయ్య, శ్రీనివాస్, ఓర్రే అజయ్,తుమ్మ రాజేశం,ఉప్పు సది, శశి, క్యా దాసి ప్రణయ్, ప్రజలు పాల్గొ న్నారు.

## పది ఫలితాలలో కృష్ణవేణి స్కూల్ ప్రభంజనం



**మంథని టౌన్ ఏప్రిల్ 30 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో మంథని పట్టణంలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 100శాతం ఫలితాలతో పాటు అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించింది. జిల్లాస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల యాజమాన్యం పేర్కొన్నారు. ఈ ఫలితాలు సాధించిన విద్యార్థి నీ, విద్యార్థులు లక్ష్మీ సూర్య 576/600, ఇ . ధనుష్ 572/600, జి. చైత్ర 565/600, ఐ. చేస్త్రజ్ఞ 560/600, వి. మహిత 555/600 మార్కులతో మంథని పట్టణంలో ఒక నూతన చరిత్రను సృష్టించారు. ఈ ఫలితాలలో ఈ పాఠశాల కు చెందిన 22 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా ఫలితాలను సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. అలాగే అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి కృషిచేసిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు ,ఇందుకు సహకరించిన విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మే 8 లోపు ఆడిట్ నిర్వహణకు దరఖాస్తులు సమర్పించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ




**పెద్దపల్లి, ఏప్రిల్30 (నినాదం) :** జిల్లాలోని మున్సిపల్ రికార్డుల ఆడిట్ నిర్వహణకు ఆసక్తి గల ఆడిటర్లు మే 8 లోపు దరఖాస్తులు సమర్పించాలని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఉన్న రామగుండం నగరపాలక సంస్థతో పాటు పెద్దపల్లి ,సుల్తానాబాద్,మంథని మున్సిపాలిటీ లలోని ఏరియా లెవెల్ ఫెడరేషన్,టౌన్ లెవెల్ ఫెడరేషన్ కు సంబంధించిన రికార్డులను,ఆడిట్ చేయడానికి ఆసక్తి అర్హత అనుభవం కలిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఆడిటర్లు పూర్తి వివరాలతో పాటు తగిన ధ్రువీకరణ పత్రాలను జతచేస్తూ దరఖాస్తు సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఆడిట్ నిర్వహణకు ఆసక్తి అర్హత కలిగిన ఆడిటర్లు తమ దరఖాస్తులను పథక సంచాలకులు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ వారి కార్యాలయంలో మే 08 లోపు సమర్పించాలని,ఇతర వివరాలకు చరవాణి నెంబర్ 6304894940 నందు సంప్రదించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు



- జిల్లా ఎస్పీడివి శ్రీనివాసరావు ఐపీఎస్

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 30(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల దృష్ట్యా, ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి ఏప్రిల్ 30 వ తేదీ నుండి మే 31 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఏలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, రాస్తారోకో, ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు, జన సమూహం అలాంటివి పూర్తిగా నిషేధం అన్నారు. చట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని హెచ్చరించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నా ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు.

## పది ఫలితాల్లో మైనార్టీ గురుకుల బాలుర 3 విద్యార్థుల ప్రభంజనం

- ప్రిన్సిపల్ పోరండ్ల చంద్రమోహన్



**సుల్తానాబాద్, ఎప్రిల్ 30(నినాదం న్యూస్):** పదవ తరగతి ఫలితాలలో సుల్తానాబాద్ మండ లం దుబ్బపల్లిలోని మైనారిటీ గురుకుల పాఠశాల కరీంనగర్ బాలురు 3 విద్యార్థులు వంద శాతం ఉ త్తీర్ణత సాధించి విజయకేతనం ఎగరవేశాలని పా ఠశాల ప్రిన్సిపల్ పోరండ్ల చంద్రమోహన్ సంతో షం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఎం. నాగతేజ 5 63/600, ఎండీ. ఆసిఫ్ 541/600, బి. పవన్ కు మార్ 524/600, యు. అక్షయ్ 517/600 మా ర్కులు సాధించారు.ఎం. నాగతేజ 563 మార్కు లతో కరీంనగర్ జిల్లా మైనారిటీ గురుకులలో ప్రథ మంగా నిలిచాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రి న్సిపాల్ పోరాండ్ల చంద్రమోహన్ హర్షం వ్యక్తం చే స్తూ విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని అభి నందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపా ల్, ఉపాధ్యాయ బృందాన్ని కరీంనగర్ డిఎండ బ్ల్యు ఓ పవన్ కుమార్, కరీంనగర్ మైనారిటీ గురు కులాల ఆర్సిఎల్ సురేష్ అభినందించారు.

## ఆడపిల్లల ఆత్మ రక్షణ కై కరాటే ఆయుధం

- కలువల జయ ప్రసన్న
- కరాటేలో ప్రతిభను చాటి బ్లాక్ బెల్ట్ సాధించిన జయప్రసన్న




**సుల్తానాబాద్, ఏప్రిల్ 30 ( నినాదం న్యూస్ ):** ఆడపిల్లల ఆత్మ రక్షణ కొరకు కరాటే ఆయుధం అని కలువల జయ ప్రసన్న ఆడపిల్లల తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.సుల్తానాబాద్ పట్టణం గాం ధీనగర్ లోని కలువల జయ ప్రసన్న ఇండియన్ గ్రాండ్ మాస్టర్ సి హెచ్ మదన్ కుమార్ నుండి బ్లా క్ బెల్ట్ సెకండ్ డన్ ను అందుకు న్నారు. మంకీ ఫస్ట్ కింగ్ఫూ సెల్ఫ్ డిఫెన్స్ స్పోర్ట్స్ అకాడమీ ఇం డియా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదు లోని నా గోల్ లో గత నాలుగు రోజులు గా ఫౌండర్ అండ్ చీఫ్ ఎగ్జామినర్ నింజా డీ డిగ్రీ అధ్యక్షతన కింగ్ ఫు మార్షల్ ఆర్ట్స్ కరాటే పోటీ నిర్వహించారు. ఈ పోటీలో తెలంగాణ మహా రాష్ట్ర ల నుండి 30 మం ది బ్లాక్ బెల్ట్ మాస్టర్లు హాజరయ్యారు స్పారింగ్ ప టాస్ కర్రే సాము నాంచాక్ తల్వార్ విభాగాల్లో వి న్యాసాలు సాధించిన హాస్టళ్లకు వివిధ హెూదాలో బెల్టులు ప్రధానం కాగా బుధవారం సాయి ప్రసన్న కు బ్లాక్ బెల్ట్ ప్రధానం చేశారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల పై రోజు రోజు కు ఎన్నో అకృత్యలు జరుగుతున్నాయన్నారు. వాటి నుండి మనల మనం కాపాడుకునే విదంగా కరాటే మనకు దోహదంచేస్తుందన్నారు. అందుకే ఆడ పి ల్లలను తల్లి తండ్రులు కరాటే క్లాసులకు పంపిం చాలని కోరారు.

## దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలి

- దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు ఊట్ల శ్రీనివాస్




**మంథని ఏప్రిల్ 30 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో కాళేశ్వరం నుండి 100 డబ్బులతో హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహిస్తామని మంథని నియోజకవర్గ దళిత బంధు సాధన ఐక్య పోరాట సమితి డివిజన్ అధ్యక్షుడు ఊట్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంథని నియోజకవర్గ కోఆర్డినేటర్ గద్దెల శంకర్ తో కలిసి ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో రెండవ విడత దళిత బంధు 1100 మందికి మంజూరు చేసి కలెక్టర్ ఎంపిక చేశారన్నారు. ఎంపికైన దళితులకు గత ప్రభుత్వం ఈ నిధులు విడుదల చేసి కలెక్టర్ అకౌంట్లో జమ చేశారని వీటిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ద్వారా హుజురాబాద్ మిగతా జిల్లాల్లో రెండో విడత కింద ఫేజింగ్లో ఉన్న అమౌంట్ ను లబ్ధిదారులకు జమ చేయాలని జీవో జారీ చేసినప్పటికీ మంథని నియోజకవర్గంలో దళితులకు దళిత బంధు నిధులు విడుదల చేయడం లేదని వారు ఆరోపించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి వినతి పత్రం సమర్పించామని పార్టీలకతీతంగా దళితులను లక్షాధికారులను చేసేందుకు దళిత బంధు నిధులు విడుదల చేయాలని వారు కోరారు. రెండో విడత లబ్ధిదారులుగా సెలెక్ట్ అయినా లబ్ధిదారులకు స్థానిక సంస్థల ఎన్నికలలోపు నిధులు విడుదల చేయాలని ఈ ప్రక్రియలు వేగవంతం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెండో విడత లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఈడి అకౌంట్లో ఉన్న డబ్బులను మా అకౌంట్లో వెంటనే వేయాలని ప్రభుత్వానికి దళిత బంధు లబ్ధిదారుల పక్షాణ విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. లేని పక్షంలో కాళేశ్వరం నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి ఉపాధ్యక్షులు ఆర్ల స్వామి, డివిజన్ నాయకులు పోయిల తిరుపతి, డివిజన్ నాయకులు గడ్డం లక్ష్మీనారాయణ, జూల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదిలో మెరిసిన ప్రభుత్వ ఉద్యోగులు

**కోదాడ(అనంతగిరి), ఏప్రిల్30 (నినాదం న్యూస్):** విద్యార్థుల జీవితాల్లో తొలి అడుగు పదోతరగతి చాల కీలకపాత్ర వహిస్తుంది. మొదటి మెట్టే సరిగా పడితే భవిష్యత్లో శుభారంభం చేసినట్టే. ఇందుకు తగ్గట్లుగా శనివారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో విద్యార్థిని, విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. అందులో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్కు దీటుగా పదిలో ఉత్తమ ఫలితాలు సాధించి మన్నలు అందుకున్నారు. కోదాడ మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 485 మంది గాను 441 మంది పాసయ్యారు. 90.9,3% ఉత్తీర్ణత సాధించారు. కోదాడ పీఎంశ్రీ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థిని రేఖ శ్రీ 571, కోదాడ పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని పి వర్షిత 570 మార్కులు, కోదాడ మండలంలో మొదటి రెండవ స్థానంలో నిలిచారు. 571 మార్కులతో రేఖ శ్రీ ప్రభుత్వ పాఠశాల విభాగంలో సూర్యాపేట జిల్లా టాపర్ గా నిలిచింది. అనంతగిరి మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 249 మంది విద్యార్థులకు గాను 236 మంది పాసయ్యారు. 94.78 శాతం ఉత్తీర్ణత సాధించారు. బిసి గురుకుల వెల్ఫేర్ పాఠశాలకు చెందిన సిహెచ్ శ్రావ్య 571, రోహిణి 561,శాంతినగర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థిని కావ్య 551, మార్కులు సాధించారు.

## తెలంగాణ ఎస్ఎస్సీ-2025 ఫలితాల్లో
# భాష్యం హైదరాబాద్ విజయభేరి



**హైదరాబాద్, ఏప్రిల్ 30(నినాదం న్యూస్) :** తెలంగాణ ఎస్ఎస్సీ-2025 ఫలితాలలో భాష్యం విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటారు. బుధవారం విడుదలైన ఫలితాలలో ఒక్క భాష్యం హైదరాబాద్ నుండే మా విద్యార్థి బి.సూర్యరిషి 600కి 593 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. జె.ఆదిత్య 592, ఎన్.లాస్యశ్రీ 592, ఇ. రక్షిత్ 591, ఆర్. కిరణ్ కుమార్ 591, పి. ఉత్కర్ష్రెడ్డి 591, వై. నమ్రతసాయి 590, పి.బాలు 590, కె. అభిజ్ఞ 590 మార్కులు సాధించారు. 580 ఆ పైగా మార్కులను 103 మంది, 570 ఆ పైగా 278, 550 ఆ పైగా 708, 500 ఆ పైగా 1669 మంది విద్యార్థులు సాధించారు. మ్యాథ్స్ 90 ఆపైగా సాధించిన విద్యార్థులు 1034, సైన్స్లో 90 ఆపైగా సాధించిన విద్యార్థులు 802 మంది అని తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ భాష్యం జెడ్ఓ శిరీష మాట్లాడుతూ తెలంగాణ ఎస్ఎస్సి ఫలితాల్లో భాష్యం విద్యార్థులు రికార్డు సృష్టించారన్నారు. విద్యార్థుల శ్రమ, ఉపాధ్యాయుల కృషి ఫలితంగానే ఇలాంటి అద్భుత విజయాలు సాధించడం జరిగిందన్నారు. విద్యా విధానంలో సమగ్ర ప్రణాళికలతో భాష్యం జైత్రయాత్ర ఇలాగే కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందిని భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్లు అభినందించారు. కార్యక్రమంలో హైదరాబాద్ సీఈఓ చైతన్య, హైదరాబాద్ భాష్యం జోనల్ హెడ్ బి. అంకమ్మరావు, మార్కండేయులు, నగేష్లు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.




# పది ఫలితాల చరిత్ర.. కృష్ణవేణిదే ఘనత

- **డైరెక్టర్ మంజులశ్రీనివాస్ రెడ్డి**

**గోదావరిఖని, ఏప్రిల్30 (నినాదం):** ఏ ఫలితాల్లోనైనా చరిత్రను తిరగరాయటం కేవలం కృష్ణవేణికే సాధ్యమని స్థానిక కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ మంజులాశ్రీనివాస్ రెడ్డి అన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాల సందర్భంగా బుధవారం పాఠశాల బాధ్యులు ఓ ప్రకటన జారీచేసారు. పదోతరగతి పరీక్షా ఫలితాల్లో కృష్ణవేణి విద్యా సంస్థలు రామ గుండం పారిశ్రామిక ప్రాంతం లోనే ప్రభంజనం సృష్టిం చాయని లేఖలో పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డైరెక్టర్ అభినందించారు. విద్యార్థులు సాధించిన మార్కులు క్రిందివిధంగా తెలిపారు. 600లకు గాను 578,571,568,568 లతో పాటు 20 మంది 550, 78 మంది500 నుండి-549, 53 మంది 450 నుండి499, 19 మంది విద్యార్థులు 400 నుండి449 వరకు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల చదువు కోసం అహర్నిశలు శ్రమించిన విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి,రామకృష్ణ, సత్యనారాయణ , శైలజ ఉపాధ్యాయ బృందం ను సైతం అభినందించారు. విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత


బి.శ్రీనిలయ 578


జి.కార్తీక 571


బి.శ్రీనిలయ 578

NINADAM CINEMA

## జైలర్-2లో రజనీతో బాలయ్య
### - కోలీవుడ్లో తాజా చర్చ




జనీకాంత్ జైలర్ సినిమాలో అనేకమంది స్టార్ నటులు తారసపడతారు. మోహన్ లాల్ వంటి దిగ్గజ నటులు ఇందులో కనిపిస్తారు. ఇప్పుడు జైలర్-2 తెరకెక్కుతోంది. ఈ సినిమాలో బాలకృష్ణ కూడా నటించబోతున్నారన్న వార్త బాలయ్య అభిమానుల్లో జోష్ నింపింది. రజనీకాంత్ ,బాలకృష్ణ కలిసి తెరపై సందడి చేయబోతున్నారని కోలీవుడ్ వర్గాలు అంటున్నాయి. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'జైలర్2' మూవీ షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. ఇందులో ఓ కీలక పాత్ర కోసం నందమూరి బాలకృష్ణను చిత్ర బృందం సంప్రదించిందట. అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు- తమిళ చిత్ర వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, దీనిపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. రజనీ-నెల్సన్ కాంబినేషన్లో వచ్చిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'జైలర్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. నెల్సన్ టేకింగ్, ఎలివేషన్స్కు తోడు రజనీకాంత్ స్టైలిష్ నటన సినిమాకు అదనపు బలాన్ని ఇచ్చింది. ఆ మూవీ కొనసాగింపుగా 'జైలర్2' రూపొందుతోంది. తొలి భాగంలో శివరాజ్కుమార్, మోహన్లాల్, జాకీష్రాఫ్ వంటి నటీనటులు సినిమాను మలుపుతిప్పే అతిథి పాత్రల్లో మెరిశారు. ఇప్పుడు అలాంటి పాత్రనే బాలకృష్ణ పోషించబోతున్నారని టాక్. జైలర్'లోనూ బాలకృష్ణను తీసుకుందామని తాను అనుకున్నట్లు నెల్సన్ ఓ సందర్భంలో చెప్పారు. అయితే, బాలకృష్ణకు ఉన్న ఇమేజ్ను దృష్టిలో పెట్టుకుని ఆ పాత్రను తీర్చిదిద్దలేకపోవడంతో ముందుకు వెళ్లలేదని అన్నారు. ఇప్పుడు నెల్సన్ ఆ పని పూర్తి చేసినట్లు తెలుస్తోంది.



## ప్రాధాన్యం ఉన్న పాత్రల కోసం చూస్తున్న నివేదా

కథలో తన ప్రాధాన్యత ఉంటేనే సినిమా చేస్తోంది మలయాళ కుట్టీ నివేదా థామస్. తెలుగులో చేసినవీ తక్కువ సినిమాలే అయినా గుర్తించిపోయే రోల్స్ చేసింది. నాని జెంటిల్ మెన్తో కెరీర్ స్టార్ట్ చేసిన నివేదా నిన్నుకోరి, జై లవకుశతో హ్యాట్రిక్ హిట్ అందుకుని టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అయ్యింది. గ్లామర్ పాత్రలకు నో చెబుతూ కథ నచ్చితేనే ప్రాజెక్ట్ యాక్సెప్ట్ చేస్తూ యునిక్ ఐడెంటిటీ-ని సొంతం చేసుకుంది. పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీఆర్, నాని లాంటి స్టార్లతో జోడీ కట్టింది నివేదా థామస్. కానీ శాకినీ డాకిని తర్వాత ఆచితూచి సినిమాలు చేస్తోంది. లాస్ట్ ఇయర్ 35 చిన్న కథ కాదు అంటూ ఓ సగటు మహిళ పాత్రలో మెస్మరైజ్ చేసేసిందీ బ్యూటీ. ఇద్దరు పిల్లలు తల్లిగా డీ గ్లామర్ పాత్రల్లో మెరిసింది. ఈ సినిమా వచ్చి దాదాపు 8 నెలలు కావొస్తున్నా కొత్త మూవీ ఎనౌన్స్ చేయలేదు. అయితే విజయ్ సేతుపతితో టాలీవుడ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ ఓ మూవీని ఎ÷-లాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ క్యారెక్టర్ కోసంఈ కేరళ కుట్టీ-ని తీసుకున్నారని వార్తలు వచ్చాయి. కానీ అదేం లేదని పూరి టీ-ం క్లారిటీ- ఇచ్చింది. సో ప్రస్తుతం నివేదా చేతిలో సినిమాలేవీ లేవనే చెప్పాలి. ఒకప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసి ఇప్పుడు ఒక్క సినిమా కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. ఇదిలా ఉం-టె- 35 సినిమా కోసం బరువు పెరిగిన నివేదా ప్రస్తుతం బరువు తగ్గే పనిలో ఉంది అందుకే సినిమాలు చేయట్లేదు అనే టాక్ కూడా వినిపిస్తోంది.

## రజనీ సార్.. సలహాలు పాటిస్తున్నా
### - విక్టరీ వెంకటేశ్ ఆసక్తికర వ్యాఖ్య



విక్టరీ వెంకటేశ్ ఇప్పుడు ఫుల్ స్వింగ్ లో ఉన్నాడు. మొన్ననే సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మంచి హిట్ కొట్టాడు. దాని తర్వాత త్రివిక్రమ్ తో సినిమా చేస్తారనే ప్రచారం ఉంది. అయితే తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. నేను మొదటి నుంచి ఆధ్యాత్మికతను ఎక్కువగా పాటిస్తాను. తమిళ స్టార్ హీరో రజినీకాంత్ కూడా ఇలాగే ఆధ్యాత్మికతను ఎక్కువగా పాటిస్తుంటారు. నేను సినిమాల్లోకి వచ్చిన మొదట్లో రజినీకాంత్ తో ఎక్కువగా మాట్లాడేవాడిని. ఆయన మా నాన్న గారితో కూడా సినిమాలు చేశారు. నేను ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో ఆయన నాకు ఒక మాట చెప్పారు. సినిమా రిలీజ్ టైమ్ లో మన పోస్టర్లు కట్టారా.. కటౌట్లు- పెట్టారా అనేవి ఆలోచించొద్దు. మన ముఖం పోస్టర్లలో సరిగ్గా కనిపిస్తుందా అనేది కూడా పట్టించుకోవద్దు. మంచి సినిమాలు చేయు. అవే నిన్ను జనాల్లోకి తీసుకెళ్తాయని చెప్పారు. అందుకే నేను అప్పటి నుంచి పబ్లిసిటీ- గురించి పెద్దగా పట్టించుకోను. ఈ పోస్టర్లు, కటౌట్ల జోలికి వెళ్లను. కేవలం మంచి సినిమాలు చేయాలని మాత్రమే ఆలోచిస్తుంటాను. అదే నన్ను సక్సెస్ చేసిందని అనుకుంటున్నాను' అంటూ చెప్పుకొచ్చారు వెంకటేశ్. ఆయన చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## నిర్మాతగా వైవిధ్యమైన కథలు ఎంచుకుంటా
### శుభం సినిమాతో నిర్మాతగా మారిన సమంత

నటిగా వైవిధ్యమైన పాత్రలతో అలరించిన సమంత నిర్మాతగానూ తొలి అడుగు వేసేందుకు సిద్ధమైంది. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన తొలి సినిమా 'శుభం' మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఒకే రకమైన చిత్రాలకు పరిమితం కావాలని నేను అనుకోవడం లేదు. ఎన్నో కథలు వినడానికి సిద్ధంగా ఉన్నాను. ఒక మహిళగా నాకు ఎలాంటి చిత్రాలు నచ్చుతాయో అలాంటి వాటిని నిర్మించాలని భావిస్తున్నా. రొటీ-న్కు భిన్నమైన కథలను రూపొందిస్తానని తెలిపారు. 'శుభం' సినిమా కచ్చితంగా ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకుంటుందని నమ్మకం ఉందన్నారు. సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల 'శుభం'ని తెరకెక్కించారు. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. వినోదం నిండిన హారర్ థ్రిల్లర్గా ముస్తాబైనట్లు ట్రైలర్ ఆధారంగా అర్థమవుతోంది. ఓ ఊర్లోని మహిళలంతా ఒక సీరియల్ చూస్తూ దెయ్యం పట్టినట్లు-గా ప్రవర్తించడం.. వాళ్ల బారి నుంచి ప్రాణాలు కాపాడుకునేందుకు ఆ ఊర్లోని మగవాళ్లంతా అష్టకష్టాలు పడటం.. ఆఖర్లో సమంత మాతాజీగా ప్రత్యేక పాత్రలో కనిపించడం - ట్రైలర్లో ఆకర్షణగా నిలిచాయి. అయితే నటిగా కంటే నిర్మాతగానే ఎక్కువ విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. రిస్క్ తీసుకుంటేనే జీవితంలో ముందుకు సాగుతామన్నారు. రిస్క్ తీసుకోకుండా అభివృద్ధిని ఆశించలేం. నాకు సవాళ్లను ఎదుర్కోవడం ఇష్టం. ఎన్నోసార్లు రిస్క్ తీసుకున్నాను. 15 సంవత్సరాల నా కెరీర్లో కథల గురించి తెలుసుకున్నాను. ఆ అనుభవంతోనే నిర్మాతగా మారాను. నాకు మంచి టీమ్ దొరికింది. సినిమాలో భాగమైనప్పుడు నటిగా కంటే నిర్మాతగా ఎక్కువ బాధ్యతలు ఉంటాయని అర్థమైంది. ఎన్నో విషయాలను పరిశీలించాలి. నేను ఈ సినిమా షూటింగ్ సమయంలో ప్రొడ్యూసర్గా ఎన్నో విషయాల గురించి సమగ్రంగా తెలుసుకున్నాను. ఇంకా తెలుసుకోవాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని భావిస్తున్నట్లు చెప్పారు.

## నాని హిట్ మూవీకి టిక్కెట్ల రేట్లు పెంపు



నేచురల్ స్టార్ నాని నటించిన హిట్-3 మే1 న గురువారం రిలీజ్ కాబోతోంది. శైలేష్ కొలను డైరెక్షన్ లో వస్తున్న మూడో సినిమా. ఇప్పటికే వచ్చిన రెండు పార్టులు మంచి హిట్ అయ్యాయి. అందుకే మూడో పార్టు మీద అంచనాలు పెరుగుతున్నాయి. పైగా ఎన్నడూ లేనంతగా ఇందులో వైలెంటిక్ పాత్రలో నటిస్తున్నాడు నాని. ఇప్పటికే వచ్చిన టీజర్, ట్రైలర్ అంచనాలను పెంచేశాయి. మూవీ కోసం ఫ్యాన్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీ టికెట్ల రేట్లు పెంచిన తర్వాతనే అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయాలని మూవీ టీమ్ ప్లాన్ చేస్తోంది. తాజాగా ఏపీ ప్రభుత్వం మూవీ టీమ్ కు గుడ్ న్యూస్ చెప్పింది. టికెట్ల రేట్లను పెంచుతూ జీవో విడుదల చేసింది. సింగిల్ స్క్రీన్లలో రూ.50, మల్టీప్లెక్స్ లలో రూ.75 వరకు పెంచుకునేందుకు పర్మిషన్ ఇచ్చింది. జీఎస్టీతో కలిపి ఈ ధరలను పెంచింది. విడుదలైన తేదీ నుంచి వారం వరకు ఈ ధరలు ఉంటాయి. మామూలు ధరలకే టికెట్లు ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741